PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 23 | విజయవాడ, శుక్రవారం 23 ఆగస్టు 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 23 August 2024 | Rs

డిజిటల్ చెల్లింపులతో జాగ్రత్త

- థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా మహిళల ఫోన్ నెంబర్లను పొందుతున్న ఘటనలు
- జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరిస్తున్న టెక్ నిపుణులు

2

ఉత్తమ ఆటగాళ్లుగా రోహిత్, కోహ్లి ద్రావిడ్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

- సియేట్ క్రికెట్ అవార్డుల ప్రదానోత్సవం

8

పెట్టుబడులు, భద్రతకు సమ ప్రాధాన్యత

- యాజమాన్య నిర్లక్ష్యంతోనే ప్రమాదం
- మృతుల కుటుంబాలకు రూ.కోటి

- తీవ్ర గాయాలైన వారికి రూ.50 లక్షలు చొప్పున పరిహారం
- ఒకే గొడుకు కిందకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు
- ప్రమాద బాధితులకు పరామర్శ
- విశాఖ, అనకాపల్లి పర్యటనలో సిఎం చంద్రబాబు

ప్రమాదంలో గాయపడి విశాఖ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడిని పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, గ్రేటర్ విశాఖ బ్యూరో

పెట్టుబడులు, కార్మికుల భద్రత, ఉపాధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. పరిశ్రమలు రాక ఎంత అవసరమో, వాటి భద్రత కూడా అంతే అవసరమని అన్నారు. ప్రమాదం జరిగిన రాంబిల్లి సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీని గురువారం సాయంత్రం ఆయన సందర్శించి ప్రమాద కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లారస్ యూనిట్ - 2లో చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడారు. కంపెనీ యాజమాన్యం సరైన నిర్ణయాలు తీసుకోకపోతే ఏమి జరుగుతుందో ఎసెన్షియా ప్రమాదం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. యాజమాన్య నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందన్నారు. 17 మంది మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారికి రూ.50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షలు చొప్పున పరిహారాన్ని కంపెనీ అందిస్తుందని తెలిపారు. వేపర్ క్లౌడ్ ఎక్స్‌ప్లోరిజన్ ఇన్ ఫ్లనబుల్ నిర్వహణ సరిగా ఉంటే ఈ ప్రమాదం జరిగేదికాదన్నారు. గత ఐదేళ్లలో విశాఖపట్నం జిల్లాలో 119 ప్రమాదాలు జరిగాయని వివరించారు. తాజా ప్రమాదంపై ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. యాజమాన్యాలు బాధ్యతగా లేకుండా ఇష్ట ప్రకారం చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. ప్రమాదం జరిగిన తరువాత యాజమాన్యం సరిగా స్పందించలేదన్నారు. రెడ్ కేటగిరీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పరిశీలించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను ఒక గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా భద్రతపై టీమ్‌లుగా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. యజమానులకు ఇబ్బంది లేకుండా చూస్తూనే, అదే సమయంలో లాభాల కోసం భద్రతను పట్టించుకోకపోతే వదిలిపెట్టేది లేదన్నారు. ఎల్‌జి పాలిమర్స్ ప్రమాద నివేదికను గత ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. రెగ్యులేటరీ అథారిటీ చర్యలు తీసుకోకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పరవాడ ఫార్మా, అచ్యుతాపురం సెజ్‌లో పరిశ్రమల్లో భద్రత బాగుండేలా సేఫ్టీ ఆడిట్ కమిటీలు నియమిస్తామన్నారు. పరిశ్రమల భద్రతను పరిశీలించే ప్రభుత్వ శాఖలోని ఖాళీలను

మిగతా 2లో

నేడు గ్రామ సభలు

- ఉపముఖ్యమంత్రి పవన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పంచాయతీలు స్వయం సమృద్ధి కావాలన్న ధ్యేయంతో ముందడుగు వేస్తున్నామని, దీనిలో భాగంగా శుక్రవారం ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నామని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో మొదటిసారిగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలను నిర్వహించి ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీలో ప్రజలంతా తీర్మానాలు చేయనున్నారని తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా రూ.4,500 కోట్లతో 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నామని, దీని ద్వారా తొమ్మిది కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే బృహత్తర ప్రణాళికలు అమలు చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎకో టూరిజాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. సామాజిక తనిఖీలను బలోపేతం చేస్తామని, పోలీసు అధికారిని హెడ్‌గా పెట్టాలని చూస్తున్నామని పేర్కొన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ గ్రాంట్‌ను త్వరలోనే ఇస్తామన్నారు. అచ్యుతాపురం ఎసెన్షియా సంస్థలో ప్రమాదం జరిగిన నేపథ్యంలో పరిశ్రమల కాలుష్యం పైనా నిఘా పెడతామని తెలిపారు. పరిశ్రమకు చెందిన ఇద్దరు యజమానుల మధ్య వ్యక్తిగత ఘర్షణల వల్ల సేఫ్టీ ఆడిట్ జరగడం లేదని తెలిపారు.

రాజధాని రుణం

రాష్ట్ర వాటాలో మినహాయింపు

- కేంద్రం నిర్ణయం
- తొలి విడతగా మూడువేల కోట్లు విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రపంచబ్యాంకు ద్వారా ఇప్పిస్తున్న రూ.15 వేల కోటను రాష్ట్ర వాటా నిధుల నుండి కేంద్ర ప్రభుత్వం మినహాయించనుంది. ఈ మేరకు కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఏటా బడ్జెట్లోనే మినహాయింపులను చూపాలని ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. నిధులకు కౌంటర్ గ్యారంటీ ఇచ్చిన కేంద్రం ఏడాది వాటాతోపాటు, వడ్డీని కూడా ప్రపంచబ్యాంకకు చెల్లించేందుకు బాధ్యత తీసుకుంది. అయితే ఈ మొత్తాన్ని రాష్ట్ర వాటాగా ఇచ్చే నిధుల నుండే చెల్లించనుంది. ఈ మేరకు ప్రాథమిక అంగీకారం కుదిరినట్లు తెలిసింది. దీనిలో భాగంగా ఇప్పటికే రూ.3000 కోట్లును కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.దీంతో వచ్చేనెల మొదటి వారంలోనే రైతులకు కౌలు చెల్లించనున్నారు. ఈవారంలో రాజధాని పరిధిలో ప్రపంచబ్యాంకు బృందం పర్యటలను పూర్తి చేసుకోనునుంది. అప్పటి వరకూ రైతుల నుండి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా చూసేందుకు మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రైతులను పిలిపించి మాట్లాడారు. ప్రపంచబ్యాంకు పర్యటిస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చేసుకోవాలని, లేనిపక్షంలో ఇబ్బందులు ఎదురవుతాయని మంత్రి సిఆర్‌డిఏ అధికారులకు సూచించగా దానికి అనుగుణంగావారు కూడా చర్యలు తీసుకుంటున్నారు. 2016-19 మధ్యలో ప్రపంచబ్యాంకు సభ్యులు వస్తే రైతులను పిలిచించి మాట్లాడిన ప్రభుత్వం ప్రస్తుతం అటువంటి చర్యలు తీసుకోలేదు. పర్యటన మొత్తం గుంభనంగా వ్యవహరిస్తున్నారు.

మరోవైపు ప్రపంచబ్యాంకు నిధులు రూ.15 వేల కోట్లు వచ్చేలోపు ముందే కొంత మొత్తాన్ని కేంద్రం రాష్ట్రానికి కేటాయించనుంది. వాస్తవంగా కనీసం మూడు నుండి ఐదేళ్లలోపు నిధుల తిరిగి చెల్లింపులకు మారటోరియం ఉంటుంది. నిధులు ఇచ్చిన తరువాత వాటిని ఉపయోగించుకోవడం, దాని ద్వారా ఆదాయం సందించుకోవడం కోసం ఈ మారటోరియం విధిస్తారు. మారటోరయం తరువాత చెల్లింపుల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు బడ్జెట్లోనే తగ్గింపులు చూపించేలా రాష్ట్రంతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది.

బెంగాల్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- 'అభయ' కేసు నీరుగార్చేందుకు యత్నించారంటూ ఆక్షేపణ

6

స్టీల్‌ప్లాంట్ అడ్మిన్ భవనం ముట్టడి

- పూర్తి సామర్థ్యంతో కర్మాగారాన్ని నడపాలని నినదించిన కార్మికవర్గం

కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - రాచర్ల (ప్రకాశం జిల్లా)

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ప్రకాశం జిల్లా రాచర్ల మండలంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఆరవీటికోట గ్రామానికి చెందిన దూదేకుల ఖాసింవలి(36) కొంత పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయంలో నష్టాలు రావడంతో అప్పుల్లో కూరుకుపోయారు. సాగు కోసం చేసిన సుమారు రూ. ఐదు లక్షల అప్పు తీరే మార్గం లేక, రుణదాతల ఒత్తిడి తాళలేక పొలంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈయనకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలు తప్పనిసరి

- ఉద్యోగుల బదిలీపై ప్రభుత్వం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగుల బదిలీల్లో భాగంగా సంఘాల నాయకుల బదిలీలకు సంబంధించి ప్రభుత్వం గురువారం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగ సంఘాల నాయకుల బదిలీ మినహాయింపునకు విధి విధానాలు సూచిస్తూ ప్రభుత్వ సర్వీసెస్ సెక్రటరీ పోలా భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగ సంఘాల నాయకుల బదిలీ మినహాయింపు కోరుకునే సమయంలో వారు ఎన్నికల్లో పోటీ చేసినట్లు ఓటరు లిస్టు, ఉద్యోగ సంఘాల బైలాను పూర్తిగా పరిశీలించాలని సూచించారు. అలాగే బదిలీ మినహాయింపు కోరుతూ ఉద్యోగ సంఘాల నాయకులు ఇచ్చే వ్యక్తి ఆఫీసు బేరర్ అయి ఉన్నాడా లేదా అనేది కూడా చూడాలన్నారు. అలాగే సంఘాల ఎన్నికల నోటిఫికేషన్‌నూ పరిశీలించాలని తెలిపారు. ఫలితాలు, కో-ఆప్షన్ వివరాలనూ తెలుసుకున్న తరువాత బదిలీ మినహాయింపు ఇవ్వాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ఒంగోలులో వ్యకాస రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు

- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు ప్రకాశం జిల్లా ఒంగోలులో ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 200 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ముఖ్య అతిథులుగా సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపి ఎ.విజయ్ రాఘవన్, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన ఉద్యమాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తామని చెప్పారు. అనేక పోరాటాలతో సాధించుకున్న హక్కులు, చట్టాలను పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని, హక్కులు నిలబెట్టుకునేందుకు చేపట్టనున్న పోరాటాలు ఈ సమావేశాల్లో ప్రధాన ఎజెండా కానున్నాయని తెలిపారు. ఈ సమావేశాల జయప్రదానికి వివిధ ప్రజా సంఘాలతో నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు.

పలుచోట్ల భారీ వర్షాలు

- జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- పొంగి ప్రవహించిన వాగులు, వంకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గురువారం కుండపోత వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురవడంతో ప్రధాన మార్గాలు, కాలనీలు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో రహదారులు చెరువులను తలపించాయి. వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు గెడ్డలు పొంగిపొర్లాయి. పంట పొలాలతోపాటు పట్టణంలోని పలు కాలనీలు ముంపునకు గురయ్యాయి. ప్రధాన రహదారుల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఓ పాఠశాల బస్సు సాకిగెడ్డలో చిక్కుకుపోగా స్థానికులు సురక్షితంగా బయటకు తీశారు. బడిదేవరగెడ్డకు వరద నీరు రావడంతో పుట్టూరు గ్రామ శివారుల్లో పల్లపు భూములు ముంపునకు గురయ్యాయి. సుమారు వందెకరాల వరి పొలం పూర్తిగా నీట మునిగిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గుంటూరు పరిసర ప్రాంతాల్లో సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు కుండపోతగా వర్షం కురిసింది. భారీ వర్షంతో పలు కాలనీల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు. పల్నాడు జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. తెనాలి డివిజన్‌లో భారీ వర్షాలకు పొలాల్లో నీరు చేరి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షం కురిసింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పలుచోట్ల ఉరుములతో కూడి వర్షం పడింది. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం రూరల్, కొవ్వూరు, నిడదవోలు, కడియం, రాజానగరంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. కాకినాడ జిల్లా పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం, కాకినాడ, కాకినాడ రూరల్ ప్రాంతాలో భారీ వర్షం పడింది. సామర్లకోటలో కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ నీటితో నిండాయి. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం, కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల్లో భారీ వర్షం కురిసింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఆకాశం మేఘావృతమై చిరు జల్లులు పడ్డాయి. పెనుమంట్ర, అత్తిలి, ఇరగవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఏలూరులో ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో జనం సేదతీరారు. విజయవాడలో గంటపాటు వర్షం కురిసింది. రహదారులు జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

పార్వతీపురంలో రహదారిపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

పారిశ్రామిక వాడల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు

- మంత్రికి ప్రజారోగ్య వేదిక వినతి

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

పారిశ్రామిక ప్రాంతాల్లో జరుగుతున్న వరుస ప్రమాదాల్లో మృతుల సంఖ్య పెరగకుండా, గాయపడ్డవారికి తక్షణం మెరుగైన వైద్యం అందించేలా పారిశ్రామిక వాడలన్నింటిలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మించాలని ప్రజారోగ్య వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రజారోగ్య వేదిక గురువారం వైద్యారోగ్యశాఖ మంత్రి కె సత్యకుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందజేసింది. ఇటీవల కాలంలో పరవాడలోని ఆల్కలీ మెటల్ లిమిటెడ్, జగ్గయ్యపేటలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ, అచ్యుతాపురంలోని వసంత్ కెమికల్ ఇండస్ట్రీ, అచ్యుతాపురం సెజ్, పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ స్మైలెక్స్ ల్యాబొరేటరీలలో ప్రమాదాలు జరిగాయన్నారు. తాజాగా అచ్యుతాపురంలో జరిగిన ప్రమాద సంఘటన చాలా తీవ్రమైందన్నారు. ఇటువంటి వరుస ప్రమాదాల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం శాశ్వత చర్యలను తీసుకోవాలని కోరింది. ప్రమాదాలకు గురైన కార్మికులకు సకాలంలో ప్రత్యేక వైద్య చికిత్స అందించేందుకు పారిశ్రామిక ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని కోరింది. ఈ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించడానికి అవసరమైన అత్యాధునిక సౌకర్యాలను, వైద్య సిబ్బందిని, నిపుణులైన వైద్యులను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరింది. విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, నెల్లూరులోని శ్రీ సిటీ పారిశ్రామిక కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని కోరింది. ఈ ఆస్పత్రుల్లో రసాయన ప్రమాద బాధితులు, కాలిన గాయాలు, ట్రామా కేర్ కోసం ప్రత్యేక విభాగాలు వుండేలా చూడాలన్నారు. తక్షణ వైద్యం అందించేందుకు వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని కోరింది. ప్రత్యేక చికిత్స అవసరమైన కార్మికులకు అవసరమైన రెఫెరల్, రవాణా వ్యవస్థలను పటిష్టం చేయాలని పేర్కొంది.

మెరుగైన వైద్యసేవలు అందిస్తాం : మంత్రి

అచ్యుతాపురం సెజ్‌లో జరిగిన ప్రమాదంలో గాయపడ్డ వారందరికీ మెరుగైన వైద్యసేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని వైద్యారోగ్యశాఖ మంత్రి కె సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 17 మంది ప్రాణాలు కోల్పోవడంతో చాలా మంది క్షతగాత్రులు అయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తక్షణం మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గాయపడ్డ 35 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అన్నారు.

దువ్వాడ శ్రీనివాస్‌పై వైసిపి వేటు

- నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా తొలగింపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కుటుంబ కలహాలతో వైసిపికి తలనొప్పిగా మారిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను టెక్కలి నియోజక ఇన్‌ఛార్జి పదవి నుంచి తప్పించారు. ఆ స్థానంలో పేరాడ తిలక్‌ను నియమించారు. ఈ మేరకు వైసిపి అధినేత వైఎస్ జగన్ పార్టీలో సంస్థాగతంగా కొన్ని మార్పులను చేస్తూ పార్టీ శ్రేణులకు ఆదేశాలిచ్చారు. మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్‌రెడ్డిని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. శ్రీకాంత్‌రెడ్డి, సతీష్‌రెడ్డిని పార్టీ సమన్వయ బాధ్యతలు చూసేందుకు నియమించగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అనుబంధ సంఘాల సమన్వయం కోసం నియమించారు. అలాగే వైసిపి యువజన విభాగానికి మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, బిసి సెల్‌కు ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌ను అధ్యక్షులుగా నియమించారు. ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబును, విద్యార్థి విభాగానికి పానుగంటి చైతన్యను, చేనేత విభాగానికి గంజి చిరంజీవిని, ఏలూరు జిల్లా వైసిపి అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావును నియమించారు.

వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నాం

- మైనార్టీల భద్రత అంశంలో రాజీపడం
- వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల భద్రతే వైసిపి లక్ష్యమని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నామని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన ముస్లిం మైనార్టీలతో గురువారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో 70 శాతానికి పైగా వక్ఫ్ భూములు కబ్జాలో వున్నాయని, వాటిని వక్ఫ్ బోర్డుకు దక్కకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తెచ్చిందని మైనార్టీల ప్రతినిధులు జగన్ దృష్టికి తెచ్చారు. కొత్త వక్ఫ్ బిల్లు మొత్తం వ్యవస్థను నిర్వీర్యం చేసేలా వుందని తెలిపారు.

ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీల సమస్యలపై వైసిపి ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం వైసిపి అండగా వుందన్నారు. వక్ఫ్ బిల్లును పార్లమెంటులో వైసిపి వ్యతిరేస్తుందన్నారు. వక్ఫ్ బిల్లుపై వేసిన పార్లమెంటు సంయుక్త కమిటీ (జెపిసి)లో సభ్యుడిగా ఉన్న విజయసాయిరెడ్డి కూడా ఈ విషయంలో చొరవ తీసుకుని, అభ్యంతరాలను కమిటీ దృష్టికి తీసుకెళ్తారని అన్నారు. రాష్ట్రంలో వక్ఫ్ భూముల పరిరక్షణకు గత వైఎస్ జగన్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా దేశంలోనే తొలిసారిగా జిఓ 60ను వైసిపి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.

జగన్‌తో వైసిపి మైనార్టీ నేతలు

అక్రమ కేసులపై వైసిపి లీగల్ సెల్ పోరాటం

టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక శాంతిభద్రతలు క్షీణించాయని వైఎస్ జగన్ విమర్శించారు. టిడిపి వాళ్లే దాడులు చేసి, వారే కేసులు పెడుతూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో వైసిపి లీగల్ సెల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోద్బలంతోనే దాడుల పర్వం కొనసాగుతోందని వైసిపి లీగల్ రాష్ట్ర ప్రజలకు అండగా నిలవాలని కోరారు. రెడ్‌బుక్‌లో పేర్లు పెట్టుకుని దాడులు చేస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు శాంతిభద్రతలపై సమీక్ష చేసిన రోజునే తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అడుగుపెట్టనీయకుండా దాడులు చేశారన్నారు.

డిజిటల్ చెల్లింపులతో జాగ్రత్త

- థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా మహిళల ఫోన్ నెంబర్లను పొందుతున్న ఘటనలు
- అసభ్య సందేశాలు పంపుతూ వేధింపులకు గురి చేస్తున్న వైనం
- జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరిస్తున్న టెక్ నిపుణులు

న్యూఢిల్లీ : భారత్‌లో డిజిటల్ స్కాంలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా, డిజిటల్ చెల్లింపుల విషయంలో ఇవి మరీ ఎక్కువవుతున్నాయి. యుపిఐ చెల్లింపులు వచ్చిన తర్వాత ప్రజలు వీటి మీద అధికంగా ఆధారపడుతున్నారు. అయితే, ఈ అప్లికేషన్ల ద్వారా జరిపే యుపిఐ చెల్లింపులు వాటిని వినియోగించేవారి భద్రతను ప్రమాదంలో పడేస్తున్నాయి. వీటి ద్వారా వినియోగదారుల ఫోన్ నెంబర్లు బహిర్గతమయ్యే ప్రమాదమున్నదనీ, మరీ ముఖ్యంగా, మహిళలు, యువతులు వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని టెక్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ఇటీవల ఒక బెంగళూరు యువతికి ఎదురైన అనుభవమే ప్రత్యక్ష ఉదాహరణ.

ఐటీ నగరమైన బెంగళూరుకు చెందిన సదరు యువతి యూపీఐ ఐడీ ద్వారా తనకు ఒక వ్యక్తి నుంచి ఎదురైన వేధింపుల ఘటనను సామాజిక

మాధ్యమంలో పంచుకున్నది. ఒక ఏడాది క్రితం తన యూపీఐ ఐడీతో పాటు గూగుల్‌పే స్కానర్‌తో ఒక ట్వీట్‌ను అప్‌లోడ్ చేసింది. అయితే, ఆ యూపీఐ ఐడీ ద్వారా ఒక 44 ఏండ్ల వ్యక్తి ఆమె నెంబర్‌ను పొందాడు. ఇక అప్పటి నుంచి సదరు యువతికి డబ్బు, సందేశాలతో పాటు అతని నగ్న చిత్రాలనూ పంపటం ప్రారంభించాడు. ఈ విషయాన్ని బాధిత యువతి ట్వీట్‌లో వెల్లడించింది. తన బాధను పంచుకున్నది. తనను వేధిస్తున్న వ్యక్తిని ఎన్ని సార్లు బ్లాక్ చేస్తున్నా.. కొత్త ఖాతాను తెరచి మరీ తనకు సందేశాలను పంపుతున్నాడని వాపోయింది. ఆ వ్యక్తి ఫోటో, పేరు, ఫోన్ నెంబర్, ఆయన నివాసం ఉండే ప్రాంతం వంటి వివరాలను షేర్ చేసింది.

అయితే, ఇది ఒక్క ఘటనే కాదనీ, దేశవ్యాప్తంగా డిజిటల్ మార్కెట్ ద్వారా ఎందరో యువతులు, మహిళలు ఇలాంటి వేధింపులనే ఎదుర్కొంటున్నారని సామాజికవేత్తలు చెప్తున్నారు. 2016లో దేశంలో అందుబాటులోకి వచ్చిన యూపీఐ చెల్లింపులు.. క్రమక్రమంగా వేగం పుంజుకున్నాయి. ప్రజలు వీటి మీద ఆధారపడటం ఎక్కువైంది. దీంతో ప్రత్యక్ష నగదు చెల్లింపులకు దూరమైన ప్రజలు.. డిజిటల్ సౌకర్యానికి అలవాటు పడిపోయారు. అయితే, ఇదే వారిని ప్రమాదంలోకి నెట్టేస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి నిమిషమూ విలువైనదే. దీంతో ప్రజలు తమ గమ్యస్థానాలను చేరుకోవటానికి వివిధ మార్గాలను అన్వేషిస్తుంటారు. ఇందులో ఒకటి.. థర్డ్ పార్టీ రైడ్ యాప్‌లు. ప్రస్తుతం కొన్ని యాప్‌లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి యాప్‌ల ద్వారా కూడా కొందరు వ్యక్తులు మహిళలు, యువతుల ఫోన్‌నెంబర్లను సంపాదిస్తూ, వారిని వేధింపులకు గురి చేస్తున్న ఘటనలు కొన్ని చోటు చేసుకున్నాయని టెక్ నిపుణులు, విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. పలువురు మహిళలు, యువతులు ఇలాంటి యాప్‌ల ద్వారా తమ ఫోన్ నెంబర్లు కొందరి చేతుల్లోకి వెళ్లాయనీ, వారి నుంచి అసభ్య సందేశాలు రావటం మొదలయ్యాయని సామాజిక మాధ్యమాల్లో తమ బాధను వెళ్లగక్కారు కూడా. రైడ్ యాప్‌లకు చెందిన డ్రైవర్ల నుంచి వచ్చిన వేధింపుల ఫిర్యాదులు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లువెత్తాయి.

కొన్ని అధికారిక గణాంకాల ప్రకారం.. భారత్‌లో ఒక గంటకు 1.84 కోట్లకు పైగా, ఒక రోజులో దాదాపు 44.3 కోట్ల యూపీఐ లావాదేవీలు సాగుతున్నాయి. ఇది గతేడాది కంటే 50 శాతం అధికం కావటం గమనార్హం. ఈ ఏడాది మార్చి నాటికి భారత్‌లో డిజిటల్ చెల్లింపులకు సంబంధించిన మోసాల విలువ రూ.14.57 వందల కోట్లకు పైగానే కావటం గమనార్హం.

ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

పెట్టుబడులు, భద్రతకు సమ ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

భర్తీచేస్తామని చెప్పారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తామన్నారు. సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, ఎమ్మెల్యేలు సుందరపు విజయ కుమార్, పంచకర్ల రమేష్‌బాబు, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ లాలం భవాని పాల్గొన్నారు.

క్షతగాత్రులకు పరామర్శ

విశాఖ కెజిహెచ్, మెడికవర్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని చంద్రబాబు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎంత ఖర్చయినా భరించి అందరికీ సూపర్ స్పెషాలిటీ వైద్యం అందిస్తామని భరోసానిచ్చారు. ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. ఇప్పుడు బాధితులకు ఇస్తున్న పరిహారం తాత్కాలికమైనదని, ఇలాంటి ప్రమాదాలు శాశ్వతంగా జరగకుండా ఏం చేయాలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.

అస్వస్థతకు గురైన చిన్నారులను పలకరించిన సిఎం

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను చంద్రబాబునాయుడు పరామర్శించారు. చిన్న పిల్లల వార్డులోని ఒక్కో బెడ్ వద్దకూ వెళ్లి ప్రతి చిన్నారితో ఆప్యాయంగా మాట్లాడారు. మరేం భయం లేదని.. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. చిన్నారులకు అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న బొత్స

ఎటువంటి నష్టపరిహారమివ్వని ప్రభుత్వం

- ఫార్మా ప్రమాద బాధితులకు వైసిపి పరామర్శ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఎసెన్షియా ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబీకులను విశాఖలోని కెజిహెచ్ మార్చురీ వద్ద వైసిపి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, రాజ్యసభ ఎంపి గొల్ల బాబూరావు, మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాల నాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పరామర్శించారు. అనంతరం మీడియాతో బొత్స మాట్లాడుతూ.. ప్రభుత్వం తరపున ఎటువంటి నష్టపరిహారాన్ని బాధితులకు ఇవ్వలేదన్నారు. ప్రమాద స్థలాన్ని శుక్రవారం తమ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలిస్తారని తెలిపారు. తాజా ఘటనపై న్యాయ విచారణ జరిపి, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రూ. రెండు కోట్ల పరిహారమివ్వాలి : కాంగ్రెస్

బాధిత కుటుంబాలను కాంగ్రెస్ తరుపున మాజీ ఎంపీ కిల్లి కృపారాణి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.రెండు కోట్ల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ వైఖరి బాధ్యతారాహిత్యం

- మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అచ్యుతాపురం సెజ్‌లో జరిగిన ప్రమాదంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. ప్రమాదం జరిగాక సహాయక చర్యలకు పోకుండా ఈ ప్రమాదాన్ని కూడా వైసిపిపై నెట్టే ప్రయత్నం చేయడం తగదని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. సెజ్‌లో సేఫ్టీ ఆడిట్ చేస్తే పరిశ్రమలు వెళ్లిపోతాయని పవన్‌కల్యాణ్ అన్నారని, అందుకే ఎక్కడా సేఫ్టీ ఆడిట్ చేయడం లేదన్నారు. కార్మికుల భద్రత పట్టించుకోని కంపెనీలపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బాధిత కుటుంబాలను ఆదుకునే విషయంలో చంద్రబాబు ప్రభుత్వం నాన్చుడు వైఖరి అవలంభించడం తగదని అన్నారు.

జెసి కుటుంబాన్ని కట్టడి చేయాలి : వైసిపి నేత మురళి

తాడిపత్రి నియోజకవర్గంలో జెసి కుటుంబ అరాచకాలను సిఎం చంద్రబాబు కట్టడి చేయాలని వైసిపి నేత కందిగోపుల మురళి డిమాండ్ చేశారు. జెసి వర్గీయులు పోలీసుల సమక్షంలోనే తమ ఇంటిపై దాడి చేసి బీభత్సం సృష్టించారన్నారు. ఈ విషయంపై సిఎం చంద్రబాబు వెంటనే జోక్యం చేసుకోవాలన్నారు.

'ఉపాధి' దొరకకుండా కుట్ర

- మెటీరియల్ కాంపోనెంట్ నిధుల పెంపు సరికాదు
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి-అమలాపురం(డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

మెటీరియల్ కాంపోనెంట్ నిధులు పెంచి కార్మికులకు పని దొరకకుండా చేసే విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిల్లో మెటీరియల్ కాంపోనెంట్ నిధులు 40 శాతం ఉండాలని, కార్మికులకు 60 శాతం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గొల్లగూడెంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో ఒకేసారి ఉపాధి గ్రామ సభలు నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. వామపక్షాల పోరాటం ఫలితంగా 2004లో ఈ చట్టం వచ్చిందని తెలిపారు. పనుల్లేని కాలంలో ఉపాధి హామీ చట్టం ద్వారా పనులు కల్పించి పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం ఈ చట్టం లక్ష్యమన్నారు. ఉపాధి చట్టం లక్ష్యానికి భిన్నంగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులు పెంచే పద్ధతిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉపయోగపడే మంచినీటి చెరువులు, పంట కాలువలు, మురుగు డ్రెయిన్ల ఆధునికీకరణ పనులను ఉపాధి కార్మికులతో చేయించాలని తెలిపారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మట్టి పని, జంగిల్ క్లియరెన్స్, గుర్రపుడెక్క తొలగింపు వంటి పనులను ఉపాధి హామీ చట్టంలో చేర్చాలన్నారు. కూలి రూ.600 చేయాలని, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు.

పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌పై నేడు ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి

హత్యాయత్నం కేసులలో బెయిలు మంజూరు చేయాలంటూ వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లికార్జునరావు ఎదుట వాదనలు ముగిశాయి. శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తామని వెల్లడించారు. పోలింగ్ రోజు పాల్వాయిగేటు కేంద్రంలోకి తన అనుచరులతో చొరబడిన పిన్నెల్లి ఇవిఎంను ధ్వంసం చేశారని, ఈ చర్యను అడ్డుకునేందుకు ప్రయత్నించిన టిడిపి ఏజెంటు నంబూరి శేషగిరిరావుపై దాడి, ఆ తర్వాత రోజు సిఐ నారాయణస్వామిపై దాడి చేశారంటూ పోలీసులు పిన్నెల్లిపై వేర్వేరుగా హత్యాయత్నం కేసుల్ని నమోదు చేశారు. గత రెండు నెలలుగా పిన్నెల్లి జైల్లో ఉన్నారు.

జగన్, ఇతరులపై ఫిర్యాదుపై ఏం చేశారు?

రిషికొండపై నిర్మాణాలు చేయించి నేరపూరిత విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డారంటూ గత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నాటి మంత్రులు, అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, ఇతరులపై అందిన ఫిర్యాదుపై ఏం చర్యలు తీసుకున్నదీ వివరించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. వారిపై మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయడం లేదని పేర్కొంటూ సమాచార హక్కు సంఘం జాతీయ అధ్యక్షులు టి గంగాధర్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై పూర్తి వివరాలను కోర్టు ముందుంచాలని జస్టిస్ బివిఎల్ చక్రవర్తి ఆదేశించారు. తదుపరి విచారణ 2 వారాలకు వాయిదా వేశారు.

కర్నూలు వైసిపి ఆఫీస్ కూల్చివేత ఉత్తర్వులు రద్దు

కర్నూలులోని వైసిపి బిల్డింగ్ కూల్చివేత కోసం మున్సిపల్ కమిషనరు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. భవన నిర్మాణ అనుమతుల పత్రాలను పరిశీలించాలని, పార్టీ ఇచ్చే అదనపు డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించింది. వాటిపై లోతుగా పరిశీలన చేశాక 8 వారాల్లోగా తగిన నిర్ణయాన్ని వెల్లడించాలని జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ ఆదేశాలు జారీ చేశారు. కూల్చివేతకు మున్సిపల్ కమిషనరు ఈ నెల 7న జారీ చేసిన కన్ఫర్మేషన్ ఆర్డర్‌ను రద్దు చేయాలంటూ వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, కర్నూలు జిల్లా కమిటీ అధ్యక్షులు సత్యనారాయణమ్మ వేసిన వ్యాజ్యం పరిష్కారమైనట్లుగా ప్రకటించారు.

జోగి సహకరించడం లేదు

విపక్ష నేతగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు ఆయన ఇంటి వద్ద జరిగిన గొడవలపై నమోదైన కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ తమకు సహకరించలేదని పోలీసులు హైకోర్టుకు తెలియజేశారు. గతంలో ఆయనపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలని పోలీసుల తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదించారు. జోగి దాఖలు చేసిన ముందస్తు పిటిషన్‌ను కూడా కొట్టేయాలని కోరారు. విచారణకు రావాలని మూడుసార్లు నోటీసు ఇస్తే జోగి ఒకేసారి వచ్చారన్నారు. పోలీసుల ప్రశ్నలకు జోగికి బదులు ఆయన తరపున సీనియర్ అడ్వకేట్ జవాబులు చెబుతున్నారని, వీటికి చెందిన వీడియోలను పరిశీలించాలని కోరారు. ఫోన్ అడిగినా ఇవ్వలేదని తెలిపారు. చంద్రబాబు ఇంటి వద్ద జరిగిన గొడవపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ జోగి రమేష్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ కృపాసాగర్ విచారణ జరిపారు. శుక్రవారం విచారణ కొనసాగిస్తామని చెప్పారు. అప్పటి వరకు జోగిపై కఠిన చర్యలు తీసుకోరాదన్న గత ఉత్తర్వులు అమల్లో ఉంటాయని వెల్లడించారు.

న్యాయవాదుల మౌన ప్రదర్శన

కోల్‌కతాలో అత్యాచార ఘటనను వ్యతిరేకిస్తూ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యాన గురువారం న్యాయవాదులు మౌన ప్రదర్శన చేశారు. భోజన విరామ సమయంలో హైకోర్టు వద్ద మౌన ప్రదర్శన చేశారు. బాధితురాలికి న్యాయం చేయాలని, మహిళలపై వేధింపులను కట్టడి చేయాలని, రక్షణ కల్పించాలని నినదించారు. ఈ కేసు విచారణకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సంఘం అధ్యక్షులు కిలిగినీడి చిదంబరం, ఉపాధ్యక్షులు ఎన్ రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి నన్నపనేని శ్రీహరి ప్రసంగించారు.

త్వరలో 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

- వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

108 వాహనాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆంధ్రప్రదేశ్ 108 సర్వీసెస్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్‌కు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. యూనియన్ నాయకులు మంత్రిని విజయవాడలో కలిసి పలు అంశాలపై గురువారం వినతిపత్రం అందజేశారు. 108 ఉద్యోగులకు 8 గంటల పని విధానం అమలు చేయాలని, వార్షిక ఇంక్రిమెంట్లు ఇవ్వాలని నాయకులు కోరారు. సర్వీసులో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియో చెల్లించాలన్నారు. ఇఎంటిల సర్వీసును పరిగణనలోకి తీసుకుని వైద్యారోగ్యశాఖలో నియమించే ఇఎంటి పోస్టుల్లో అవకాశం కల్పించాలని కోరారు. డ్రైవర్ సర్వీసులను కూడా పరిగణనలోకి తీసుకుని ఆర్‌టిసి నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి కిరణ్‌కుమార్, కెవి నరసింహారావు, అసోసియేట్ అధ్యక్షులు మహేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరావు, కోశాధికారి ఎం శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

అదనపు ఇఒకు చెక్కును అందజేస్తున్న దాత

ఎస్‌వి అన్నప్రసాదం ట్రస్టుకు రూ కోటి విరాళం

ప్రజాశక్తి- తిరుమల

ఎస్‌వి అన్న ప్రసాదం ట్రస్ట్‌కు గురువారం రూ. కోటి విరాళం అందింది. కాకినాడకు చెందిన ప్రసన్న కోట విరూపా పవర్ ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1,00,01,116/- విరాళం అందించారు. ఇందుకు సంబంధించిన చెక్కును దాత తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలో అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు.

బయో సింథటిక్ ఉడ్ పరిశ్రమలను ప్రోత్సహిస్తాం

- ఆరియా గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పర్యావరణహిత ఉత్పత్తులైన బయో సింథటిక్ ఉడ్, హైడ్రో ఫోయిల్ బోట్ల తయారీ పరిశ్రమలను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో బయో సింథటిక్ ఉడ్, హైడ్రో ఫోయిల్ బోట్ల తయారీలో పేరెన్నికగన్న ఆరియా గ్లోబల్ కంపెనీ ప్రతినిధులు మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డితో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు సంపత్‌కుమార్ సింథటిక్ ఉడ్, హైడ్రో ఫోయిల్ బోట్ల ప్రత్యేకతలపై మంత్రికి వివరించారు. తమకు అవకాశం కల్పిస్తే రూ.300 కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సహజ సిద్ధమైన చెక్కకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్లాస్టిక్ వ్యర్థాల నుండి బయో సింథటిక్ ఉడ్‌ను తయారు చేస్తామని తెలిపారు. అడవులను సంరక్షించేందుకు ఈ బయో సింథటిక్ వినియోగం దోహదం చేస్తుందన్నారు. అధునాతన టెక్నాలజీతో హైడ్రో ఫోయిల్ బోట్లకు డిమాండ్ కూడా వుందన్నారు. మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

'ఎసెన్షియా' యాజమాన్యాన్ని శిక్షించాలి

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

మృతుల, క్షతగాత్రుల కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న నర్సింగరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

అనకాపల్లి జిల్లా ఫార్మా సిటీలోని ఎసెన్షియా యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే రియాక్టర్ పేలి కార్మికులు మృత్యువాత పడ్డారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. చనిపోయిన ఒక్కో కుటుంబానికి రూ.కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కంపెనీ యాజమాన్యాన్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గురువారం కెజిహెచ్ మార్చురీ వద్ద బాధిత కుటుంబాలను సిఐటియు విశాఖ, అనకాపల్లి జిల్లాల ప్రధాన కార్యదర్శులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, జి.కోటేశ్వరరావు, సిపిఎం విశాఖ, అనకాపల్లి జిల్లాల కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, కె.లోకనాథంతో కలసి పరామర్శించారు.

అనంతరం ఆస్పత్రి బయట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో నర్సింగరావు మాట్లాడుతూ.. బుధవారం మధ్యాహ్నం ప్రమాదం జరిగితే బాధిత కుటుంబాలకు యాజమాన్యం సమాచారం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. రియాక్టర్ పేలుడుకు స్లాబ్ మొత్తం కూలిపోయి అక్కడికక్కడే 17 మంది కార్మికులు మృతిచెందారని, 34 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమన్నారు. ఈజ్ ఆఫ్ బిజినెస్ పేరుతో కంపెనీలలో ఏ విధమైన సేఫ్టీ ఆడిట్, ఇన్‌స్పెక్షన్స్ జరపడం లేదన్నారు. ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీలు ఇచ్చిన సిఫార్సులను అమలు చేయకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు పునరావృతమవుతున్నాయని తెలిపారు. గతంలో ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదంలో చనిపోయిన 12 మంది కార్మికులకు రూ.కోటి చొప్పున పరిహారం ఇచ్చారని, తరువాత చనిపోయిన ముగ్గురికీ నష్ట పరిహారం చెల్లించలేదని తెలిపారు. కార్యక్రమంలో ఫార్మా సిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, వివి.శ్రీనివాసరావు, శ్రామిక మహిళా కన్వీనర్ పి.మణి, సిపిఎం కార్పొరేటర్ బి.గంగారావు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారం కోసం 24న ధర్నా

- విజయవంతం చేయాలని సిపిఎం నేత సిహెచ్ బాబూరావు పిలుపు

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు, గంపలగూడెం, తిరువూరు, విసన్నపేట, మైలవరం తదితర మండలాల పరిధిలోని గ్రామాల్లో కిడ్నీ వ్యాధితో వందల మంది పిట్టల్లా రాలిపోతున్నారని, తక్షణమే ప్రభుత్వం అఖిలపక్ష కమిటీ సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు కోరారు. విజయవాడ గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు పివి ఆంజనేయులు, కోటా కల్యాణ్, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్‌లతో కలిసి ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. కిడ్నీ ఆస్పత్రిని వెంటనే నిర్మించాలని, శుద్ధి చేసిన కృష్ణా నీటిని కుళాయిల ద్వారా ఇంటింటికీ అందించాలని, కిడ్నీ బాధితులకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ బాధితుల తరుపున ఈ నెల 24న ఎ.కొండూరులో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఎ.కొండూరులో గత పదేళ్ల కాలంలో 300 మంది కిడ్నీ వ్యాధితో చనిపోయారని, జిల్లా వ్యాప్తంగా మరో 500 మంది వరకు మృత్యువాత పడ్డారని పేర్కొన్నారు. కిడ్నీ వ్యాధి బారిన పడి చికిత్స పొందుతున్న వారు మరో 2 వేల మందికి పైగా ఉన్నారని తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఎ కొండూరు మండలంలో 63 మంది మృత్యువాత పడ్డారని అన్నారు. తక్షణమే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను నిర్మించాలని కోరారు. కిడ్నీ వ్యాధి గ్రస్తులకు, డయాలసిస్ రోగులకు అన్ని రకాల మందులు ఉచితంగా పంపిణీ చేయాలని, డయాలసిస్ రోగులకు ఇస్తున్న పెన్షన్‌ను రూ.20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

గ్రామ సభలను విజయవంతం చేయండి

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో శుక్రవారం జరగనున్న గ్రామ సభల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. పంచాయతీల్లో గ్రామ సభలను నిర్వహించడం ద్వారా ప్రజలకు పలు అంశాలపై ప్రభుత్వం అవగాహన కల్పించనుందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టి గ్రామ సభల నుంచే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు.

నేడు గ్రీవెన్స్ రద్దు : అశోక్ బాబు

టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన గ్రీవెన్స్ రద్దయింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు జరగనున్న నేపథ్యంలో ప్రజావేదిక కార్యక్రమం రద్దు అయిందని టిడిపి కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పలు ఫిర్యాదులు

టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో పలు సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేశారు. బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి గ్రీవెన్స్ నిర్వహించారు. పిజి కోర్సుల్లో చేరే రూరల్ ప్రాంత డాక్టర్ల రిజర్వేషన్‌ను 15 శాతానికి కుదించారని పలువురు డాక్టర్లు ఫిర్యాదు చేశారు. దీంతో పాటు కళాశాలలను కూడా కుదించడంతో ప్రభుత్వ డాక్టర్లకు కూడా అన్యాయం జరుగుతోందని తెలిపారు.

గతంలో ఉన్న రిజర్వేషన్‌ను కొనసాగించి తగిన వేతనం అందించాలని కోరారు. ఎపిశాట్-ఆర్‌డి సంస్థలో పదేళ్లుగా డిఆర్‌పిలుగా పనిచేస్తున్న తమను తాత్కాలికంగా ఉద్యోగాల నుంచి తొలగించారని పలువురు తెలిపారు. విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు చెప్పినా తమను రానివ్వకుండా డైరెక్టరు జగదీష్ అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు.

శ్రీవారి సన్నిధిలో చిరంజీవి దంపతులు

శ్రీవారి సేవలో చిరంజీవి, మంత్రి ఆనం

ప్రజాశక్తి- తిరుమల:

తిరుమల శ్రీవారి సేవలో ప్రముఖులు పాల్గొన్నారు. గురువారం వేకువజామున ప్రముఖ సినీ హీరో చిరంజీవి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని సందర్శించుకున్నారు. పుట్టిన రోజు సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని చిరంజీవి దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. మంత్రి వెంట తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఆనం కైవల్యారెడ్డి తదితరులు ఉన్నారు.

సిఎస్‌కు ఫిర్యాదు చేస్తున్న రవికుమార్

నకిలీ సర్టిఫికేట్లపై సిఐడి దర్యాప్తు

- మాజీ స్పీకర్ తమ్మినేనిపై ఎమ్మెల్యే రవికుమార్ ఫిర్యాదు

ప్రజాశక్తి - ఆమదాలవలస

తెలంగాణలోని మహాత్మా గాంధీ లా కళాశాలలో మూడేళ్ల లా చదివానని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం చూపించిన నకిలీ డిగ్రీ సర్టిఫికేట్ వ్యవహారంపై సిఐడి దర్యాప్తు చేయించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు. ఈ మేరకు అమరావతిలోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌ను గురువారం కలిసి ఆయన ఫిర్యాదు చేశారు. తమ్మినేని నకిలీ సర్టిఫికేట్ వ్యవహారంపై 2022 నుంచి పోరాటం చేస్తున్నానని తెలిపారు. దీనిపై దర్యాప్తు చేయాలని రాష్ట్రపతి కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చదివి పాసైనట్లు తమ్మినేని సర్టిఫికేట్లు తయారుచేశారని ఆరోపించారు. తమ యూనివర్సిటీలో తమ్మినేని డిగ్రీ చేయలేదని ఆ వర్సిటీ రిజిస్ట్రార్ రాతపూర్వకంగా స్పష్టం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రపతి లేఖ, బిఆర్‌ఎయు ఓపెన్ యూనివర్సిటీ ఇచ్చిన వివరాలను పూర్తిగా పరిశీలించి సిఐడి విచారణకు ఆదేశించాలని, తమ్మినేనిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తూర్పు కాపు సాధికార కమిటీ కన్వీనర్ పల్లి సురేష్ ఉన్నారు.

అచ్చెన్నకు వినతిపత్రం అందజేస్తున్న ఎవి నాగేశ్వరరావు

వేతన బకాయిలు చెల్లించండి

- ఎపి ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు 18 నెలలుగా వేతనాలను చెల్లించడం లేదని తక్షణం వేతన బకాయిలు చెల్లించాలని సిఐటియు అనుబంధ సంఘం అయిన ఎపి ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడుకు ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్‌వి నరసింహారావు వినతిపత్రం అందజేశారు. వ్యవసాయశాఖలోని రైతు సాధికారత సంస్థ ద్వారా కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు గత ప్రభుత్వం వేతనాలను సక్రమంగా చెల్లించకపోవడం వల్ల 18 నెలలుగా ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. వేతన బకాయిలు చెల్లించడంతోపాటు ఇఎస్‌ఐ, పిఎఫ్, టిఎ, డిఎ, ఆరోగ్య బీమా, ప్రమాద బీమాను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వేతనాలకు సంబంధించిన బడ్జెట్‌ను, ఫండ్‌ను రైతు సాధికారత సంస్థకు చెల్లిస్తామని ఫెడరేషన్ నాయకులకు ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

ఏడాదిన్నర కనిష్టానికి జిడిపి..!

- జూన్ త్రైమాసికంలో 6 శాతమే
- పట్టణ వినిమయంలో తగ్గుదల
- ఇక్రా రేటింగ్స్ అంచనా

న్యూఢిల్లీ : భారత వృద్ధి రేటు ఏడాదిన్నర కనిష్టానికి పడిపోనుందని ప్రముఖ దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 6 శాతానికి పరిమితమై.. ఆరు త్రైమాసికాల కనిష్ట స్థాయికి చేరొచ్చని విశ్లేషించింది. ప్రధానంగా ప్రభుత్వ మూలధన వ్యయం తగ్గుదల, పట్టణ వినియోగదారుల డిమాండ్‌లో క్షీణత వృద్ధి పతనానికి కారణం కావొచ్చని పేర్కొంది. వాతావరణ పరిస్థితుల ప్రభావంతో అనేక రంగాలు తిరోగమనాన్ని చవి చూశాయని తెలిపింది. అయితే ఆర్థిక సంవత్సరం చివరి సగంలో రికవరీ ఉండొచ్చని భావించింది. స్థూలంగా 2024-25లో జిడిపి 6.8 శాతానికి తగ్గొచ్చని అంచనా వేసింది. 2023-24లో 8.2 శాతం వృద్ధి చోటు చేసుకున్న విషయాన్ని గుర్తు చేసింది.

"ప్రభుత్వ మూలధన వ్యయాలు, పట్టణ వినియోగదారుల విశ్వాసంలో తగ్గుదల చోటు చేసుకుంది. దీంతో గడిచిన క్యూ1లో వృద్ధి 6 శాతానికి పరిమితం కావడం ద్వారా ఆరు త్రైమాసికాల కనిష్ట స్థాయిని నమోదు చేయవచ్చు. 2024 డిసెంబర్ త్రైమాసికంలోనూ 7.8 శాతం వృద్ధి చోటు చేసుకుంది. 2023-24 జూన్ త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి నమోదయ్యింది" అని ఇక్రా రేటింగ్స్ పేర్కొంది. కేంద్ర గణంకాల మంత్రిత్వ శాఖ ఆగస్ట్ 30న జూన్ త్రైమాసిక జిడిపి గణంకాలను అధికారికంగా వెల్లడించనుంది.

"గడిచిన జూన్ త్రైమాసికంలో జిడిపి తగ్గుదలకు అనేక కారణాలున్నాయి. ఈ కాలంలో పార్లమెంటరీ ఎన్నికలు, కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో ప్రభుత్వ మూలధన వ్యయం మందగించడం వల్ల వివిధ రంగాలలో మందగమనం ఏర్పడింది. అదే విధంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారుల విశ్వాస సర్వే ప్రకారం పట్టణ వినియోగదారుల విశ్వాసం సన్నగిల్లింది. రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభం కావడం వినిమయ విశ్వాసాన్ని ప్రభావితం చేశాయి" అని ఇక్రా చీఫ్ ఎకనామిస్ట్ అదితి నాయర్ పేర్కొన్నారు.

కొత్త రంగులో హీరో గ్లామర్ 2024

హైదరాబాద్ : దేశంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన కంపెనీ హీరో మోటో తన హీరో గ్లామర్ 2024ను సరికొత్త రంగులో తెచ్చినట్లు వెల్లడించింది. బ్లాక్ మెటాలిక్ సిల్వర్‌లోని ఈ బైకును హీరో రామ్ చరణ్‌తో కలిసి హీరో మోటో చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రాంజివ్‌విట్ సింగ్ ఆవిష్కరించారని తెలిపింది. రెండు వేరియంట్లలో లభించే వీటి ధరలను ఢిల్లీ ఎక్స్‌షోరూం వద్ద రూ.83,598, రూ.87,598గా నిర్ణయించింది.

భారత్ బెంజ్ నుంచి హెవీ డ్యూటీ రిగిడ్ ట్రక్కులు

న్యూఢిల్లీ : డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ (డిఐసివి) తన భారత్ బెంజ్ నుంచి కొత్తగా హెవీ డ్యూటీ రిగిడ్ ట్రక్కులను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఇవి సరికొత్త బిఎస్6 స్టేజ్ 2తో 6.7 లీటర్ డీజిల్ ఇంజిన్‌తో లభించనున్నాయని పేర్కొంది. 250 హార్స్‌పవర్‌తో లభిస్తున్న ఈ వాహనాలను 10 లక్షల కిలోమీటర్ల వరకు వార్షిక నిర్వహణ ఒప్పందం (ఎఎంసి)తో అందిస్తున్నామని డిఐసివి ప్రెసిడెంట్ శ్రీరామ్ వెంకటేశ్వరన్ తెలిపారు.

బంగారం తనఖా రుణాలు రెట్టింపు

- ఐదేళ్లలో రూ.14.19 లక్షల కోట్లకు చేరిక
- పిడబ్ల్యుసి రిపోర్ట్

న్యూఢిల్లీ : వచ్చే ఐదేళ్ల కాలంలో బంగారం తనఖా రుణాలు రెట్టింపు కానున్నాయని పిడబ్ల్యుసి ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ప్రతీ ఏడాది ఈ రుణాలు సగటున 14.85 శాతం వృద్ధితో 2018-19 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.14.19 లక్షల కోట్లకు చేరొచ్చని అంచనా వేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ రుణాల విలువ రూ.7.1 లక్షల కోట్లుగా ఉందని 'స్పార్క్లింగ్ గోల్డ్: ది రైజ్ ఆఫ్ ఇండియాస్ గోల్డ్ లోన్ మార్కెట్' రిపోర్ట్‌లో తెలిపింది. భారతీయ కుటుంబాలు 25,000 టన్నుల బంగారాన్ని కలిగి ఉన్నాయి. భారతీయ కుటుంబాల వద్ద ఉన్న బంగారం విలువ దాదాపు రూ.126 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో పెరిగిన బంగారం ధరలతో రుణ రేట్లు, ధరల విషయంలో రుణదాతలు అప్రమత్తంగా ఉండాలని నివేదిక సూచించింది. బంగారం ధరలో ఏదైనా భారీ తగ్గుదల చోటు చేసుకుంటే తీవ్ర సమస్యలను సృష్టించనుందని పేర్కొంది.

హిందుస్థాన్ జింక్, జెఎన్‌సిఎఎస్‌ఆర్ ఒప్పందం

న్యూఢిల్లీ : వేదాంత గ్రూపునకు చెందిన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ జింక్ ఆధారిత బ్యాటరీల అభివృద్ధికి గాను జవహార్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్ (జెఎన్‌సిఎఎస్‌ఆర్)తో కీలక ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. జింక్ మెటీరియల్స్‌తో బ్యాటరీలను అందుబాటులోకి తేవడానికి జెఎన్‌సిఎఎస్‌ఆర్‌లోని సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖతో భాగస్వామ్యం చేసుకున్నట్లు పేర్కొంది.

మారుతి సుజుకి ఆల్టో కె10లో ఇఎస్‌పి ఫీచర్

న్యూఢిల్లీ : మారుతి సుజుకి ప్యాసింజర్ వెహికల్ పోర్ట్‌ఫోలియోలియో కీలకమైన ఆల్టో కె10, ఎస్-ప్రెస్సోలో కీలకమైన భద్రత ఫీచర్ అయినా ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ (ఇఎస్‌పి)ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ధరల పెంపు లేకుండానే దీన్ని అందిస్తున్నట్లు తెలిపింది. తమ వినియోగదారులు ఎంచుకున్న మోడల్‌తో సంబంధం లేకుండా మెరుగైన డ్రైవింగ్ విశ్వాసం, కీలక భద్రతను ఆస్వాదించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

ఆగస్ట్ 27న ఐపిఒకు ప్రీమియర్ ఎనర్జీస్

న్యూఢిల్లీ : సోలార్ ఉత్పత్తుల కంపెనీ ప్రీమియర్ ఎనర్జీస్ ఆగస్ట్ 27న ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానున్నట్లు ఆ సంస్థ గురువారం వెల్లడించింది. ధరల శ్రేణిని రూ.427-450గా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు కనీసం 33 ఈక్విటీ షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

ఈ ఇష్యూను ఆగస్టు 29న ముగించనుంది. ఈ ఇష్యూలో 3.42 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించడం ద్వారా రూ.2,830.4 కోట్లు సమీకరించాలని నిర్దేశించుకుంది.

ఫారం-జి
నవోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆపరేటింగ్
ఆసక్తి వ్యక్తీకరణ కోసం ఆహ్వానం
ఎఎస్ఇపిసి ఇన్ పవర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీ
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఏ యొక్క సబ్-రెగ్యులేషన్ (1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN/ LLP నెంబరుతోసహా	మెసర్స్ నవోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ CIN:U45200TG2010PTC068516
2.	రిజిష్టర్డు ఆఫీసు చిరునామా	ఇంటి నెం.6-3-1090/1/1, 3వ అంతస్తు,ఉమా హైదరాబాద్ హౌస్, రాజ్ భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500 082, తెలంగాణ.
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	http://www.naolininfra.com/
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మరియు పరికరాలు దేశంలోని వివిధ ప్రదేశాల్లో సమకూర్చబడినవి
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	వర్తించదు- టెండర్లలో పాల్గొనడం ప్రాదిపతికన కార్పొరేట్ డేటార్ ప్రాజెక్టును చేపట్టును.
6.	చివరి ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	ఆడిట్ చేయబడిన లేటెస్ట్ ఫైనాన్షియల్స్ టర్నోవర్ పరంగా వివరాలు ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు రూ.168.07 కోట్లు, ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వర్తించదు
7.	ఉదోగ్యులు/ కార్మికుల సంఖ్య	నిల్
8.	రెండు సంవత్సరాల అందుబాటులోఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్లతో)సహా తదుపరి వివరాలు, రుణదాతల జాబితా యుఆర్ఎల్ వద్ద లభించును.	ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు లేటెస్ట్ ఆడిట్ చేయబడిన వివరాలు అందుబాటులో ఉన్నవి దీనికోసం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌ను దిగువ ఇ-మెయిల్ వద్ద నుంచి పొందవచ్చును. cirp.naolin@gmailcom.
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజల్యూషన్ దరఖాస్తులకు అర్హత యుఆర్ఎల్ వద్ద లభించును	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌ను దిగువ ఇ-మెయిల్ వద్ద నుంచి పొందవచ్చును. cirp.naolin@gmail.com.
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	07-09-2024
11.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజినల్ జాబితా జారీ తేది	17-09-2024
12.	ప్రొవిజినల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	22-09-2024
13.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	02-10-2024
14.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారులకు రిజల్యూషన్ ప్లాన్ కొరకు ఇన్ఫర్మేషన్ మెమోరాండం, ఎవల్యూయేషన్ మ్యాట్రిక్స్ మరియు అభ్యర్థన జారీ తేది	07-10-2024
15.	రిజల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	06-11-2024
16.	ఐఓఉ దాఖలుకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	cirp.naolin@gmail.com

తేది : 23-08-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/-
మలిగి మధుసూధన రెడ్డి,
రిజల్యూషన్ ప్రొఫెషనల్,
నవోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిష్టర్ నెం. IBBI/ IPA-001/IP-P00843/ 2017-2018/11427
AFA: AA1/11427/02/291024/106193,
చిరునామా: ఎన్ఎంఆర్ లయన్ కార్ప్,
4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఇడెన్, క్రీమ్ స్టోన్ పక్కన,
రోడ్ నెం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్,
తెలంగాణ-500034.
Email: cirp.naolin@gmail.com

సంపాదకీయం

భద్రత ఏదీ?

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్‌ఇజెడ్) పరిధిలోని ఎసెన్షియా కంపెనీలో బుధవారం జరిగిన భారీ పేలుడులో 17 మంది మృతి చెందడం, 50 మంది వరకూ గాయపడడం అత్యంత విషాదకరం. పరవాడ ఫార్మా, అచ్యుతాపురం ఎస్‌ఇజెడ్ పరిధిలో తరచూ ఇలాంటి దుర్ఘటనలు జరగటం సర్వ సాధారణ విషయంగా మారిపోయింది! ఉమ్మడి విశాఖ జిల్లా పారిశ్రామిక ప్రాంతంలో గత పదేళ్లలో 25 వరకూ ప్రమాదాలు సంభవించగా, 58 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. సరైన భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లా, కనీస పర్యవేక్షణ కరవవ్వడం వల్లా ఇన్ని ప్రమాదాలు సంభవించాయన్నది కాదనలేని వాస్తవం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట ప్రభుత్వాలు ... యాజమాన్యాలకు అనేక రాయితీలు ఇవ్వటమే కాక, పరిశ్రమల్లో కనీస తనిఖీలను సైతం చేయకపోవడం ఈ దుస్థితికి ప్రధాన కారణం.

స్థానికులకు పెద్దఎత్తున ఉద్యోగాలు, ఘనమైన అభివృద్ధి అని ఆశలు కల్పిస్తూ, ఇరవై ఏళ్ల క్రితం పరవాడ, అచ్యుతాపురం సెజ్‌లు ఏర్పడ్డాయి. అప్పట్లో రైతులు, వివిధ వృత్తుల ప్రజలూ తమ భూములను ఇవ్వటానికి, సంప్రదాయ ఉపాధి మార్గాలను వదులుకోవటానికి ససేమిరా అంగీకరించలేదు. పాలకులే వారిని నయానా భయానా ఒప్పించారు. ఇన్నేళ్లు గడిచాక వెనక్కు తిరిగి చూస్తే ఆనాటి హామీలు నెరవేరనే లేదు. కాలుష్యంపైనా, ప్రమాదాల పైనా ప్రజలు వ్యక్తం చేసిన అనుమానాలు వాస్తవాలై విరుచుకుపడుతున్నాయి. ఇతర ప్రాంతాల్లో వదిలించుకున్న పాత యంత్ర పరిజ్ఞానంతోనే పరవాడ, అచ్యుతాపురం సెజ్జుల్లోని చాలా పరిశ్రమలు నడుస్తున్నాయన్న విమర్శలను కొట్టిపారేయలేము. రైతుల నుంచి భూములను సేకరించినప్పుడు పోలీసులను, అధికారులను మోహరించి మరీ రాత్రీపగలూ అదే విధిగా పనిచేసిన రాష్ట్ర ప్రభుత్వం – తరువాతి కాలంలో ఆ తరహా కేంద్రీకరణ, పర్యవేక్షణ వొదిలేసింది. పరిశ్రమల యాజమాన్యాలు ఉద్యోగుల పట్ల ఎలా వ్యవహరిస్తున్నాయి? తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నాయా? సామర్ధ్యానికి అనుగుణంగానే ఉత్పత్తి కార్యకలాపాలను నిర్వహిస్తున్నారా? నిపుణులతోనే యంత్రాలను నడిపిస్తున్నారా? వంటి అంశాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలి. సేఫ్టీ ఆడిటింగ్ నిక్కచ్చిగా జరిపి, ఆ నివేదికను ఉద్యోగులకు, కార్మికులకు బహిరంగంగా ప్రదర్శించాలి. ప్రభుత్వ అధికారుల తనిఖీ, ఆజమాయిషీ నిరంతరంగా జరిగితే– యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండటానికి, తగు జాగ్రత్త వహించటానికి దోహదపడుతుంది. కానీ, ఇప్పుడు ఇలాంటి పర్యవేక్షణ జరగటం లేదని ఈ వరుస ప్రమాదాలను చూస్తే మనకు అర్థమవుతుంది.

అలాగే, ప్రమాదాలు జరిగినప్పుడు భద్రతాలోపాలు ఏమిటో వివరించే వాస్తవాలు కూడా బయటకు రావటం లేదు. ప్రమాదాల నివారణ కన్నా కూడా ఆ ప్రమాద కారణాలు బయటకు తెలియకూడదన్న దాపరికంపైనే యాజమాన్యాలు ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. బ్రాండిక్స్ కంపెనీలో 2022 జూన్‌లో విషవాయువులు లీకై వందలాది మంది అస్వస్థతకు గురైన సంఘటనపై విచారణ నివేదిక ఇప్పటిదాకా బయటికి వెల్లడి కాలేదు. ప్రయివేటు పరిశ్రమల్లో జరిగిన ఇతర ప్రమాదాలపైనా ఇదే తరహా దాపరికపు ధోరణి కొనసాగుతోంది. తాము ఎలాంటి పరిస్థితుల మధ్య పరిశ్రమలో పనిచేస్తున్నామో తెలుసుకోవడం కార్మికులు, ఉద్యోగుల హక్కు. అవసరం కూడా! 'అదంతా మీకు సంబంధం లేదు.. ఏ పరిస్థితిలోనైనా పనిచేయడం మీ విధి' అన్నట్టుగా ప్రయివేటు పరిశ్రమలు, ముఖ్యంగా సెజ్ పరిధి పరిశ్రమలు వ్యవహరిస్తున్నాయి. కార్మిక సంఘాలకు, ఇతర పరిశీలకులకు అవకాశం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయి. దాదాపు 300 వరకూ ప్రమాదకర పరిశ్రమలు ఉన్న పరవాడ, అచ్యుతాపురం సెజ్జుల పరిధిలో బర్న్ వార్డులు ఉన్న ఆసుపత్రి లేదు. 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కెజిహెచ్‌కు క్షతగాత్రులను తరలించే సరికే చాలా కాలహరణం జరిగిపోతోంది. తగినన్ని అంబులెన్సులు, ఫైర్ ఇంజిన్లు కూడా అందుబాట్లో లేవు. వేలాదిమంది ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్న చోట తగిన ముందస్తు, అనంతర భద్రతా ఏర్పాట్లు లేకపోవడం దారుణం. కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడే ఈ నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణిని పరిశ్రమల యాజమాన్యాలూ, ప్రభుత్వమూ వదిలించుకోవాలి. ప్రమాదాలను నివారించే అన్ని రకాల భద్రతా చర్యలనూ చేపట్టాలి.

మహనీయుల మాట

నిజమే... కావలసినంత సంపద పోగైంది. ఇప్పుడు దాన్ని పంచడమే జరగాలి!

– శామ్ పిజ్జాగాటి

విశ్లేషణ

యూరప్ నెత్తుటి మరకల చరిత్ర



ప్రబీర్ పురకాయస్థ

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సాధారణంగా 1947 నుంచి ఇప్పటి వరకు మనం సాధించిన వాటి గురించి మదింపు చేసుకుంటూ వుంటాం. ఈసారి భారతదేశం గురించి కాకుండా యూరప్ గురించి మాట్లాడుకుందాం. గుప్పెడు యూరపు దేశాలు దాదాపు ప్రపంచమంతటినీ ఎలా తమ నియంత్రణలోకి తీసుకోగలిగాయో మాట్లాడుకుందాం.

ఇండియా, చైనాలు..

వలస సామ్రాజ్యాలు ఏర్పడడానికి ముందు, ప్రపంచంలో ఇండియా, చైనాలే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు. ఇదేం పెద్ద ఆశ్చర్యం కాదు. ఎందుకంటే అప్పుడు ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం వాటా 90 శాతం. ప్రపంచంలో వ్యవసాయంలో ఉండే జనాభాలో సగం మంది ఈ రెండు దేశాల్లోనే ఉండేవారు. ప్రపంచంలో ఉన్న కులీన వర్గాల వారందరికీ వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు ఇండియా నుంచి వెళితే, సిల్కు, పింగాణి చైనా ఎగుమతి చేసేది. ఇండియా, చైనాలకు బంగారం, వెండి ఇచ్చి ఈ కొనుగోళ్లు చేసేవారు. దీంట్లో ఒక ఆర్థిక సమతుల్యత కూడా చేకూరేది.

ఆసియాతో యూరప్‌కు ఉన్న ఇటువంటి సంబంధాలలో మార్పులు వచ్చింది 18–19 శతాబ్దాలలోనే. అంతవరకు ప్రధాన ఉత్పత్తి దేశాలుగా, ప్రధాన ఎగుమతి దేశాలుగా ఆసియా ఉండేది. కానీ, ఆ తరువాత, ముడి సరుకుల్ని యూరప్‌కు పంపి, అక్కడ ఉత్పత్తి అయిన సరుకుల్ని, దిగుమతి చేసుకొనే చేసే దేశాలుగా ఇవి మారాయి.

యూరప్‌లో ఏం జరిగింది?

యూరప్‌లో వెయ్యేళ్లుగా చీకటి కాలం ఉందని, తరువాత ఒక పెద్ద వికాసం వచ్చిందని, పునరుజ్జీవనం జరిగిందని, దాని నుంచి శాస్త్రీయ ఆలోచనలు బయలు దేరాయని, పర్యవసానంగా పారిశ్రామిక విప్లవం జరిగిందని, యూరప్ ప్రాభవానికి ఇది కారణమని, ఇదో మేథో విప్లవమని యూరోపియన్ చరిత్రకారులు అంటూ ఉంటారు. అయితే, ఇదంతా శాస్త్ర సాంకేతికాల గురించి వారే రాసుకున్న సాంప్రదాయక చరిత్ర. వెయ్యేళ్ల నాటి గ్రీకు నాగరికతతో, ఏ సాదృశ్యం లేకపోయినా, దానికి, దీనికి ముడి వేస్తారు. నిజానికి యూరప్‌కు గ్రీసు ఒక చివరన ఉంటే, పశ్చిమ యూరపు మరో చివర్న ఉంటుంది.

యూరప్‌లో వచ్చిన చీకటి యుగం ప్రభాతం ఇతర ఖండాల మీద పడలేదని లోతుగా అధ్యయనం చేసిన చరిత్రకారులు ఇప్పుడు అంగీకరిస్తున్నారు. వ్యవసాయంలో, వస్తు ఉత్పత్తిలో అవసరమైన జ్ఞానాలు ఆసియాలో అభివృద్ధి చెందుతూనే ఉన్నాయి. పశ్చిమాసియా, టర్కీ, మధ్య ఆసియా, చైనా, భారత దేశాలు విజ్ఞానానికి కేంద్రాలుగా ఉన్నాయి. యూరోప్ చీకటి యుగాల ప్రభావం వాటికి సోకలేదు.

> ఈ సైనిక దురాక్రమణలు నాగరికతలను నిర్మూలించడం, ఊచకోతలకు పాల్పడటం మాత్రమే కాదు. వారు వశపరచుకున్న వెండి గనులు ఒక గ్లోబల్ వాణిజ్య వ్యవస్థను సృష్టించాయి. ఈ వ్యవస్థను తనకు అనుకూలంగా మార్చుకొని, యూరప్ మిగిలిన దేశాలపై తన పట్టు బిగించింది. యూరప్ ఆధిపత్యానికి కావాల్సిన ఆర్థిక వనరులను ఈ గనులు సరఫరా చేశాయి. భూఖండాలపై ఆధారపడిన దేశాలు తమ సమీప సముద్రాలను నిర్లక్ష్యం చేయడంతో... ప్రపంచ వాణిజ్యమే కాక, సైనిక ప్రయోజనాల కోసం సముద్రాలపై ఆధిపత్యాన్ని కొన్ని యూరోప్ దేశాలు తమ చేతుల్లోకి తీసుకున్నాయి. వలసలను విస్తరించుకున్నాయి. యూరోపియన్ వలస సామ్రాజ్యాల ఆవిర్భావం ఇలా జరిగింది. కేవలం ఎనిమిది దేశాలు ప్రపంచాన్ని దోచిన నెత్తుటి చరిత్ర ఇది.

ప్రపంచాన్ని గుప్పిట్లో పెట్టుకున్న పాశ్చాత్య దేశాలేవి?

'ది జర్నల్ ఆఫ్ ద అమెరికన్ సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ సైన్స్' అనే ప్రసిద్ధ పత్రిక, ఈ మధ్య ఒక విషయం చెప్పింది. గత 500 సంవత్సరాలలో, కేవలం ఎనిమిదంటే ఎనిమిది యూరోపియన్ దేశాలు–ఇంగ్లాండు, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, జర్మనీ, ఇటలీ, బెల్జియం, స్పెయిన్–ప్రపంచంలో 68 శాతాన్ని, తమ వలసల కింద మార్చుకున్నాయని చెప్పింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక మూలన ఉన్న ఈ దేశాలు 16, 18 శతాబ్దాలకంతా, పెత్తనం చేసే దేశాలుగా మారి పోయాయి. ఆ వ్యాసం, సైన్స్ మీద వలసవాద ప్రభావం గురించి చెబుతూ ఇప్పటికైనా విజ్ఞానం, వలస ప్రభావాల నుండి స్వేచ్ఛ పొందాలని అంటుంది. చరిత్ర తెలుసుకోవడం వరకే కాక, మళ్లీ ఇంకోసారి మనం వలస దేశంగా మారకూడదనుకుంటే, ఈ పెత్తనం ఎలా సాధ్యమైందో అర్థం చేసుకోవాలి.

యూరప్ చరిత్రలో ఆవిష్కరణల కాలాన్ని పరిశీలిద్దాం. ప్రపంచాన్ని అన్వేషించడానికి బయలుదేరిన సాహసికుల కాలంగా దీన్ని వర్ణిస్తారు. కానీ నిజానికి జరిగిందేమిటి? చక్కెర, సుగంధ ద్రవ్యాలు, వస్త్రాలు, పట్టు తదితరాలకు అరబ్ ప్రపంచంలో ఉండే ఆకర్షణను యూరోపియన్ దేశాలు (ముఖ్యంగా పశ్చిమ యూరోప్) క్రూసేడుల కాలంలోనే గ్రహించాయి. కానీ చైనాకు భూమార్గాన్ని (సిల్క్ రూట్), భారత దేశానికి, దక్షిణ తూర్పు ఆసియా ద్వీప దేశాలకున్న సముద్ర మార్గాన్ని (స్పైస్ రూట్) అరబ్బులే నియంత్రిస్తున్నారు. కాన్‌స్టాంటినోపుల్‌ను ఒట్టమాన్ సామ్రాజ్యం ఆక్రమించుకున్న తరువాత, భారతదేశానికి మరో సముద్ర మార్గం కనుక్కోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇదే కొలంబస్‌ను, వాస్కోడిగామానూ ప్రేరేపించింది.

అయితే కొలంబస్ అనుకోకుండా అమెరికాను కనుగొన్నాడు. దీంతో, కొలంబస్ సముద్ర యాత్రకు ధన సహాయం చేసిన స్పెయిన్ ఇక ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలు రెండూ, తనవే అని ప్రకటించుకున్నది. అయితే ఈ విషయంలో స్పెయిన్ కూ పోర్చుగల్‌కూ తగాదా వచ్చింది. వాటికన్ జోక్యం చేసుకొని 1494లో, ఈ రెండు దేశాల మధ్య సంధి కుదిర్చింది. బ్రెజిల్‌తో సహా ఎక్కువ భాగం అమెరికా ఖండం, స్పెయిన్‌కు చెందేట్టు, ఆఫ్రికా ఆసియాలు పోర్చుగల్‌కు చెందేట్టు పంచుకున్నారు. పోప్ ఆశీస్సులతో ఈ రెండు దేశాలు, ఇంకెవరితో సంబంధం లేకుండా తమకు తామే, ప్రపంచాన్ని పంచుకున్నాయి. ఈ ఒప్పందం ప్రభావం, ముఖ్యంగా స్థానిక జాతుల ప్రజలపై పడింది. వారికి ఏ హక్కులూ లేకుండా పోయాయి. ఎవరైనా ప్రతిఘటిస్తే, వారి భూములను లాక్కున్నారు. వారిని బానిసలుగా మార్చుకొన్నారు. లేదా చంపేశారు. అమెరికన్ కోర్టులు ఇప్పటికీ ఈ ఒప్పందాన్ని, భూ హక్కుల సమస్య వచ్చినప్పుడు ప్రస్తావిస్తూ ఉంటాయి.

అయితే ఒక ప్రశ్న ఏమిటంటే, ఈ యూరోపియన్ ఆక్రమణదారులను స్థానిక ప్రజలు ఎందుకని అడ్డుకోలేక పోయారు? ఎప్పుడో క్రీస్తుపూర్వం 20 వేల సంవత్సరాల నాడు, మంచుతో గడ్డకట్టిన బేరింగ్ జలసంధిని దాటుకొని, ఆసియా నుండి ఆనాటి జనం అమెరికాకి వెళ్లారు. వారు పెద్ద పెద్ద సామ్రాజ్యాలు, పెద్ద పెద్ద నగరాలు నిర్మించగలిగారు కానీ, కొన్ని ముఖ్యమైన విషయాలలో వెనుకబడ్డారు. అదే ఆ నాగరికతలను దెబ్బతీసింది. ఉదాహరణకు ఆ ఖండాలలో బరువులు మోసే, బళ్ళు లాగే మచ్చికైన పశువులు లేవు. గుర్రాలు, ఒంటెలు, ఆవులు, గాడిదలు అక్కడ లేవు. వారికి ఇనుప పరికరాలు, ఆయుధాలు కూడా లేవు. అప్పటికే ప్రపంచంలో తుపాకులు, తుపాకీ మందు వాడకంలో ఉన్నాయి. నాటి స్పానిష్ ఆక్రమణదారులు చేసిన విధ్వంసానికి గుర్తుగా, మాయన్, ఇంకా ఎజ్ టెక్, ఓల్ మెక్ నాగరికతలలోని నగరాల శకలాలు ఇప్పటికీ సాక్ష్యంగా ఉన్నాయి.

స్థానిక ప్రజల నుండి వెండి, బంగారాన్ని కొల్లగొట్టడమే కాదు, బొలీవియా, మెక్సికోలలో పెద్ద ఎత్తున బంగారు, వెండి గనులు ఉన్నాయని స్పానిష్ దురాక్రమణదారులు తెలుసుకున్నారు. ప్రపంచంలో ఉండే వెండిలో 80 శాతం, ఈ మీసో అమెరికా నుండే వస్తుందనే విషయం, అప్పటికి ఇంకా పూర్తిగా తెలియదు. కానీ స్పెయిన్ చేసిన యుద్ధాలకు అవసరమైన, డబ్బు ఈ వెండి ద్వారానే వచ్చింది. యుద్ధ నౌకలను కొనడానికి, తుపాకులను, తుపాకీ మందును కొనటానికి ఈ డబ్బే వాడారు. ఈ వెండి గనులపై పెత్తనం ఉంది కాబట్టే, తనకు ఏది అవసరమైతే అది ఇతర దేశాల నుంచి స్పెయిన్ కొన్నది. అంతేకానీ సొంత పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం కూడా వారికి రాలేదు. ఇండియా నుండి, దక్షిణ తూర్పు ఆసియా నుండి, చైనా నుండి వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, పట్టు, పింగాణి కొనడానికి కూడా స్పెయిన్ ఈ డబ్బే వాడింది.

సముద్ర మార్గాల నియంత్రణలో కూడా మార్పు వచ్చింది. పోర్చుగీసు నావికుడు వాస్కోడిగామా భారతదేశం చేరడానికి ఇంకో సముద్రమార్గం కనుగొన్నాడు. దక్షిణాఫ్రికా కొసన ఉండే గుడ్ హోప్ ద్వీపాన్ని చుట్టుకొని వచ్చే దారి అది. దీంతో ఒట్టమాన్‌లకు, అరబ్బులకు ఆసియా వాణిజ్యంపై ఉండే పట్టు సడలింది. భారత్, చైనా లాంటి దేశాలు తమ సమీప సముద్రాలను పట్టించుకోలేదు. దీంతో ఈ సముద్ర మార్గాలను, యూరోపియన్లు తమ నియంత్రణలోకి తీసుకోవడం ప్రారంభించారు. ఆఫ్రికా బానిసలను గనుల్లో ఉపయోగించి వెండిని తీయడం, ఆసియా వ్యాపారాలకు దాన్ని వాడటం, సముద్రాలపై పట్టు సాధించడం,–పశ్చిమ యూరోపియన్ ఆధిపత్యానికి మార్గం సుగమం చేసింది. గమనించాల్సిన విషయం ఏమిటంటే, సముద్రాలపై ఆధిపత్యం, వెండి గనుల ఆక్రమణలు లాంటివేవీ వైజ్ఞానిక అంశాలు కాదు. లేదా ఇతర దేశాల కన్నా ఉన్నతమైన సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండటమూ కాదు.

మూలాలు ఎక్కడ?

అయితే పశ్చిమ దేశాల ఆధిపత్యం తలెత్తడానికి మూలం ఎక్కడుంది? అమెరికా ఖండాన్ని, కాకతాళీయంగా కనుక్కోవడం ఒక కారణమైతే, అక్కడ ఉండే స్థానిక నాగరికతలకు, వీరిని ఎదుర్కొనే మిలిటరీ సాంకేతికత లోపించడం మరో కారణం. నిజానికి విజ్ఞాన శాస్త్రంలో కానీ, గణితంలో కానీ ఈ మీసో అమెరికన్ నాగరికతలు మంచి పురోగమనాన్నే సాధించాయి. ఖగోళ విజ్ఞానంలో, గణితంలో వారికి యూరోపియన్ల కంటే ఎక్కువ తెలుసు. వారి నగరాలతో పోలిస్తే, పశ్చిమ యూరోపియన్ నగరాలు చాలా ప్రాథమికమైనవి. కానీ వారికి తుపాకులు, ఉక్కు, గుర్రాలు లేవు. దీంతో సైనికంగా వారు యూరోపియన్లతో సరితూగలేక పోయారు. ఈ సైనిక దురాక్రమణలు నాగరికతలను నిర్మూలించడం, ఊచకోతలకు పాల్పడటం మాత్రమే కాదు. వారు వశపరచుకున్న వెండి గనులు ఒక గ్లోబల్ వాణిజ్య వ్యవస్థను సృష్టించాయి. ఈ వ్యవస్థను తనకు అనుకూలంగా మార్చుకొని, యూరప్ మిగిలిన దేశాలపై తన పట్టు బిగించింది. యూరప్ ఆధిపత్యానికి కావాల్సిన ఆర్థిక వనరులను ఈ గనులు సరఫరా చేశాయి. భూఖండాలపై ఆధారపడిన దేశాలు తమ సమీప సముద్రాలను నిర్లక్ష్యం చేయడంతో, ప్రపంచ వాణిజ్యమే కాక, సైనిక ప్రయోజనాల కోసం సముద్రాలపై ఆధిపత్యాన్ని కొన్ని యూరోప్ దేశాలు తమ చేతుల్లోకి తీసుకున్నాయి. వలసలను విస్తరించుకున్నాయి. యూరోపియన్ వలస సామ్రాజ్యాల ఆవిర్భావం ఇలా జరిగింది. కేవలం ఎనిమిది దేశాలు ప్రపంచాన్ని దోచిన నెత్తుటి చరిత్ర ఇది.

(మొదటి భాగం, స్వేచ్ఛానుసరణ)

వ్యాసం

గుల్జార్‌ని జ్ఞాపకం చేసుకుందాం

కె. ఉషారాణి

గుల్జార్‌గా పిలవబడే సంపూర్ణ్ సింగ్ కల్రా అంటే మనకు జ్ఞాపకం వచ్చేవి ఆయన పాటలే. గుల్జార్ కవిత్వం లేని బాలీవుడ్ సినిమాను మనం ఊహించలేం. భారత దేశ సినిమాపై ఆయన ప్రభావం ఎనలేనిది. జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా మన్ననలు పొందిన పండితోత్తముడు, తాత్వికుడు, సామ్యవాది గుల్జార్. భారత దేశంలో అకాడమీ అవార్డులు అందుకున్న అతి కొద్దిమందిలో ఆయనొకరు. ఆయన స్లమ్ డాగ్ మిలియనీర్‌లో రాసిన 'జై హో' ఆస్కార్ అవార్డును అందుకుంది. పద్మభూషణ్ అవార్డు ఇచ్చి భారత ప్రభుత్వం తన గౌరవాన్ని పెంచుకుంది. 2002లో సాహిత్య అకాడెమీ అవార్డు ఇచ్చి అకాడెమీ తన ఔన్నత్యాన్ని చాటుకుంది. 2004లో పద్మభూషణ్, 2014లో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు, 2024లో జ్ఞానపీఠ అవార్డు గుల్జార్‌కు ఇచ్చి గౌరవించుకున్నాం.

1963లో సినిమాలకు పాటలు రాయడం మొదలు పెట్టిన తర్వాత ఆ కలం అప్రతిహతంగా ముందుకు సాగింది. భారతదేశ పౌరులనే కాదు. ప్రపంచంలోని రసజ్ఞులందరిని ఉర్రుతలూగించింది.

1963లో (బాందిని) 'మోర గోర అంగ్ లయి లే', 1970లో (ఖామోషి) వోహ్ షామ్ కుచ్ అజీబ్ థి, 1971లో (అనుభవ్) మేరి జాన్, ముఝే జా న కహో మేరీ జాన్, 1971లో (ఆనంద్) 'మైనే తేరే లియే సాత్ రంగ్ సప్నే చునే' పాటలు ప్రజల మన్ననలు అందుకున్నాయి.

గుల్జార్ కవితలే కాదు. కథలు కూడా ప్రత్యేకమైనవి. పిల్లల కోసం ప్రత్యేకంగా రాసినవి అనేకం. ఉర్దూలో, హిందీలో రాసిన కథలు అనేక భాషలలోకి తర్జుమా అయ్యాయి. అందులో ప్రధానమైనది–దో లోగ్. 1947లో విభజన సమయంలో దీనస్థితిని హృద్యంగా చిత్రించారు. సాధారణ పౌరుడు పడిన బాధలు కళ్లెదురుగా కనిపించేంత చక్కగా వివరించారు. ఇప్పటికీ మన దేశంలో మతం పేరుతో జరుగుతున్న హింస, దౌర్జన్యం, మారణకాండకి అద్దం పడుతుంది ఈ కథ. గుల్జార్ రచించిన మరో మంచి కథ (నవల) మీర్జా గాలిబ్. ప్రఖ్యాత ఉర్దూ, పర్షియన్ కవి గాలిబ్ కథ ఇది. చరిత్ర, జ్ఞాపకాలు పుష్కలంగా నమోదయిన నవల.

గుల్జార్ కథలన్నిట్లో మానవత్వపు విలువలు పుష్కలంగా ఉంటాయి. మనుషులలో మంచి వారు, చెడ్డవారు అంటూ ప్రత్యేకంగా విభజించబడి ఉండరని గుల్జార్ నమ్ముతారనిపిస్తుంది. అందుకే కథలన్నింటిలో ప్రతి 'మంచి' మనిషి పాత్రలో కొన్ని బలహీనతలు, ప్రతి 'చెడ్డ' మనిషిలో కొన్ని ఉదాత్త లక్షణాలు కనిపిస్తాయి. సాహిర్ జాదూలో స్నేహం విలువ చెపితే, రథసారథిలో శ్రమ విలువని చెప్పారు. రాతి యుగం కథలో, నశీర్ అనే చిన్న పిల్లవాడు ఉండేది రెండు సరిహద్దు రాజ్యాల మధ్యలో. నిరంతరం ఘర్షణలు జరిగే ఆ ప్రాంతంలో ఆ పిల్లవాడు, ఇతర ప్రాంతాల్లో వాన నీటి మడుగులలో ఆడుకున్నటుగా రక్తపు మడుగులలో ఆడుకునే వాడట! 'హింస, తీవ్రవాదం పసిపిల్లలను ఎలా తీవ్ర వాదులుగా మారుస్తుందో చెప్పేకథ ఇది. 'అల్లా ఎందుకింత పిరికివాడు! కట్టలు కట్టలుగా నక్షత్రాలను మనపైకి ఎందుకు రాల్చేస్తున్నాడు,' అనుకుంటాడు ఆ పసివాడు–రాలుతున్న మందుగుండు వానను చూసి. 'ఇంతకీ అల్లా ఎటువైపు మద్దతు ఇస్తున్నట్టు' అని ఆశ్చర్యపోతాడు. కథ చివరికి వాడు కూడా తన షర్ట్ లోపల భద్రంగా దాచుకున్న వడిసెలలోకి, తానే రాళ్లను పదును పెట్టి వాడుకునేందుకు సిద్ధపడతాడు. ఒక అమాయకుడిని, పసివాడిని సమాజం ఒక తీవ్రవాదిగా ఎలా మలిచిందో చూపుతుంది ఈ కథ. సరిహద్దులు లేని ప్రపంచం ఉంటే ఎంత బాగుండు అనుకున్న పసివాడు తానే ఆయుధాన్ని తయారు చేసుకోవాలి అని నిశ్చయించుకున్నాడంటే, ఆ తప్పు సమాజానిది కాదా? వెతుకులాట కథ కాశ్మీర్ అల్లకల్లోలాలను ప్రతిబింబిస్తుంది. 'కాశ్మీర్‌లో ఇప్పుడు విరగబూస్తున్నవి పూలు కాదు చావులు' అంటుంది సోనాలి. 'కాశ్మీరీవాసి ఇప్పుడు హిందూస్తాన్ వాసులకే భయపడుతున్నాడు. ఏ సైనికుడు ఎప్పుడు వీధిలో తిరుగుతున్న ఎవరిని ఈడ్చుకుని పోతాడో తెలియదు. ఆ తరువాత వాళ్ళిక కనిపించరు. వాళ్ళు మొత్తం కాశ్మీర్ యువకులను అంతం చేయాలనుకుంటున్నారు' అంటారు ఖలీల్ అనే కాశ్మీర్ ఆటో డ్రైవర్. 'మా పచ్చదనం ఎర్రబారుతోంది. పచ్చిక ఎర్రబారింది. ఇంకా మా దగ్గర ఏం మిగిలింది? మీకు ఇంకేం కావాలి?' అంటూ గద్గద స్వరంతో ప్రశ్నిస్తుంటే, సమాధానం చెప్పలేము. వారి అనుభవాలు మానవత్వానికే కళంకం. అందాల కాశ్మీర్ లోయ మానవ నరమేధానికి ఆనవాలు ఎలా అయిందో గుల్జార్ మనకు చూపారు ఈ కథలో. ప్రతి కథలో మానవతావాది గుల్జార్ మనకు దర్శనమిస్తుంటారు. పీడిత తాడిత ప్రజల తరపున సమాజాన్ని ప్రశ్నిస్తూ ఉంటారు.

> కవితలలో, కథలలో, నవలల్లో మానవ సంబంధాలకు ప్రాధాన్యతనిచ్చిన గుల్జార్ సహజంగానే సినిమాల స్క్రిప్టులలో కూడా అంతే ప్రాధాన్యతనిచ్చారు. ఆయన సినిమాలన్నిటిలో ఒకే ఒరవడి ఉంటుంది. తర్కం లేకుండా ఒక్క పాత్ర కూడా ఉండదు. సందర్భాలకు తగ్గట్టుగానే పాత్రలు ఉంటాయి. వాటి డైలాగులు ఉంటాయి. ఎన్ని మెలికలున్నా ప్రతి దానికి ఒక కారణం, వివరణ ఉంటుంది. కవిగా మానవ సంబంధాల పట్ల జడ్జిమెంట్ ఉండదు.

కవితలలో, కథలలో, నవలల్లో మానవ సంబంధాలకు ప్రాధాన్యతనిచ్చిన గుల్జార్ సహజంగానే సినిమాల స్క్రిప్టులలో కూడా అంతే ప్రాధాన్యతనిచ్చారు. ఆయన సినిమాలన్నిటిలో ఒకే ఒరవడి ఉంటుంది. తర్కం లేకుండా ఒక్క పాత్ర కూడా ఉండదు. సందర్భాలకు తగ్గట్టుగానే పాత్రలు ఉంటాయి. వాటి డైలాగులు ఉంటాయి. ఎన్ని మెలికలున్నా ప్రతి దానికి ఒక కారణం, వివరణ ఉంటుంది. కవిగా మానవ సంబంధాల పట్ల జడ్జిమెంట్ ఉండదు.

కవిగా పేరు తెచ్చుకోవాలని భావించిన సంపూర్ణ్ సింగ్, అదే, గుల్జార్, చాలామంది కళాకారుల లాగే ముంబైలో ఎన్నో పడరాని పాట్లు పడ్డారు. తోలి రోజుల్లో ఓ గ్యారేజ్‌లో పనిచేశారు. కార్లకు రంగులు వేయడాన్ని గురించి ఒక టి.వి సంభాషణలో 'నాకు రంగులు వేసే చతురత ఉందని' చెప్పుకున్నారు. 1963లో గుల్జార్ వెండితెరకి పరిచయమయ్యారు. బాందినిలో పాటలు రాశారు. 1968లో హృషికేశ్ ముఖర్జీ సినిమా ఆశీర్వాద్‌కి సంభాషణలు, పాటలు రాసినా 1969లో ఖామోషి తోనే సినీ ప్రపంచంలో వేళ్లూనుకున్నారు. 'హమ్నె దేఖా హై ఉన్ అంఖోం కి మెహక్తి ఖుష్బూ' పాట లతా మంగేష్కర్ గొంతులో ప్రజల గుండెల్లో నాటుకు పోయింది. గుల్జార్‌కి మంచి గుర్తింపు తెచ్చింది. గుల్జార్ తరతరాల సంగీత దర్శకులతో పనిచేశారు. ఆర్.డి.బర్మన్, ఎస్.డి.బర్మన్, శంకర్ జైకిషన్, హేమంత్ కుమార్, లక్ష్మీకాంత్ ప్యారేలాల్, మదన్ మోహన్, రాజేష్ రోషన్, అను మాలిక్, విశాల్ భరద్వాజ్, ఏ.ఆర్.రెహమాన్, శంకర్...తదితరులున్నారు. దిల్ సే చిత్రం లోని 'ఛయ్య ఛయ్య" ప్రతి హిందీ ప్రేక్షకుడి నోట్లో పలికింది.

గుల్జార్ ప్రధానంగా ఉర్దూ, పంజాబీ, హిందీ భాషలలో రచనలు చేశారు. మూడు కవితా సంపుటాలు వెలువడ్డాయి. మేరె అప్నే, పరిచయ్, కోషిష్, అచానక్, ఆంధీ, మౌసమ్, అంగూర్, మాచిస్, హు తూ తూ...దర్శకుడిగా ప్రఖ్యాతి పొందిన సినిమాలు. మీర్జా గాలిబ్ గా నసీరుద్దీన్ షా టి.వి షో, తహ్రీర్ మున్షి ప్రేమ్ చంద్‌కి దర్శకత్వం వహించింది గుల్జారే. దూరదర్శన్ టి.వి షోలు జంగిల్ బుక్, అలైస్ ఇన్ ది వండర్‌లాండ్, పోట్లీ బాబాకి...వగైరాలు గుల్జార్ దర్శకత్వంలో వెలువడినవి. గుల్జార్ 5 జాతీయ ఫిలిం అవార్డులు గెలుచుకున్నారు. స్లమ్ డాగ్ మిలియనీర్ లో 'జై హో' పాట బెస్ట్ ఒరిజినల్ సాంగ్‌గా అకాడెమీ అవార్డును, గ్రామీ అవార్డును అందుకుంది.

బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన గుల్జార్ వెండితెరపై ఆరు దశాబ్దాలు వెలుగులు విరజిమ్మారు– పాటలు, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం...అన్ని రంగాలలో తన ముద్ర వేశారు. ప్రతిభని చాటారు. 2024లో దేశంలోనే అత్యున్నత అవార్డు జ్ఞానపీఠ్ అవార్డు అందుకున్నారు. 18 ఆగస్టు 1934లో పుట్టిన గుల్జార్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న అక్షర గుచ్ఛమిది. మరిన్ని కాలాలు గుల్జార్ కలం పరుగులు తీయాలని, భారతీయుల ఖ్యాతి దశ దిశలా వ్యాపింప చేయాలనీ కోరుకుంటూ హృదయపూర్వక అక్షరాంజలి.

జనవాక్యం

వైద్య సిబ్బందికి రక్షణ ఏదీ!

కోల్‌కతా నగరంలోని ఆర్.జీ.కార్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో విధుల్లో ఉన్న మహిళా వైద్యురాలిపై అత్యాచారం, హత్య చేసిన దారుణ ఘటన దేశాన్ని దిగ్భ్రాంతికి, తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దేశంలో ఎలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో, రక్షణ కొరవడిన స్థితిలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ముఖ్యంగా మహిళలు విధుల్ని నిర్వహించాల్సి వస్తుందో ఇంకోసారి తేటతెల్లం చేసిన దుర్ఘటన. ఆ పీజీ వైద్య విద్యార్థి 36 గంటలుగా విధుల్లో ఉన్నారు. అర్ధరాత్రి దాటాక కాసేపు సెమినార్ రూమ్‌లో విశ్రమించిన సమయంలో దారుణ సంఘటనకి బలయ్యారు. నగరం మధ్యలో ప్రభుత్వ ఆసుపత్రిలో, తమకి బాగా పరిచయమైన స్థలంలో తమ రక్షణకి ఇంత తీవ్రమైన ప్రమాదం ఉంటుందని ఆమె కలలో కూడా అనుకుని ఉండరు. అక్కడ సీసీ కెమెరాలు పని చెయ్యడం లేదట. ఆగంతకులు రాకుండా సరిపడా భద్రత, సరియైన వెలుతురు లేని క్యాంపస్. ఇవన్నీ ఆ కిరాతక చర్యకు దోహదపడ్డాయి. ఇది వ్యవస్థాగత లోపం. మహిళా ఉద్యోగులకు పూర్తి స్థాయి భద్రత కల్పించలేని నిర్వాకం. ముఖ్యంగా వైద్య రంగంలో పనిచేస్తున్న వారు ఆరోగ్య సేవలు అందించడంలో తీవ్రంగా శ్రమ పడుతున్నారు. అయినా రోగి బంధువుల నుండి భౌతిక దాడులకు గురవ్వడం లాంటి సంఘటనలు పెరుగుతూ వస్తున్నాయి. వాటిని అరికట్టే కఠిన చట్టాలు, చట్ట ప్రకారం సత్వరం శిక్ష పడేలా ఏర్పాట్లు వ్యవస్థలో అవసరం. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. ప్రాణాలు నిలిపే డాక్టరు, తానే ప్రాణ భయంతో చికిత్స అందించాల్సి వస్తే అది రోగికి మాత్రమే కాదు ప్రజారోగ్య వ్యవస్థకే ప్రమాదం. ఇక హత్యోదంతం విషయంలో ఆ వైద్య కళాశాల పెద్దలే కాకుండా ప్రభుత్వం కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించింది. దుర్ఘటన జరిగిన పిమ్మట ఆ కళాశాల ప్రిన్సిపాల్ రిపోర్ట్ ఇవ్వడానికి కూడా ఆలస్యం చేస్తే, ఆయనపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ప్రభుత్వం ఆయనకు వేరే చోట బాధ్యతలు అప్పగించడం ద్వారా గౌరవించింది. సమయానికి హైకోర్టు స్పందించి ఆయన్ని సెలవుపై పంపమని ఆదేశించడం ద్వారా, కేసుని సీబీఐ కి అప్పగించడం ద్వారా కొంత న్యాయం చేసింది. ఇలాంటి హీన నేరం జరిగిన తర్వాత కూడా అక్కడి ప్రభుత్వం కోర్టు చెప్తే గానీ సరైన విధంగా స్పందించక పోవడం దారుణం. ఈ హత్యోదంతం నుండి పాఠాలు నేర్చుకుని వైద్యుల, ఆరోగ్య సిబ్బంది రక్షణకు, భద్రతకు ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలి. వారు పని చేసే స్థలం పూర్తి సేఫ్ జోన్‌గా ఉండాలి.

– డా.డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ, విజయనగరం.

మానసిక ఒత్తిడిలో డాక్టర్లు

మహిళా వైద్యుల్లో ఆత్మహత్యలు అధికమే

ఉసురు తీస్తున్న వివక్ష, లైంగిక వేధింపులు

తక్షణ చర్యలు, మద్దతు అవసరమంటున్న నిపుణులు

న్యూఢిల్లీ : చికిత్సలతో ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాన్ని రక్షించే వైద్యులు మానసిక ఒత్తిడులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళా వైద్యులు మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారని, వివక్ష, లైంగిక వేధింపులకు కూడా గురవుతున్నారని పలు సంస్థలు తమ నివేదికల ద్వారా తెలుపుతున్నాయి. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోలేక చివరికి బలవన్మరణానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాయి. సాధారణ ప్రజలతో పోలిస్తే మహిళా వైద్యుల్లో ఆత్మహత్యలు 76 శాతం అధికంగా ఉన్నాయని గుర్తు చేశాయి. ఆత్మహత్యల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని, మహిళా వైద్యులకు అండగా నిలిచి వారికి మద్దతు ఇవ్వాలని సూచించాయి. వియన్నా యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు 20 దేశాలకు సంబంధించిన సమాచారాన్ని అధ్యయనం చేశారు. దీనిని బిఎంజె జర్నల్‌లో ప్రచురించారు. మహిళా వైద్యులు ఆత్మహత్యలకు పాల్పడకుండా తోటి వైద్య సమాజం తక్షణ చర్యలు చేపట్టాలని అధ్యయనం సూచించింది. 1960 నుండి ఈ సంవత్సరం వరకూ ఆత్మహత్య చేసుకున్న మహిళా వైద్యుల సమాచారాన్ని అది విశ్లేషించింది. మొత్తంగా చూస్తే వైద్యుల్లో ఆత్మహత్యల రేటు తగ్గుతున్నప్పటికీ మహిళా వైద్య సిబ్బందిలో ఈ ముప్పు అధికంగా ఉన్నదని, సాధారణ ప్రజలతో పోలిస్తే 76 శాతం ఎక్కువగా మహిళా వైద్యులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పరిశోధకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ సంస్థలు జరిపిన 39 అధ్యయనాలను వారు విశ్లేషించారు.

సాధారణ ప్రజలతో పోలిస్తే పురుష వైద్యుల్లో ఆత్మహత్యలు పెరగనప్పటికీ ఆ విధమైన సామాజిక ఆర్థిక హోదా కలిగిన ఇతర నిపుణులతో పోలిస్తే మాత్రం ఎక్కువగానే ఉన్నాయి. వైద్య సిబ్బందిలో మానసిక ఆరోగ్య సంక్షోభం కొనసాగుతోందని అధ్యయనం తెలిపింది. ముఖ్యంగా ఇటీవల కోవిడ్ మహమ్మారి విసిరిన సవాళ్లు వారి మానసిక ఆరోగ్యంపై బాగా ప్రభావం చూపాయి. కోవిడ్ కారణంగా వైద్య సిబ్బంది నిరాశలో కూరుకుపోయారు. దీనికి తోడు అనేక అవమానాలు చవిచూశారు. చివరికి పలువురు బలవన్మరణాలకు పాల్పడ్డారు.

'డాక్టర్స్ ఇన్ డిస్ట్రెస్' ఏమంది?

'డాక్టర్స్ ఇన్ డిస్ట్రెస్' అనే బ్రిటన్‌కు చెందిన ధార్మిక సంస్థ కూడా మహిళా వైద్యుల్లో ఆత్మహత్యల రేటు అధికంగా ఉండడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఆరోగ్య సిబ్బంది మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించి, ఆత్మహత్యలు నివారించేందుకు ఈ సంస్థ కృషి చేస్తోంది. మహిళా వైద్యులు ఆత్మహత్యలకు పాల్పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. వివక్ష, లైంగిక వేధింపుల కారణంగా మహిళా వైద్యులు ఎక్కువగా ఆత్మహత్యలకు పూనుకుంటున్నారని అంటూ దీనిపై మరింత పరిశోధన జరపాలని, మహిళా వైద్యుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలని కోరింది.

ఆత్మహత్యల నివారణకు హెల్ప్‌లైన్

ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాలపై 'సామరిటన్స్'లో పనిచేస్తున్న కతీ హర్కొన్నాలో ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సిబ్బందికి అవసరమైన మద్దతు అందజేయాలని, వారిని ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఆత్మహత్యల నివారణ కోసం ఏర్పాటు చేసిన సామారిటన్స్ అనే హెల్ప్‌లైన్‌లో ఆమె సీనియర్ రిసెర్చ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు.

ఎన్‌హెచ్‌ఎస్ ప్రణాళికలు

బ్రిటన్‌లో నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్‌ఎస్) తన సిబ్బంది ప్రణాళికలో భాగంగా వారి బాగోగులను చూడాల్సిన అవసరాన్ని గుర్తించింది. సిబ్బందికి మానసిక ఆరోగ్యాన్ని కలిగించేందుకు అనేక సేవలను అందుబాటులోకి తెచ్చింది. సాయం కోసం సిబ్బంది సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారు. రాత్రింబవళ్లు అందుబాటులో ఉంటారు. వారికి అవసరమైన శిక్షణ ఇస్తారు. పని గంటల విషయంలో వెసులుబాటు కల్పిస్తారు. అయినప్పటికీ మరిన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని ఎన్‌హెచ్‌ఎస్ గుర్తించింది. సాయం కోరడంలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, వారికి అవసరమైన మద్దతు లభించేలా చర్యలు చేపట్టాలని భావిస్తోంది.

సురక్షితంగా స్వస్థలానికి సుంకరమ్మ

- **కువైట్ బాధితురాలికి అండగా ఉంటామన్న కలెక్టర్**

ప్రజాశక్తి - ఏలూరు

బతుకుదెరువు కోసం కువైట్ వెళ్లి అక్కడ ఇబ్బందులు పడుతునమ్మ ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం మర్లగూడేనికి చెందిన తాటి సుంకరమ్మ (29) సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. ఆమె గత సంవత్సరం కువైట్ వెళ్లారు. అక్కడ పని చేయలేకపోవడంతో చిత్రహింసలకు గురవుతున్నట్లు, తిండి కూడా పెట్టడం లేదని, స్వదేశానికి వెళ్లడానికి అనుమతించడం లేదంటూ సెల్ఫీ వీడియో తీసి తమ గ్రామానికి చెందిన టిడిపి నాయకుల ద్వారా పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు, ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ దృష్టికి చేరింది. దీనిపై వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డిఆర్ఒ డి.పుష్పమణి, మహిళా, శిశు సంక్షేమ అధికారుల ద్వారా కువైట్ ఎంబసి, తెలుగు ఎన్ఆర్ఐ అసోసియేషన్‌తో మాట్లాడి అక్కడ లీగల్ ప్రాసెస్ కంప్లీట్ చేయించి ఇక్కడకు తిరిగొచ్చేందుకు టిక్కెట్లు సైతం ఏర్పాటు చేశారు. స్వదేశానికి చేరుకున్న సుంకరమ్మ డిఆర్ఒ ద్వారా గురువారం కలెక్టర్ వెట్రిసెల్విని కలిశారు. అక్కడ పడిన కష్టాలన్నీ చెప్పి సుంకరమ్మ భోరున విలపించింది. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నెలవారీ ఆదాయం లభించేలా ఆమెకు ఏదోక ఉపాధి శిక్షణ ఇప్పించాలని డిఆర్‌డిఎ పీడీ విజయరాజును ఆదేశించారు. రేషన్‌కార్డు మంజూరు చేయడంతోపాటు ఇంటి నిర్మాణానికి అవసరమైన రుణం మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను అందుకుంటున్న ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్

జెఎన్‌టియుకు ఐఎస్ఓ గుర్తింపు

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం జెఎన్‌టియుకు ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించింది. ఏడు విభాగాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించినందుకు అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ గురువారం ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను అందజేశారని ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విశ్వవిద్యాలయానికి ఏడు నాణ్యత ప్రమాణాల్లో ఐఎస్ఓ సర్టిఫికెట్స్ రావడం గర్వకారణమన్నారు. ఈ నాణ్యత ప్రమాణాలను కాపాడుకోవాల్సిన అవసరం వర్శిటీలోని ప్రతి ఉద్యోగిపై ఉందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ప్రమాణాలను మెరుగు పరుచుకోవడానికి అందరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఆలపాటి శివయ్య హైమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ శివయ్య సర్టిఫికెట్‌ను అదించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఓటిపి ఆర్ఐ డైరెక్టర్ బి.దుర్గా ప్రసాద్, ప్రిన్సిపాల్ పి.చెన్నా రెడ్డి, ఎంబిఎ విభాగాధిపతి టి.నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కియా ఆధ్వర్యంలో మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలు

ప్రజాశక్తి-పెనుకొండ

కియా ఇండియా సహకారంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలు, పండ్ల మొక్కల పెంపకం చేపడతామని కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్డాంగ్ లీ తెలిపారు. 'గుడ్ నైబర్' ప్రాజెక్ట్ కింద మండలంలోని మునిమడుగు గ్రామంలో గురువారం ఆయన మోడల్ అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రైతుల కోసం ఇంటిగ్రేటెడ్ విలేజ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ బొజ్జిరెడ్డిపల్లి, దుద్దేబండ, మునిమడుగు గ్రామాల్లో మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మిస్తామన్నారు. ఇవి సురక్షిత, ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలు, తల్లుల సంరక్షణకు దోహదపడతాయన్నారు. ప్రతి కేంద్రంలో యాంటెనాటల్ కేర్‌రూమ్, అవుట్ డోర్ ప్లే ఏరియా, టాయిలెట్లు, కిచెన్, క్లాస్ రూంలు ఉంటాయన్నారు. స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులను శక్తివంతం చేసే లక్ష్యంతో సమగ్ర పండ్ల చెట్ల పెంపకం చేపట్టామని, తద్వారా పెనుకొండ, సికె.పల్లి మండలాల్లోని 20 గ్రామాల్లో 600 మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. 40వేల పండ్ల చెట్లను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

రూ.50 లక్షల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

అక్రమంగా తరలిస్తున్న రూ.50 లక్షల విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి రూరల్ సీఐ శాదిక్ ఆలీ తెలిపారు. స్థానిక తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాయుడుపేట-పూతలపట్టు జాతీయ రహదారిలో వాహనాలను తనిఖీ చేస్తుండగా కేరళ రాష్ట్రానికి చెందిన ఓ వాహనం తమను చూసి వేగంగా వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు పకడ్బందీగా ఆ వాహనాన్ని పట్టుకోవడంతో నిందితులు వాహనాన్ని వదిలి పారిపోయారన్నారు. తనిఖీ చేయక అందులో రూ.50 లక్షల విలువ చేసే గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా ఆబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ సాయి బోన్‌వోయేజ్ ట్రావెల్స్, తరపున **మేనేజింగ్ పార్ట్‌నర్ : కంచర్ల రవి చంద్ర ఆంజనేయవర ప్రసాద్,** తండ్రి : కంచర్ల బోస్, డి.నెం. 5-87-104, లక్ష్మిపురం, మెయిన్ రోడ్డు, విజయ ఐ హాస్పిటల్ ప్రక్కన, గుంటూరు - 522007. **పార్ట్‌నర్స్ : 2) శ్రీ కంచర్ల రవిచంద్ర ఆంజనేయ వర ప్రసాద్,** డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **3) శ్రీ అర్తిమల్ల రామ చంద్ర ప్రభు,** తండ్రి : అప్పారావు, ఫ్లాట్ నెం. 502, యం.ఎన్.పి. రెసిడెన్సీ, జెకెసి కాలేజీ రోడ్డు, గుంటూరు - 522006. **లేటు కంచర్ల బోస్ గారి తరపున చట్టపరమైన వారసులు 4) శ్రీ కంచర్ల రవిచంద్ర ఆంజనేయ వర ప్రసాద్ (కుమారుడు),** డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **5) శ్రీమతి కంచర్ల సావిత్రి (భార్య),** డి.నెం. 3-20- 40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **6) శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు - ఎన్ఆర్ఐ (పి.ఓ.ఎ. టు కె. బోస్) (కుమారుడు),** డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **7) శ్రీమతి కంచర్ల నాగరాజు శ్రీ (కుమార్తె)** డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీన్ దగ్గర, గుంటూరు - 522006. **హామీదారులు : 1) శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు,** డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **2) శ్రీమతి కంచర్ల సావిత్రి,** భర్త : బోస్, డి.నెం. 3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు - 522006. **3) శ్రీమతి వాసిరెడ్డి మల్లేశ్వరి,** భర్త : లేటు వెంకటేశ్వరరావు, 3-14-3/1, మెయిన్ రోడ్డు, పాత పట్టాభిపురం, గుంటూరు - 522006. **4) శ్రీమతి బేతంచర్ల సాయి హరిత,** తండ్రి : పురుషోత్తమ నాయుడు, డి.నెం. 7-321, గాంధీ పేట, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా - 522616. **5) శ్రీ మదమంచి వీర రాఘవయ్య,** తండ్రి : తిరుపతయ్య, డి.నెం. 4-13-32/ఎ, నాయుడు పేట, కొరిటిపాడు, గుంటూరు - 522004. **6) శ్రీమతి ఎ. లక్ష్మి నరసమ్మ,** భర్త : ఎ. నాగభూషణాచారి, హెచ్.నెం. 1-4-72, మార్కండేయ మొహల్లా, జహీరాబాద్ టౌన్ & మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ - 546879. **7) శ్రీ మదమంచి ఏడుకొండలు,** తండ్రి : లేటు తిరుపతయ్య, ఫ్లాట్ నెం. 202, ప్లాట్ నెం. 99, గణేష్ రెసిడెన్సీ, రాజీవ్ నగర్, అమీర్‌పేట, హైదరాబాద్ - 500018.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ సాయి బోన్‌వోయేజ్ ట్రావెల్స్ వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-10-2019** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 28-01-2020, 29-01-2020 మరియు 30-01-2020**న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-10-2019** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తుల వివరాలు

తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరాలు క్రింద వివరించబడ్డాయి :

ఆస్తి నెం. 1 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, డి.నెం. 59/బి, వార్డు నెం. 18, బ్లాక్ నెం. 11, టి.ఎస్.నెం. 1007, రెవిన్యూ వార్డు నెం. 4, డోర్ నెం. 3-20-40, కొత్త డోర్ నెం. 11-11, పాత అసిస్ నెం. 2500, కొత్త అసిస్ నెం. 1021009909, 1/5వ లైన్, పట్టాభిపురం, రవీంద్రనగర్, గుంటూరు. **హద్దులు : ఉత్తరం :** పొన్నగంటి బాబూరావు గారి ఆస్తి - 45 అ॥, **దక్షిణం :** డా॥ రఘునాథ్ గారి ఆస్తి - 45 అ॥, **తూర్పు :** 18 అ॥ వెడల్పు మున్సిపల్ రోడ్డు - 41 అ॥, **పడమర :** సాయి అర్డ్ టవర్స్ ఆస్తి - 40 అ॥, పై సరిహద్దుల మధ్య 202.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి ఆర్‌సిసి డాబా ఇల్లు. (రోడ్డు వెడల్పులో కొంత వదలగా మొత్తం నికరం 175.16 చ॥గ॥ మాత్రమే)

ఆస్తి నెం. 2 : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, మున్సిపాలిటీ - బ్లాక్ నెం. 5, చిలకలూరిపేట మున్సిపాలిటీ, సంత బజారు రోడ్డు, సర్వే నెం. 133/సి1, పురుషోత్తపట్నం గ్రామం డి.నెం. 5-490, బ్లాక్ నెం. 5, అసిస్ నెం. 1020018816 వద్ద 267.50 చ॥గ॥లవిస్తీర్ణంలోని స్థలము అందలి షీట్ రూఫ్ ఇల్లు. **హద్దులు : ఉత్తరం :** బేతంచెర్ల శ్రీనివాస్ గారి భూమి, **దక్షిణం :** చీరాల - నర్సరావుపేట రోడ్డు, **తూర్పు :** చింతా వెంకటేశ్వర్లు గారి విక్రయించిన భూమి, **పడమర :** సర్కారు డొంక. పై సరిహద్దుల మధ్య గల 267.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి షీట్ రూఫ్ ఇల్లు మాత్రమే.

ఆస్తి నెం. 3 : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, మున్సిపాలిటి - బ్లాక్ నెం. 1, సర్వే నెం. 186/1, చిలకలూరిపేట మున్సిపల్ సమీప డోర్ నెం. 1-152 వద్ద 331.66 చ॥గ॥లవిస్తీర్ణంలోని ఖాళీ భూమి. **హద్దులు : తూర్పు :** 30 అ॥ రోడ్డు, **దక్షిణం :** చెల్లి మాణిక్యాలరావు మరియు ఇతరుల కి చెందిన స్థలము, **పడమర :** తడికమళ్ళ కుసుమకుమారి మరియు ఇతరులకి చెందిన స్థలము, **ఉత్తరం :** బేతంచెర్ల సాయి హరిత గారి స్థలము. పై సరిహద్దుల మధ్య గల 331.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే.

ఐటమ్ నెం. 2 : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, మున్సిపాలిటీ - బ్లాక్ నెం. 1, సర్వే నెం. 186/1, చిలకలూరిపేట మున్సిపల్ సమీప డోర్ నెం. 1-152 వద్ద 330.00 చ॥గ॥లవిస్తీర్ణంలోని ఖాళీ భూమి. **హద్దులు : తూర్పు :** 30 అ॥ రోడ్డు, **దక్షిణం :** బేతంచెర్ల సాయి హరిత గారి స్థలము, **పడమర :** తడికమళ్ళ కుసుమకుమారి మరియు ఇతరులకి చెందిన స్థలము, **ఉత్తరం :** ఇంటూరి వెంకటేశ్వర్లు గారికి చెందిన స్థలము.

ఐటమ్ నెం. 3 : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, మున్సిపాలిటీ - బ్లాక్ నెం. 1, సర్వే నెం. 186/1, చిలకలూరిపేట మున్సిపల్ సమీప డోర్ నెం. 1-152 వద్ద 330.00 చ॥గ॥లవిస్తీర్ణంలోని ఖాళీ భూమి. **హద్దులు : తూర్పు :** 30 అ॥ రోడ్డు, **పడమర :** తడికమళ్ళ కుసుమకుమారి గారికి చెందిన స్థలము, **ఉత్తరం :** బేతంచెర్ల సాయి హరిత గారికి చెందిన స్థలము. **దక్షిణం :** బేతంచెర్ల సాయి హరిత గారికి చెందిన స్థలము. పై సరిహద్దుల మధ్య 991.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే.

ఆస్తి నెం. 4 : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి ఆర్.ఓ., రాజమండ్రి రూరల్, రామ్‌దాస్‌పేట పంచాయితీ, రాజమండ్రి మున్సిపాలిటీ, ప్రస్తుతం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్, ఆర్.ఎస్.నెం. 91/1, ఎదుటి నెం. 60-8-1/2, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, కోకోకోలా డిపో ప్రక్కన, రామ్‌దాస్ పేట, పి & టి కాలనీ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్. **హద్దులు : ఉత్తరం :** 30 అ॥ వెడల్పు గల రోడ్డు - 122.6 అ॥, **దక్షిణం :** బొమ్మనబోయిన రాజేశ్వరి, యం. జగన్నాధరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి - 128 అ॥, **తూర్పు :** బొమ్మనబోయిన సుబ్బారావు గారి ఆస్తి - 77.9 అ॥, **పడమర :** విక్రేతలకు చెందిన మిగిలిన ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 1643/1996 ప్రకారం - 77.7అ॥. పై సరిహద్దుల మధ్య 1036.94 చ॥గ॥లు (డీడ్ ప్రకారం 1081 చ॥గ॥లు) విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే

ఆస్తి నెం. 5 : తెలంగాణ, మెదక్ జిల్లా, జహీరాబాద్ మున్సిపాలిటీ, జహీరాబాద్ టౌన్ & మండలం, రాచన్నపేట వీధి, శివాజీ విగ్రహం ఎదుట, రోడ్ నెం. 2, జహీరాబాద్ సర్వే నెం. 209/ఎ, ప్లాట్ నెం. 2, హౌస్ నెం. 2-5-229 వద్ద 4779.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి మరియు అందలి బిల్డింగ్. **హద్దులు : ఉత్తరం :** సర్వే నెం. 211, **దక్షిణం :** మెహబూబ్ ఆలీ & రషీద్ గార్లకి చెందిన సర్వే నెం. 209 కి చెందిన భూమి, **తూర్పు :** హెచ్. పెంటయ్య & చంద్రయ్య గార్లకి చెందిన ఫ్లై ఓవర్ భూమి, **పడమర :** షబ్బీర్ ఆలి & ఇతరులకు చెందిన సర్వే నెం. 209కి చెందిన భూమి, మొత్తం 6776.00 చ॥గ॥ల భూమి అందలి రోడ్డు వెడల్పు కొరకు కొంత వదలగా మిగిలిన 4779.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే.

తేది : 16-08-2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ADITYA BIRLA CAPITAL PROTECTING INVESTING FINANCING ADVISING

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు : ఇండియన్ రాయన్ కాంపౌండు, వెరవల్, గుజరాత్ - 362 266
కార్పొరేట్ ఆఫీసు : 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగామ్ (ఈస్ట్), ముంబయి - 400 063, మహారాష్ట్ర.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) యొక్క రూల్ 3తో చదవగలసెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద

క్రింది సంతకందారు దిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ (ABFL) యొక్క అధీకృత అధికారిగా, చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రూల్ 3తోచదవగల చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో మరియు చట్టం క్రింద సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజుల్లోపు** సంబంధిత నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారు. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సేవలను తప్పించుకుంటున్నారని / తప్పిస్తున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తారు, కాబట్టి నిబంధనల ప్రకారం అఫిక్స్ చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ అమలు చేయబడుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ క్రింద సంగ్రహించబడ్డాయి:
పైన పేర్కొన్న వాటికి సంబంధించి, సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోపు, ABFL చెల్లించాలని పేర్కొన్న రుణగ్రహీత / చట్టపరమైన వారసుడు(లు) / చట్టపరమైన ప్రతినిధి(లు)కి మరోసారి నోటీసు ఇవ్వబడింది. క్రింద పేర్కొన్న వారి పేర్లకు వ్యతిరేకంగా, దిగువ కాలమ్ (డి)లో పేర్కొన్న తేదీల నుండి చెల్లింపు మరియు / లేదా రియలైజ్ అయ్యే తేదీ వరకు, రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు / వ్రాతలతో చదవండి, ఏదైనా ఉంటే, పేర్కొన్న రుణగ్రహీత ద్వారా అమలు చేయబడింది. రుణం యొక్క బకాయి తిరిగి చెల్లించడానికి భద్రతగా, ఈ క్రింది సురక్షిత ఆస్తి(లు) వరుసగా పేర్కొన్న రుణగ్రహీత ద్వారా ABFLకి తనఖా పెట్టబడ్డాయి.

క్ర సం.	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఏ తేది / బాకీ పడిన మొత్తం	స్థిరాస్తి వివరణ
1	**1) మెసర్స్ స్టోమ్ ఎడ్యుకేషన్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్, దీని ప్రొప్రయిటర్ శ్రీ అట్లూరి ప్రశాంత్ చౌదరి ద్వారా, 2) శ్రీ అట్లూరి ప్రశాంత్ చౌదరి, 3) శ్రీమతి సుమ బిందు గుత్తికొండ, 4) శ్రీ శ్రీనివాస్ రెడ్డి పట్లోళ్ల, చిరునామా : 1:** 3వ అంతస్తు, ఇ.నెం.10/ఏ, 330చ.అ.లు, జాష్టి టవర్స్, సంజీవ రెడ్డి నగర్, మెయిన్ రోడ్, సంజీవ రెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500 038; **చిరునామా: 2:** ఫ్లాట్ నెం.502, ఫన్‌టైమ్స్ రోడ్, స్లోకా రెసిడెన్సీ, టీచర్స్ కాలనీ, విజయవాడ అర్బన్, విజె పాలిటెక్నికల్, కృష్ణ, జిల్లా- 520 008. మొబైల్ నెం.98482 44552 / 99480 99548. **ఇ-మెయిల్:** chakaravarthi@scsedu.com, / chakaravarti@scsgdu.com, **చిరునామా : 3 :** ఫ్లాట్ నెం.103, ఆదిత్య హైట్స్, కొండాపూర్, హైదరాబాద్-500084, మొబైల్ నెం.81796 27644; ఇ-మెయిల్: srinivasreddy@gmail.com; **చిరునామా : 4 :** ఫ్లాట్ నెం.204, ప్లాట్ నెం.22, 23, 24, లోటస్ అంజలి, 5వ ఫేజ్, డి-మార్ట్ దగ్గర, కెపిహెచ్‌బి కాలనీ, తిరుమలగిరి, కూకట్‌పల్లి, హైదరాబాద్, తిరుమలగిరి, ఆంధ్రప్రదేశ్-500 072. **రుణ ఖాతా నెంబర్ :** ABFLHYDDSB0000140344	13.08.2024 & 03.08.2024 / బాకీ పడిన మొత్తం: ₹ 51,36,059/- as on 09.08.2024	విజయవాడ ఈస్ట్ గుణదల జిల్లా రిజిస్ట్రీ, గుణదల సబ్ రిజిస్ట్రీ పరిధిలోని గుణదల గ్రామం, విజయవాడ, క్రిష్ణా జిల్లా పరిధిలోని ఆర్.ఎస్. నెం.382/2లోని ఆర్.సి.సి. బిల్డింగ్‌తోపాటుగా 217.21చ.మీ.లకు సమానమైన 259.8చ.గ.ల విస్తీర్ణపుగల సైటు మొత్తం భాగం. **సరిహద్దులు : తూర్పు :** శ్రీ వనమా అశోక్ కుమార్, **దక్షిణం:** 16.6 అ.ల వెడల్పు రోడ్డు, **పడమర :** శ్రీమతి కుర్రీ సుశీల, **ఉత్తరం :** శ్రీ.జగదీష్. ఈ సరిహద్దులలోపు అందులోని ఆర్‌సిసి బిల్డింగ్‌తోపాటుగా సైట్‌యొక్క 259.89చ.గ.లు లేదా 217.29చ.మీ.ల విస్తీర్ణం. **అనుబంధం 1(ఏ) ఆస్తి వివరణ:** గుణదల ఆర్ఎస్ నెం.382/2, **రూఫ్ స్వభావం :** ఆర్‌సిసి నిర్మాణ రకం, సైటు పిల్లర్ల విస్తీర్ణం: 259.8చ.గ.లు. **నిర్మితమైన ఏరియా:** 1300 ఆర్.సి.సి (గ్రౌండ్ ఫ్లోర్), 1600ఆర్‌సిసి (1వ అంతస్తు): 144.0 ఆర్‌సిసి (రెండవ అంతస్తు) 456 ఏ.సి.సి (2వ అంతస్తు).

తదుపరి వడ్డీతో పాటు, పైన పేర్కొన్న సంబంధిత డిమాండ్ నోటీసులలో ప్రత్యేకంగా పేర్కొన్న రేటులో అదనపు వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, చెల్లింపు మరియు / లేదా రియలైజేషన్ తేదీ వరకు జరిగిన ఛార్జీలు మొదలైనవి. పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు ABFLకి చెల్లింపు చేయడంలో విఫలమైతే, ABFL పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న సురక్షిత ఆస్తి(లు) / స్థిరాస్తి(లు)పై పూర్తిగా రిస్క్‌లో కొనసాగుతుంది. ఖర్చులు మరియు పర్యవసానాలకు సంబంధించి చెప్పబడిన రుణగ్రహీత / చట్టపరమైన వారసుడు(లు) / చట్టపరమైన ప్రతినిధి(లు).
పేర్కొన్న రుణగ్రహీత / లీగల్ వారసుడు(లు) / లీగల్ రిప్రజెంటేటివ్(లు) ABFL యొక్క వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన పేర్కొన్న సురక్షిత ఆస్తి(లు) / స్థిరాస్తి(లు), విక్రయం ద్వారా, లీజు ద్వారా లేదా బదిలీ చేయడం ఈ చట్టం ప్రకారం నిషేధించబడింది. దయచేసి ఇది సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) సెక్షన్ 13(2) ప్రకారం చివరి నోటీసు అని దయచేసి గమనించండి. రుణగ్రహీత(లు)కి వ్యతిరేకంగా పైన పేర్కొన్న ఏదైనా లేదా అన్ని హక్కులను పూర్తిగా వారి రిస్క్, బాధ్యత & ఖర్చుల వద్ద ఉపయోగించుకునే హక్కు ABFLకి ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ప్రదేశం : క్రిష్ణ, ఆంధ్రప్రదేశ్) సం/-
తేది : 23.08.2024 అధీకృత అధికారి, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: చోల క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యూండి, చెన్నై-600 032, తమిళనాడు.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క నియమాల క్రింద.

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ది సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క **అధీకృత అధికారి**గా క్రింది సంతకందారు, చట్టం క్రింద మరియు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు. డిమాండ్ నోటీసుల బట్వాడాను నివారించుటకు రుణగ్రహీతలుకు క్రింది సంతకందారు డిమాండ్ నోటీసును గోడకు అతికించారు మరియు రూల్స్ ప్రకారం ప్రచురిస్తున్నారు. డిమాండ్ నోటీసుల్లో ఉన్న సమాచారం ఇందు దిగువ ఇవ్వబడుచున్నది:

క్ర సం.	రుణగ్రహీత& సహా-రుణగ్రహీతల పేరు& చిరునామా	రుణ మొత్తాలు	డిమాండ్ నోటీసు తేది& బకాయి మొత్తాలు	ఆస్తి/ సెక్యూర్డ్ అసెట్ వివరణ
1.	రుణ ఖాతా నం.లు: : **HL01VJI000065246**. **1. శ్రీ /శ్రీమతి రమీజా మహ్మద్, 2. శ్రీ / శ్రీమతి సాదిఖ్ మహ్మద్, ఇరువురి నివాసం:** 14-1227, కృష్ణా నగర్, నులకపేట్, తాడెపల్లి, రాజీవ్ కాలనీ, గుంటూరు-522 501, ఆం.ప్ర., **మరియు:** 102, ఆర్.ఎస్.నం.85/1, డోర్ నం.9-396, రామలింగేశ్వర నగర్ వద్దగల, **"శివసాయి రెసిడెన్సీ"**, ఫ్లాట్ నం.102, గ్రౌండ్ ఫ్లోర్‌లో, అసెస్మెంట్ నం.4342, ఎనమల కూదూరు గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా-520 007, ఆం.ప్ర. లిటిల్ ఫ్లాక్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, విజయవాడ (రూరల్)-520 007.	₹ 24,00,000/-	16.08.2024 & 14.08.2024 నాటికి **రూ.25,32,392/-** (రూపాయలు ఇరువై ఐదు లక్షల ముప్పై రెండు వేల మూడు వందల తొంభై రెండు మాత్రమే)	పాత యనమలకూదూరు మండలం, కృష్ణ జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రార్, యనమలకూదూరు గ్రామం, యనమలకూదూరు గ్రామపంచాయతి, వై.ఎస్.ఆర్. తడిగడప మున్సిపల్ ఏరియాలో గల 100చ.అ.ల పార్కింగ్ ఏరియా, 170చ.అ. ఉమ్మడి ఏరియా, 725చ.అ.ల ప్లింత్ ఏరియాతో **"శివసాయి రెసిడెన్సీ"** గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నం.102 ఏదైతే రెవెన్యూ సర్వే నం.85/1, అసెస్మెంట్ నం.4342, డోర్ నం.9-396, 192.63చ.గ.లకుగాను ఆస్తి యొక్క 27చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని మరియు సూచించజాలని ఆస్తి భాగం మొత్తం. **సరిహద్దులు: ల్యాండ్ సరిహద్దులు: తూర్పు:** 30అ.ల వెడల్పు రోడ్డు 30.0అ.లు, **దక్షిణం:** చిరుగుడు రవి కుమార్ ఇతరులకు విక్రయించిన ఆస్తి-57.7అ.లు, **పడమర:** వెల్లపూడి కృష్ణ ప్రసాద్, సత్య ప్రసాద్ ల్యాండ్-30.0అ.లు, **ఉత్తరం:** కనకారావు ఆస్తి-58.0అ.లు. **ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు:** కారిడార్; **దక్షిణం:** మెట్లు & లిఫ్టు, **పడమర:** ఒపెన్ టు స్కై; **ఉత్తరం:** ఒపెన్ టు స్కై, అన్ని ఈజిమెంట్ హక్కులతో.
2.	రుణ ఖాతా నం.లు: **HL05JAE000008727**. **1. శ్రీ / శ్రీమతి శ్రీను కుందవరపు, 2. శ్రీ/ శ్రీమతి కుందవరపు నాగజ్యోతి, ఇరువురి నివాసం:** 2-71/1, ఆవుమంచిపల్లి, రామాలయం దగ్గర, జగ్గయ్యపేట-521 175, ఆం.ప్ర.; **మరియు:** డోర్ నం.3-43/1 దగ్గర, డోర్ నం.2-75, అనుమంచివల్లి, రామాలయం దగ్గర, జగ్గయ్యపేట-521 175, ఆం.ప్ర.	₹ 19,19,025/-	16.08.2024 & 14.08.2024 నాటికి **రూ.25,06,185/-** (రూపాయలు ఇరువై ఐదు లక్షల ఆరు వేల నూటా ఎనభై ఐదు మాత్రమే)	ఆర్.సి.సి. భవనముతో కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రీ, జగ్గయ్యపేట మండలం, అనుమంచపల్లి గ్రామ పంచాయతి ఏరియా, అనుమంచపల్లి గ్రామం వద్దగల ఆర్.ఎస్.నం.31/5సి లో 290.4చ.గ.ల **ల్యాండ్ విస్తీర్ణంతో ఆస్తి. సరిహద్దులు: ల్యాండ్ సరిహద్దులు: తూర్పు:** రోడ్డు; **దక్షిణం:** పొన్న వేంకటేశ్వర్లు & ఇతరుల ఆస్తి; **పడమర:** రోడ్డు; **ఉత్తరం:** పనుగంటి రమణయ్య & ఇతుల ఆస్తి.
3.	రుణ ఖాతా నం.లు: **HL04VJI000036821**, **1. శ్రీ / శ్రీమతి యుగంధర్ ఎల్లిపల్లి, 2. శ్రీ / శ్రీమతి అచ్చియమ్మ ఎల్లిపల్లి, ఇరువురి నివాసం:** 4-4/4-10, చిట్టినగర్, టిఎంహెచ్ హై స్కూల్ రోడ్, కృష్ణా-520 001, ఆం.ప్ర.; **మరియు:** 1, గొల్లపాలెంగట్టు, చిట్టినగర్, కొత్తపేట, కృష్ణా-520 001, ఆం.ప్ర.	₹ 28,60,000/-	16.08.2024 & 14.08.2024 నాటికి **రూ.30,69,152/-** (రూపాయలు ముప్పై లక్షల అరవై తొమ్మిది వేల నూటా యాభై రెండు మాత్రమే)	ఎన్‌టిఆర్ జిల్లా, పాత కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ సబ్-రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ టౌన్, వించిపేట్, రెవెన్యూ వార్డు నం.4, బ్లాక్ నం.1, మున్సిపల్ వార్డు నం.37, ఎన్‌టిఎస్ నం.9/1, డోర్ నం.6-13/1-53, పాత అసెస్మెంట్ నం.4227, కొత్త అసెస్మెంట్ నం.1073018203, ఏదైతే ఆర్.సి.సి. గ్రౌండ్, మొదటి అంతస్తుతో 76.25చ.గ.ల విస్తీర్ణంతో ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** షేక్ యూసుఫ్ ఖాన్ మరియు ఈ ఆస్తి మధ్యలో ఉమ్మడి బాట; **దక్షిణం:** మున్సిపల్ రోడ్; **పడమర:** షేక్ పీర్ బీ ఆస్తి; **ఉత్తరం:** షేక్ యూసుఫ్ ఆస్తి, అన్ని ఈజిమెంట్ హక్కులతోసహా.

రుణగ్రహీతలను అనేకసార్లు డిమాండ్ నోటీసులు పంపి కోరినప్పటికీ బకాయి మొత్తాలను చెల్లించనందున, కోరునది ఏమనగా, ఈ ప్రచురణ తేదీ నుండి **60 రోజుల్లోగా** ఇందు పై పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తాలను వర్తించబడు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, ఖర్చులు మరియు చెల్లించు రియలైజేషన్ తేదీ వరకు దానిపై వ్యయాలతో తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. రుణగ్రహీతలు గమనించాల్సింది ఏమనగా, రుణగ్రహీతలచే వారి సెక్యూర్డ్ అసెట్స్‌గా స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ డెట్స్‌కు సెక్యూర్డ్ క్రెడిటర్ నుండి రుణగ్రహీతలచే రుణ సదుపాయం పొందియున్నారని దయచేసి గమనించగలరు. సెక్యూర్డ్ క్రెడిటర్ సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొనుటకు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను కలిగియున్నారు దానితోపాటు చట్టం క్రింద అందుబాటులోగల ఇతర అంశాల దృష్ట్యా అమ్మకం రూపేనా రుణగ్రహీతలు బదిలీచేయలేరు. సెక్యూర్డ్ క్రెడిటర్ అమ్మకం మరియు ట్రాన్స్‌ఫర్ హక్కులతో దానిని స్వాధీనంకు ముందు **అటాచ్ మరియు/లేదా సీలు**కు కూడా అధికారాలు కలిగియున్నారు. సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన బకాయిలు కవరుచేయుటకు అమ్మకం ద్వారా తగినన్ని మొత్తాలు రాని పిమ్మట మిగతా బకాయిలను రాబట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ విడిగా లీగల్ ప్రొసీడింగ్ అమలుచేయ ఆస్కారం ఉంటుంది, మరియు ఏదేని ఇతర చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అందుబాటులోగల అన్ని ఇతర రెమెడీస్ యొక్క అదనపు మరియు స్వతంత్రంగా రెమెడీ కలిగియుంటారు.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13(8)కు రుణగ్రహీతలు శ్రద్దవహించవలసిందిగా కోరబడుచున్నది మరియు తదుపరి చట్టం యొక్క సెక్షన్ 13(13)తో రుణగ్రహీతలు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేనిదే, ఆస్తులను అమ్మకం, లీజు, లేదా బదిలీచేయుట నుండి నిషేదింపబడినారు. మరియు ఎవరైనా సదరు నియమాలను ఉల్లంఘించినచో, సదరు చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద శిక్ష పడుటకు బాధ్యులగుదురు. డిమాండ్ నోటీసు కాపీ క్రింది సంతకందారు వద్ద అందుబాటులో ఉంటుంది మరియు అవసరమైతే, రుణగ్రహీతలు దానిని ఏదేని పనిదినమున పనివేళల్లో క్రింది సంతకందారు నుండి సేకరించవచ్చును.

ప్రదేశం: కృష్ణా/ ఎన్‌టిఆర్ జిల్లా, ఆం.ప్ర. సం/- **అధీకృత అధికారి,**
తేది: 16.08.2024 **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున**

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ nido HOME FINANCE
(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది) రిజిస్టర్డు ఆఫీసు: 5వ అంతస్తు, టవర్-3, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (వెస్ట్), మంబయి-400 070. బ్రాంచి ఆఫీసు: 4వ అంతస్తు, జానకి అవెన్యూ, నం.1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నం.2, బేగంపేట్, హైదరాబాద్-500016.

ఇ-వేలం-చట్టబద్ద 15 రోజుల అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2022 క్రింద ఇ-వేలం ద్వారా అమ్మకం. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత& హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, రుణ బకాయిలను రికవరీచేయు వరకు పట్టికలో పేర్కొన్న మొత్తాల రికవరీ కొరకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపికన దిగువ పేర్కొన్న ఆస్తి **విక్రయించబడుతుంది.** రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు రుణం పొందుట కొరకు, **సదరు ఆస్తి నిడో ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)కు **తాకట్టుపెట్టబడినది.** సెక్యూర్డ్ క్రెడిటర్ దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌ను లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకొన్నారు.

క్ర సం.	రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	రికవరీచేయు మొత్తాలు	రిజర్వు ధర& ధరావత్తు	వేలం తేది& సమయం	పరిశీలన తేది& సమయం	భౌతిక స్వాధీనం తేది
1.	గంజికుంట కోదండ రామాంజనేయులు (రుణగ్రహీత), గంజికుంట శ్రీనివాస రావు (సహ-రుణగ్రహీత)	ఎల్ఏఎన్ నం. **LVIJSBB0000094543** కొరకు 22.08.2024 నాటికి **రూ.40,56,885.33 పైలు** (రూపాయలు నలభై లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల ఎనభై ఐదు మరియు ముప్పై మూడు పైసలు మాత్రమే) + దానిపై తదుపరి వడ్డీ+ చట్టబద్ధ వ్యయాలు.	**రూ. 41,76,104/-** (రూపాయలు నలభై ఒక లక్షల డెబ్బై ఆరు వేల నూటా నాలుగు మాత్రమే) **ధరావత్తు: రూ.4,17,610.04 పై.లు** (రూపాయలు నాలుగు లక్షల పదిహేడు వేల ఆరు వందలు పది మరియు నాలుగు పైసలు మాత్రమే)	**18.09.2024న ఉ॥11గం.ల నుండి మ॥ 12గం.ల మధ్య (5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)**	**10.09.2024న ఉ॥11.00గం.లు నుండి మ॥ 3.00గం.లు మధ్య**	**26.06.2024**

సెక్యూర్డ్ అసెట్ వివరణ: గుండిమేడ గ్రామపంచాయతి, తాడెపల్లి మండలం, గుంటూరు-522501 వద్ద జిఆర్ ఎన్‌క్లేవ్ డి.నం.254, 1వ అంతస్తు, ఫ్లాట్ నం.201 గల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **తూర్పు:** ఒపెన్ టు స్కై, **పడమర:** లిఫ్టు& ఉమ్మడి కారిడార్.

గమనిక: 1) వేలం అమ్మకం అనునది కేవలం వెబ్‌సైట్ **https://sarfaesi.auctiontiger.net**ద్వారా మాత్రమే వేలంవేయబడుతుంది మరియు అర్హి బిడ్డరుదారులు వాలిడ్ ఇమెయిల్, ఐడి ప్రూఫ్& ఫోటో ప్రూఫ్, పాన్ కార్డు మరియు డిమాండ్ డ్రాఫ్టు/ ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా ధరావత్తు చెల్లించిన రుజువు కలిగియుండవలెను అట్టి వారు మాత్రమే **"ఆన్-లైన్ ఇ-వేలం"**లో పాల్గొనుటలో అర్హత కలిగియుంటారు.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు వారి ధరావత్తును డిమాండ్ డ్రాఫ్టు/ ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా వీరికి చెల్లించవలెను:
3) బెనెఫిషరీ పేరు: నిడొ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్యాంక్; స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖాతా నం. 65226845199, సార్ఫసీ-యాక్షన్, నిడొ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: ఎస్‌బిఐఎన్0001593.
4) ధరావత్తుతోపాటు ఆన్‌లైన్ దరఖాస్తు బిడ్ ఫారం దాఖలుచేయుట కొరకు చివరి తేది: 17.09.2024.
5) అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& షరతుల కొరకు, దయచేసి దర్శించండి, వెబ్‌సైట్:**https://sarfaesi.auctiontiger.net**లేదా దయచేసి సంప్రదించండి: **శ్రీ మౌలిక్ శ్రీమలి ఫోన్: +91-6351896643/ 9173528727, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి:Support@auctiontiger.net.**

మొబైల్ నం. 7207645328/88851161710/8885462308. **సం/- అధీకృత అధికారి,**
తేది: 23.08.2024 **నిడొ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)**

GRIHUM HOUSING FINANCE Apna Ghar. Apni Pehchan.

గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది)
నమోదిత కార్యాలయం : 602, 6వ అంతస్తు, జీరో ఒన్ ఐటి పార్క్, ఎస్ఆర్.నం.79/1, ఘోర్పాడి, ముంధ్వా రోడ్డు, పూణె-411036. శాఖా కార్యాలయం యూనిట్ : 2వ అంతస్తు, ప్లాట్ నెం.16, డి.నెం.40-6/2-16, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ఎదురుగా, మొగల్రాజపురం, విజయవాడ-520010.
ఇ-వేలం -విక్రయ నోటీసు
SARFAESI చట్టం క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయం

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ది "యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ వేలం విక్రయ నోటీసు.
దిగువ వివరించిన స్థిరాస్తులు **గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడిన పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 17 నవంబర్, 2023 నుండి గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**గా పేర్కొనబడింది మరియు వాస్తవంలో జిఇ మనీ హౌసింగ్ ఫైనాన్స్ పబ్లిక్ అన్‌లిమిటెడ్ కంపెనీ తో విలీనం చేయబడింది) (ఇకపై యాక్ట్ ప్రకారం "సెక్యూర్ క్రెడిటార్" గా సూచించబడుతుంది)కి తనఖా పెట్టబడ్డాయని రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్ యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ యాక్ట్ యొక్క 13(12) క్రింద సెక్యూర్ క్రెడిటార్ అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోవడమైనది. సెక్యూర్డ్ అసెట్స్‌ను **09.09.2024**న **"ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏమైనా ఉంది"** ప్రాతిపదికన ఇ వేలం ద్వారా విక్రయించబడుతుంది. అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నియమాల కొరకు ఇ-వేలం ప్లాట్‌ఫారం అందించిన వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** వద్ద సంప్రదించగలరని సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. దయచేసి జిహెచ్ఎఫ్ఎల్‌లు/సెక్యూర్ క్రెడిటార్స్ అందించిన లింక్ వెబ్‌సైట్ అనగా. **www.grihumhousing.com** లో చూడగలరు.

క్ర సం.	ప్రతిపాదన నం. ఖాతాదారు పేరు (ఎ)	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం (బి)	స్వాధీనత స్వభావం (సి)	ఆస్తి వివరణ (డి)	రిజర్వు ధర (ఇ)	ఇఎమ్‌డి (ఆర్‌పి 10 శాతం) (ఎఫ్)	ఇఎమ్‌డి సమర్పణ తేది (జి)	బిడ్ పెంపుదల (హెచ్)	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం (ఐ)	వేలం తేది మరియు సమయం (జె)	తెలిసిన భారాలు/ ఏవైనా కోర్టు కేసులు (కె)
1	రుణ నెం. HM/0053/H/18/100304 కొండేటి లూథర్ సామ్సన్ (రుణగ్రహీత), గుండాల వనితా రాణి (సహ-రుణగ్రహీత) కొండేటి వరుణ్ కుమార్ (సహ-రుణగ్రహీత)	**నోటీసు తేది : 07/05/2022, 07.05.2022** నాటికి చెల్లించబడు **రూ.2492480.74/-** (రూపాయలు ఇరవైనాలుగు లక్షల తొంభైరెండువేల నాలుగువందల ఎనభై & డెబ్బైనాలుగు మాత్రమే) రియలైజేషన్ వరకు @ 14.00 శాతం వడ్డీతోపాటుగా	భౌతికం	పాయకాపురం, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, కృష్ణా జిల్లాలోని శ్రీ లక్ష్మి నరసింహా ఎన్‌క్లేవ్‌లో 2వ అంతస్తులోగల ఫ్లాట్ నెం.55, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్2 కలిగిన ఆర్.ఎస్.నెం.లు18/1, 19/2బి &19/2సి కలిగిన ఉమ్మడి ఏరియా, బాల్కనీ మరియు 80చ.అ.ల కార్ పార్కింగ్‌తోసహా 1020చ.అ.ల ప్లింత్ ఏరియాలో 2వ అంతస్తులోగల ఫ్లాట్ నెం.తోసహా 223.66చ.గ.లు లేదా 187.00చ.మీ.ల పూర్తి స్థలానికిగాను 37చ.గ.లు లేదా 30.93చ.మీ.ల పేర్కొన బడని మరియు విడదీయలేని ఉమ్మడి హక్కుతో తాకట్టుపెట్టిన ఆస్తి మొత్తం భాగం.	రూ. 14,00,000/- (రూ.పద్నాలుగు లక్షలు మాత్రమే)	రూ. 1,40,000/- (రూ.ఒకలక్షా నలభైవేలు మాత్రమే)	30/08/2024 Before 5 PM	10,000/-	26/08/2024 (11AM – 4PM)	09/09/2024 (11 AM- 2PM)	లేదు

ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు సెక్యూర్డ్ క్రెడిటర్ బ్రాంచ్ మరియు వేలం ప్రాపర్టీలను సందర్శించి, తన స్వంత విచారణ చేసి, అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏవైనా థర్డ్ పార్టీ ఆసక్తులను నిర్ధారించుకోవాలని మరియు బిడ్‌లను సమర్పించే ముందు అన్ని అంశాలలో తనను తాను/ఆమెను/తానే సంతృప్తి చెందాలని సూచించారు. ఆస్తి పన్నులు, విద్యుత్/నీటి బకాయిలు మరియు ఏవైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఏదైనా ఉంటే విజయవంతమైన బిడ్డర్ నిర్ధారించి చెల్లించాల్సిన ఆస్తికి జతచేయబడుతుంది.
ఆసక్తిగల బిడ్డర్లు తమను తాము పోర్టల్‌తో నమోదు చేసుకోవాలి మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ముందుగానే పొందవలసి ఉంటుంది, ఇది వేలం సర్వీస్ ప్రొవైడర్) సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చిరునామా: ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, గుర్గావ్, హర్యానా-122003 నుండి ఇ-బిడ్డింగ్‌కు తప్పనిసరి. హెల్ప్ లైన్ నెం.7291981124,25,26 సపోర్ట్ ఇమెయిల్ ఐడి : **Support@bankeauctions.com** సంప్రదించాల్సిన వ్యక్తి : ధర్ని పి., ఇ మెయిల్ ఐడి : **dharani.p@c1india.com,** సంప్రదించాల్సిన నెం: 9948182222. కాబోయే బిడ్డర్లు వారి నుండి మాత్రమే ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చుని దయచేసి గమనించండి. ఉద్దేశించిన కొనుగోలుదారు/బిడ్‌దారు "గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్", బ్యాంక్-ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ఖాతాలో ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా బయానా (ఇఎమ్‌డి) మొత్తాన్ని సమర్పించాలి. ఖాతా నెంబరు-000651000460 మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్-ICIC0000006, 20, ఆర్.ఎన్. ముఖర్జీ రోడ్- కోల్‌కతా-700001 ఏదైనా జాతీయం చేయబడిన లేదా షెడ్యూల్ చేయబడిన బ్యాంకులో **30.08.2024**న లేదా అంతకు ముందు డ్రా చేయబడింది మరియు **https://www.bankeauctions.com** వద్ద తమ పేరు నమోదు చేయించుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు సర్వీస్ సర్వీస్ ప్రొవైడర్ నుండి ఇ వేలం శిక్షణ పొందండి. వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న తర్వాత, కొనుగోలుదారు/బిడ్‌దారు కింది పత్రాల కాపీలను అప్‌లోడ్ చేసి, ఇ మెయిల్ పంపి స్వీయ-ధృవీకరించిన హార్డు కాపీని పొందవలసి ఉంటుంది, **చిరునామా: 2వ అంతస్తు, ప్లాట్ నెం.16, డో.నెం.40-6 /2-16, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ఎదురు,** మొగల్రాజపురం, విజయవాడ, మొబైల్ నెం. +91 9567626050 ఇ-మెయిల్ **rahul.r1 @grihumhousing.com.** తదుపరి వివరాలు షరతులు మరియు నిబంధనల కొరకు దయచేసి **https://www.bankeauctions.com & www.grihumhousing.com** ఇ వేలంలో భాగం అయ్యేందుకు సందర్శించండి.
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద రుణగ్రహీత/సహ రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు)కు 15 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి.

తేది : 23.08.2024, ప్రదేశం : విజయవాడ **సం/- అధికృత అధికారి, గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా**

బెంగాల్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- 'అభయ' కేసు నీరుగార్చేందుకు యత్నించారంటూ ఆక్షేపణ
- 30 ఏళ్లలో ఇలాంటి కేసు చూడలేదన్న ధర్మాసనం
- విధులకు హాజరవ్వాలని వైద్యులకు వినతి
- సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

బెంగాల్ ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది కపిల్ సిబల్.. ప్రభుత్వ తీరును ఆక్షేపిస్తున్న సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కోల్‌కతాలో అభయ (అత్యాచారం, హత్యకు గురైన ట్రైనీ డాక్టర్) కేసును నీరుగార్చేందుకు ప్రయత్నించారంటూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణ విషయంలో నిబంధనలు పాటించలేదని, ఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో అత్యాచారం, హత్యకు గురైన అభయ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ కేసును విచారణను సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం గురువారం కూడా కొనసాగించింది. ఘటన జరిగిన చాలాసేపు తరువాత కేసు నంబరు నమోదు చేసినట్లు తెలుస్తోందని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో సిబిఐ, పశ్చిమ బెంగాల్ పోలీసుల నివేదికల మధ్య ఎందుకు వ్యత్యాసం ఉందని ప్రశ్నించింది. కేసు డైరీ హార్డ్ కాపీ సమర్పించాలని పోలీసులను ధర్మాసనం కోరింది. ఈ కేసులో పోలీసులు పనితీరు సక్రమంగా లేదని, చట్ట ప్రకారం వ్యవహరించలేదని, వారి చర్యలు అనుమానాస్పదంగా ఉన్నాయని సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. వైద్యుల అధిక పని గంటలపై సిజెఐ ఆందోళన చేశారు. 30 ఏళ్లలో ఇలాంటి కేసు చూడలేదని మరో న్యాయమూర్తి జస్టిస్ పార్దివాలా పేర్కొన్నారు. ట్రైనీ డాక్టర్ మృతదేహానికి ఎప్పుడు పోస్టుమార్టం చేశారని, కచ్చితమైన సమయం చెప్పాలని ప్రశ్నించారు. శాంతియుత నిరసనలను విఘాతం కలిగించొద్దని, ఆర్‌జి కర్ ఘటనకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ధర్మాసనం స్పష్టం చేసింది. నిరసన తెలిపిన వైద్యులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఈ పరిస్థితిని రాజకీయం చేయొద్దని, చట్టం తన పని తాను చేసుకుంటోందని స్పష్టం చేసింది. వైద్యుల సంక్షేమం, భద్రతపై తాము ఆందోళన చెందుతున్నామని ధర్మాసనం పేర్కొంది.

క్రైం సీన్‌ను మార్చేశారు : సిబిఐ రిపోర్టు

అభయ అత్యాచారం, హత్య కేసును కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని సిబిఐ తన రిపోర్టులో పేర్కొంది. తల్లిదండ్రులను సైతం తప్పుదారి పట్టించారని తెలిపింది. శవ దహనం తరువాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సిబిఐ పేర్కొంది. ఘటనా స్థలంలో ఆధారాలను ధ్వంసం చేశారని వెల్లడించింది. కలకత్తా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై సిబిఐ స్టేటస్ రిపోర్టును కోర్టుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అందించారు. స్థానిక పోలీసుల నుంచి సేకరించిన సమాచారంతో పాటు సిబిఐ సేకరించిన ఆధారాలను కోర్టుకు అందించినట్లు తెలిపారు. మృతదేహానికి అంత్యక్రియలు జరిగిన తరువాత రాత్రి 11:45 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సొలిసిటర్ జనరల్ తెలిపారు. ఆసుపత్రి వైద్యుల నివేదిక ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదుచేయలేదని, బాధితురాలి తండ్రి అభ్యర్థన మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలిపారు. సీనియర్ డాక్టర్లు, సహచరులు ఒత్తిడి చేయడంతోనే వీడియోగ్రఫీ చేశారన్నారు. అంటే అక్కడ కవర్-అప్ ఏదో జరుగుతుందని వారు భావించారని సొలిసిటర్ జనరల్ వెల్లడించారు. ఘటన జరిగిన ఐదో రోజు దర్యాప్తు సిబిఐ చేతికి వచ్చిందని కోర్టుకు సొలిసిటర్ జనరల్ తెలిపారు. అప్పటికే చాలా వరకు మార్చేశారని, అందులో క్రైం సీన్ కూడా ఉందని చెప్పారు.

సిబిఐ అందజేసిన సీల్డ్ కవర్ స్టేటస్ రిపోర్టును ధర్మాసనం పరిశీలించింది. ముందుగా అసహజ మరణంగా ఉదయం 10:10 గంటలకు కేసు నమోదు చేశారని, తరువాత కేసు నంబరు నమోదు చేసినట్లు తెలుస్తోందని ధర్మాసనం పేర్కొంది. కేసు నమోదు చేయడానికి ముందే పోస్ట్‌మార్టం నిర్వహించడం ఆశ్చర్యంగా ఉందని, పోస్టుమార్టం జరిగిన 18 గంటల తరువాత క్రైం సీన్ సీల్ చేశారని, ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. అలాగే క్రైం సీన్ భద్రపరచడం, జప్తు చేయడం రాత్రి పూట ఎందుకు జరిగాయని ప్రశ్నించారు. ఈ కేసులో ఎస్‌పి తీరు చాలా అనుమానాస్పదంగా ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ కేసును తొలుత రికార్డుల్లో రాసిన పోలీసు అధికారి తదుపరి విచారణకు ధర్మాసనం ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. శవ పంచనామా ఎప్పుడు చేశారని సుప్రీంకోర్టు ప్రశ్నించగా, సాయంత్రం 4.20 గంటల తరువాత జరిగిందని కలకత్తా పోలీసుల తరుపున వాదిస్తున్న కపిల్ సిబల్ తెలిపారు. సంఘటిత వైద్య రిపోర్టులు కూడా సమర్పించాలని సిబిఐని ధర్మాసనం ఆదేశించింది.

సిబిఐ, పోలీసుల నివేదికలకు వ్యత్యాసం ఎందుకు?

సిబిఐ సమర్పించిన నివేదిక, కలకత్తా పోలీసుల నివేదికకు ఎందుకు తేడా ఉందని సిబల్‌ను జస్టిస్ పార్దీవాలా ప్రశ్నించారు. హత్యకు ముందు అభయను వేధించారని, కేసును కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని సిబిఐ తరుపున సొలిసిటర్ జనరల్ తెలిపారు. అంత్యక్రియల అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు.

ఈ విషయంలో ఆసుపత్రి పాలకవర్గం ఉదాసీనంగా వ్యవహరించిందన్నారు. నేరం జరిగిన ప్రదేశాన్ని భద్రపర్చలేదని, ఈ ఘటనపై కుటుంబ సభ్యులకు ఆలస్యంగా సమాచారం అందించిందన్నారు. ఆత్మహత్య కాదని, హత్య అని కుటుంబ సభ్యులు చెప్పినా పట్టించుకోలేదన్నారు. ధర్మాసనం జోక్యం చేసుకుని సంఘటన స్థలాన్ని ఎందుకు భద్రపరచలేదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఎఫ్ఐఆర్ నమోదు ఎందుకు ఆలస్యం అయిందని, దర్యాప్తు నిబంధనలను ఎందుకు విస్మరించారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

విధులకు హాజరుకావాలని వైద్యులకు సిజెఐ విజ్ఞప్తి

ఆందోళన చేస్తున్న వైద్యులు విధులకు హాజరుకావాలని మరోసారి సిజెఐ కోరారు. డ్యూటీ చేస్తూనే ఆందోళన చేస్తున్నామని వైద్యుల సంఘాలు తెలిపాయి. విధులకు హాజరైనప్పటికీ క్యాజువల్ లీవ్ కట్ చేసి వేధిస్తున్నారని ట్రైనీ డాక్టర్లు సుప్రీంకోర్టుకు వెల్లడించారు. మొదట విధులకు హాజరుకావాలని సిజెఐ సూచించారు. విధుల్లో చేరిన డాక్టర్లకు ఉద్యోగ రక్షణ కల్పించేందుకు కోర్టు హామీ ఇస్తుందని తెలిపారు. విధులకు రాకపోతే ఎవరు చికిత్స అందిస్తారని, ఒకవేళ డాక్టర్లు విధుల్లో చేరకుంటే, అప్పుడు ఎలా ప్రజా ఆరోగ్య వ్యవస్థ పనిచేస్తుందని చంద్రచూడ్ ప్రశ్నించారు. రెసిడెంట్ డాక్టర్లను కూడా నేషనల్ టాస్క్‌ఫోర్స్‌లో చేర్చాలని ట్రైనీ డాక్టర్లు కోరారు. రెసిడెంట్ డాక్టర్ల సమస్యలను నేషనల్ టాస్క్‌ఫోర్స్ కమిటీ వింటుందని సిజెఐ భరోసా ఇచ్చారు. కమిటీలో భాగస్వాములుగా ఉండడానికి, కమిటీ ఎదుట వాదన చెప్పడానికి తేడా ఉంటుందని న్యాయవాదులు వెల్లడించారు.

ఈ సందర్భంగా జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రభుత్వ ఆస్పత్రిలో తనకు జరిగిన ఓ అనుభవాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఫ్లోర్‌పై ఓసారి నిద్రపోయినట్లు ఆయన వెల్లడించారు. తమ బంధువు ఒకరిని ఆస్పత్రిలో చేర్పించినపుడు, ప్రభుత్వ ఆస్పత్రి నేలపై పడుకున్నట్లు సిజెఐ చంద్రచూడ్ తెలిపారు. డాక్టర్లు 36 గంటల పాటు నిర్విరామంగా పనిచేసిన సందర్భాలను ప్రత్యక్షంగా చూసినట్లు సిజెఐ తెలిపారు. తదుపరి విచారణను న్యాయస్థానం సెప్టెంబర్ 5కి వాయిదా వేసింది.

వైద్యుల భద్రతపై సుప్రీం కీలక ఆదేశాలు

వైద్యుల భద్రతను నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసులతో చర్చించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శిని ధర్మాసనం ఆదేశించింది. వారంలోగా సమావేశాన్ని నిర్వహించాలని, రెండు వారాల్లో రాష్ట్రాలు పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించింది.

నేషనల్ టాస్క్‌ఫోర్స్ కమిటీ ముందు వైద్యులు తమ భద్రతకు సంబంధించిన సలహాలు, సూచనలు ఇచ్చేలా ఒక పోర్టల్‌ను ఏర్పాటు చేయాలని మంత్రిత్వ శాఖకు సూచించింది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వైద్య సంస్థల వద్ద హింస, ఎలాంటి భయాందోళనలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపింది. ప్రైవేట్ ఆసుపత్రులు సొంతంగా రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యుల భద్రతను ఆసుపత్రుల యాజామాన్యాలు తీసుకోవాలని స్పష్టం చేసింది. మరోవైపు వైద్యుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ఓ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతపై ఓ మెకానిజాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. వైద్యులకు తగిన భద్రత కల్పించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల భద్రతపై తగిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

సమ్మె విరమించిన ఎయిమ్స్ వైద్యులు

కొల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారాన్ని నిరసిస్తూ గత 11 రోజులుగా విధులను బహిష్కరిస్తున్న న్యూఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు గురువారం సమ్మె విరమించారు. సుప్రీంకోర్టు అభ్యర్థన మేరకు సమ్మెకు స్వస్తి చెప్పినట్లు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ తెలిపింది. 'సమ్మెను విరమించాల్సిందిగా సుప్రీంకోర్టు విజ్ఞప్తి చేసింది. ఆర్‌జీ కార్ ఆస్పత్రిలో జరిగిన ఘటనపై జోక్యం చేసుకుంటామని, వైద్యుల భద్రతకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చింది. కోర్టు నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నాము. దాని ఆదేశాలను పాటించాలని నిర్ణయించాం. రోగులకు వైద్యం చేయడానికే మేము అధిక ప్రాధాన్యత ఇస్తాము' అని డాక్టర్స్ అసోసియేషన్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తెలియజేసింది.

స్టీల్‌ప్లాంట్ అడ్మిన్ భవనం ఎదుట రహదారిపై ఆందోళన చేపట్టిన ఉక్కు కార్మికులు

స్టీల్‌ప్లాంట్ అడ్మిన్ భవనం ముట్టడి

- పూర్తి సామర్థ్యంతో కర్మాగారాన్ని నడపాలని నినదించిన కార్మికవర్గం
- పది గంటల పాటు రోడ్డుపై బైఠాయింపు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేస్తూ అడ్మిన్ భవనాన్ని కార్మికులు ముట్టడించారు. కేంద్ర ప్రభుత్వం, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన భారీ సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు. అడ్మిన్ బిల్డింగ్‌లోకి ఎవరూ వెళ్లకుండా అడ్డుకున్నారు. గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు రోడ్డుపై బైఠాయించి ఆందోళన కొనసాగించారు. స్టీల్‌ప్లాంట్ సమస్యలను పరిష్కరించాలని ప్లకార్డులు పట్టుకుని పెద్దఎత్తున నినదించారు. ఒక దశలో కార్మికులు అడ్మిన్ భవనం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది, ఉక్కు పోలీసులు నిలువరించారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఉక్కు కార్మికులనుద్దేశించి పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరామ్, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ మాట్లాడారు. 1287 రోజులుగా స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు అలుపెరగని పోరాటం చేస్తున్నా కేంద్రానికి పట్టకపోవడం దారుణమన్నారు. రూ.ఐదువేల కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన స్టీల్‌ప్లాంట్‌ను రూ. మూడు లక్షల కోట్ల విలువైన ఆస్తిగా మార్చిన కార్మికులు నేడు వేతనాల కోసం, తమ బతుకుల కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు స్టీల్‌ప్లాంట్ ఇప్పటి వరకూ డివిడెండ్లు, పన్నుల రూపంలో రూ.54 వేల కోట్ల వరకూ చెల్లించిందన్నారు. ప్రస్తుతం ప్లాంట్ కష్టకాలంలో ఉన్నందున మూడేళ్ల పాటు ట్యాక్స్ హాలీడే ప్రకటించాలని కోరారు. తన బాధ్యతల నుంచి ఉక్కు సిఎండి తక్షణమే తప్పుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి, ఆర్‌ఎస్ఎస్ మనుషులు ప్లాంట్‌లో ప్రవేశించి కార్మికుల మధ్య విభేదాలు సృష్టించేందుకు చూస్తున్నారని తెలిపారు. ప్లాంట్‌ను కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు యు.రామస్వామి, శ్రీనివాసరాజు, నీరుకొండ రామచంద్రరావు, బొడ్డు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈ విద్యా సంవత్సరంలో డిసెంబర్ 8న జరుగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్)కు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిఇఒ ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో సెప్టెంబర్ 6లోగా దరఖాస్తు చేయాలని తెలిపారు. నమోదు చేసే సమయంలో విద్యార్థి ఆధార్ కార్డులో ఉన్న విధంగానే విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 8వ తరగతి చదువుచూ, కుటుంబ సంవత్సర ఆదాయం రూ.3,50,000 లోపు ఉన్న విద్యార్థులు అందరూ ఈ పరీక్ష రాసేందుకు అర్హులని తెలిపారు.

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
రిజిస్టర్డు ఆఫీసు : టవర్-3, 5వ అంతస్తు, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (వెస్ట్), ముంబయి - 400 070. రీజినల్ ఆఫీసు : 4వ అంతస్తు, జానకి అవెన్యూ, నం. 1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నం.2, బేగంపేట్, హైదరాబాద్ - 500 016

సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) ఆర్డినెన్స్, 2002 (ఆర్డర్ 3 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసులు జారీచేసి, ఇందు దిగువ వివరించినట్లుగా రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా వాస్తవ చెల్లింపు తేదీ వరకు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో సదరు నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా సదరు రుణగ్రహీతలను కోరబడినది. సదరు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు పేర్కొన్న తేదీన సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు**. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, సదరు తేదీల నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో దానిపై సూచించిన మొత్తాలను, నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)కు చెల్లించుటకులోబడి ఉంటుంది.

రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు, సెక్యూరిటీస్, బకాయి మొత్తాలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయించేసిన మొత్తాలు మరియు స్వాధీనతా తేది వివరాలు ఇందు దిగువ ఇవ్వబడినవి :

2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేరు & చిరునామా మరియు రుణ మొత్తాలు :
మంగ దేవి రేవు (రుణగ్రహీత) రేవు శ్రీనివాస రావు (సహ-రుణగ్రహీత), డోర్ నం. 56-11-11, హైస్కూల్ రోడ్ పటమట, విజయవాడ-520010.
ఎల్ఎఎన్ నం. : ఎల్‌విజెజెఎస్‌టిహెచ్0000096296. **రుణ అగ్రిమెంట్ తేది** : 06.02.2023.
రుణ మొత్తాలు : రూ. 22,50,000/- (రూపాయలు ఇరువై రెండు లక్షల యాభై వేలు మాత్రమే) **డిమాండ్ నోటీసు తేది** : 10.06.2024
బకాయి మొత్తాలు : రూ. 23,37,061.48 పై.లు (రూపాయలు ఇరువై మూడు లక్షల ముప్పై ఏడు వేల అరవై ఒకటి మరియు నలభై ఎనిమిది పైసలు మాత్రమే) **స్వాధీనతా తేది : 19.08.2024**

సెక్యూర్డ్ అసెట్ వివరాలు : ప్రసాదంపాడు, విజయవాడ-521108, హనుమాన్ నగర్ వద్ద ఆర్ఎస్ నం.35/6డి, విస్తీర్ణం 15చ.గ.లు విడదీయలేని ల్యాండ్ భాగం (520+130+20=670చ.అ.లు) (ప్లింత్+ఉమ్మడి+కార్ పార్కింగ్)తో శ్రీసాయి దీపిక గ్రాండ్, రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.ఎస్4 గల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఉమ్మడి కారిడార్ & మెట్లు, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఒపెన్ టు స్కై.

ప్రదేశం : విజయవాడ
తేది : 23.08.2024
సం/- అధీకృత అధికారి,
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరుపున. (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

పాఠశాలల భద్రతపై బాంబే హైకోర్టు ఆందోళన



ముంబయి : పాఠశాలల భద్రతపై బాంబే హైకోర్టు గురువారం తీవ్రమైన ఆందోళనలు వ్యక్తం చేసింది. పాఠశాలలు సురక్షితంగా లేకుంటే.. విద్యాహక్కు చట్టానికే అర్థం లేదని వ్యాఖ్యానించిది. మహారాష్ట్ర థానె జిల్లాలోని బద్లాపూర్‌లో కిండర్‌గార్డెన్ పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారులపై స్వీపర్ గతవారం లైంగిక వేధింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ కేసులో దాఖలైన పిల్‌ను సుమోటోగా స్వీకరించిన జస్టిస్ మోహితే దెరె, జస్టిస్ పృథ్వీరాజ్ చవాన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం విచారణ చేపట్టింది. నాలుగేళ్ల బాలికలను కూడా వదిలిపెట్టడం లేదని, ఈ పరిస్థితి చాలా దిగ్భ్రాంతికరమని వ్యాఖ్యానించింది.

కేసు విచారణ సందర్భంగా బద్లాపూర్ పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బాలికలు పాఠశాల అధికారులపై ఫిర్యాదు చేసినప్పటికీ... స్టేట్‌మెంట్స్ రికార్డు చేయడంలో ఎందుకు ఆలస్యం జరిగిందని నిలదీసింది.

చిన్నారుల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, వేగవంతమైన విచారణ కోసం ఈ కేసును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కి అప్పగిస్తామని ప్రభుత్వం తరపున హాజరైన అడ్వకేట్ జనరల్ బిరేంద్ర సరాఫ్ పేర్కొన్నారు.

సిట్‌కి అప్పగించే ముందు స్థానిక పోలీసులు తీసుకున్న చర్యలపై అఫిడవిట్‌ను సమర్పించాల్సిందిగా మహారాష్ట్ర పభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 27కి వాయిదా వేసింది.

చిన్నారులపై దాడిని నిరసిస్తూ ఈ నెల 24న రాష్ట్రబంద్ చేపట్టాలని ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ (ఎంవిఎ) పిలుపునిచ్చింది. నిరసనకారులపై బుధవారం ఎఫ్ఐఆర్‌లు నమోదుచేయడమేమిటని శివసేన (యుబిటి) నేత సంజయ్ రౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఎస్ఐ సస్పెన్షన్

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

పోలీసు శాఖలో క్రమశిక్షణ, జవాబుదారీతనం చాలా ముఖ్యం అది లోపిస్తే కఠిన చర్యలు తప్పవని, విధినిర్వహణలో అలసత్వాన్ని, నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిన నేపథ్యంలో సస్పెన్షన్ వేటు తప్పదని ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అన్నారు. వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ ఇంచార్జ్‌గా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ షణ్ముఖం ఆదివారం రాత్రి గొడవలు కారణంగా రక్త గాయంతో స్టేషన్‌కి వచ్చిన వ్యక్తిని విచారించి తగు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రవర్తనను సహించేది లేదని ఎస్పీ అన్నారు. జిల్లా పోలీసులు నిర్లక్ష్య ధోరణికి చరమగీతం పాడాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏఎస్ఐ షణ్ముగం విధినిర్వహణలో బాధితుని నుండి ఫిర్యాదు స్వీకరించి విచారణ జరపకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించారని, మానవత్వాన్ని మరిచి తన విధులు నిర్వర్తించడంలో విఫలమయ్యారని అలాగే ఈ విషయాన్ని పై అధికారులకు తెలియకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సదరు ఏఎస్ఐని బుధవారం సస్పెండ్ చేస్తూ ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ
Chola Enter a better life
కార్పోరేట్ ఆఫీసు: చోళా క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి 55, 4, తిరు వికా ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, టి.ఎన్., ఇండియా,
బ్రాంచ్ చిరునామాలు: 9-11-5-ఏ, 1వ అంతస్తు, మొహమ్మద్ మొహిద్దీన్ ముస్తాజ్ మాన్షన్, అరండేల్‌పేట్, నరసరావుపేట, గుంటూరు (జిల్లా) -522601.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీత/ తాకట్టుదారునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిష్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూచే చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీ మరియు ఖర్చులతో దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్ఫోర్సింగ్‌చే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్కసబ్-సెక్షన్ (4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీపై కంపెనీ చర్యలను ప్రారంభించును. బ్యాంకుకు అందుబాటులోఉన్న ఏదేని ఇతర అవసరాలకు పక్షపాతం లేకుండా మీకు ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అనవసరం. కంపెనీకి అందుబాటులోన్న ఏదేని ఇతర రెమెడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అనవసరం.

క్ర. సం.	రుణగ్రహీత/ల & సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా రుణ ఖాతా నెం. ML01RAO00000026608 :-	రుణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1.	1) కోటేశ్వరరావు కొండబోయిన, 2) సాయి కొండబోయిన, ఇరువురి నివాసం: 1-19-157 బరంపేట్, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601, 3) శ్రీ గురుసాయి ఆయుర్వేద్ క్లినిక్, సి-4/ 58జి, పాత పోలీస్ స్టేషన్ రోడ్, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522601.	Rs. 20,10,000/-	12.08.2024 & 12.08.2024 నాటికి రూ.20,12,957/- దానిపై తదుపరి వడ్డీతో
	షెడ్యూలు 'బి (ఆస్తి యొక్క షెడ్యూలు)':గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట మునిసిపల్ ఏరియా, తూర్పు వైపున సత్తెనపల్లి రోడ్డు, కొల్లాఫార్మ్ (పౌల్ట్రీ ఫాం), బరంపేట, నరసరావుపేట మున్సిపల్ పాత వార్డు నెం.1, కొత్త వార్డు నెం.2, పాత సర్వే నెం.125 /సి, టి.ఎస్.నెం.1, బ్లాక్ నెం.1, పాత అసెస్‌మెంట్ నం.13615, ప్రస్తుత అసెస్‌మెంట్ నం.1024017070, పాత డోర్ నెం..1-19-156/1, ప్రస్తుత డోర్ నం.1-09-206 కలిగిన ఆస్తిమొత్తం భాగం. ఐటమ్ నెం. 1: 44.22 చదరపు గజాల స్థలం సరిహద్దు: సరిహద్దులు: ఉత్తరం: రామిశెట్టి సత్యవతి నుండి కోటే - వర రావు కొనుగోలుచేసిన ఆస్తి, తూర్పు: మునిసిపల్ బజార్, దక్షిణం: షేక్ సుభానీ ఆస్తి, పడమర: రోడ్డు. ఐటమ్ నెం.2: 22.11 చదరపు గజాల స్థలం సరిహద్దులు: సరిహద్దులు: ఉత్తరం: రామిశెట్టి సత్యవతి నుండి కొండబోయిన అంకారావు కొనుగోలు చేసిన ఆస్తి, తూర్పు: మున్సిపల్ బజార్, దక్షిణం: కొండేబోయిన కోటేశ్వరరావు ఆస్తి, పడమర: సత్తెనపల్లి మార్జిన్ రోడ్డు		

తేది:23-08-2024
ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఏయిర్‌పోర్ట్స్ ఎకనామిక్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ ఒక చట్టబద్ధ మండలి)
3వ అంతస్తు, ఉడాన్ భవన్, సఫ్దర్‌జంగ్ ఏయిర్‌పోర్ట్, న్యూఢిల్లీ-110003,
ఫోన్: 24695044-47, ఫ్యాక్స్: 24695048,
వెబ్‌సైట్: http://aera.gov.in

దరఖాస్తుల దాఖలుచేయుట కొరకు తేదీ పొడిగింపు

01.08.2024న ప్రచురించబడిన, వేకెన్సీ సర్క్యులర్ నం.ఎ-20014/ కన్సల్టెంట్స్/2023-24-ఎస్టాబ్లిష్ తేది 01.08.2024 మరియు ఎఇఆర్ఎ/ 10015/ఐటి-11/2020-21/ఐటి ప్రొఫెషనల్ తేది 01.08.2024ను పరిశీలించండి. ఇందుమూలంగా ప్రాపర్ చానల్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ కొరకు చివరి తేది **11.09.2024**న సా॥ **5:30**గం.ల వరకు పొడిగించబడినది.

డిప్యూటీ చీఫ్, ఎఇఆర్ఎ
CBC-03112/12/0008/2425

కొనలేం...తినలేం !

- దిగిరానంటున్న ఉల్లి ధరలు
- అర్ధ సెంచరీ దాటిన ధర
- తగ్గిన దిగుబడులు, సరఫరాలు
- సాగు విస్తీర్ణమూ పడిపోయింది
- నిల్వలు దాచిపెడుతున్న వ్యాపారులు

న్యూఢిల్లీ : కూరలో ఉల్లి ముక్కలు ఉంటే ఆ రుచే వేరు. చాలా మందికి ఉల్లి ఘాటు తగలనిదే ముద్ద గొంతు దిగదు. అయితే ప్రస్తుతం దాని ధర సామాన్యులకు అందనంత దూరంలో ఉంది. ఆ ధర చూసి ఉల్లిని కోయకుండానే కంటి నుండి నీరు వచ్చేస్తోంది. దేశంలోని అనేక మార్కెట్లలో కిలో ఉల్లిగడ్డ ధర నలభై ఐదు రూపాయలు పలుకుతోంది. గత సంవత్సరం ఇదే సమయంలో దాని ధర ముప్పై రూపాయల చిల్లరే. ఇవి వినియోగ వ్యవహారాల శాఖకు చెందిన ధరల నియంత్రణ విభాగం అందజేసిన లెక్కలు. కొన్ని చోట్ల ఉల్లి ధర అర్ధ సెంచరీ దాటేసింది. రాజధాని ఢిల్లీ సహా అనేక మెట్రో నగరాల్లో కిలో ఉల్లిగడ్డ ధర యాభై రూపాయలు దాటింది. గత నెల ధరతో పోలిస్తే ఇది పాతిక శాతం అదనం. శ్రావణమాసం ముగుస్తుండడంతో ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. శ్రావణ మాసంలో ఉత్తరాదికి చెందిన అనేక మంది హిందువులు ఉల్లిని తినరు. అనేక ఆహార సంబంధమైన ఆంక్షలను కూడా పాటిస్తారు. శ్రావణ మాసంలో మూడో వారం కొనసాగుతున్న నేపథ్యంలో తిరిగి ఉల్లికి డిమాండ్ పెరుగుతోంది.

ధరలు పెరుగుతాయన్న అంచనాతో...

మహారాష్ట్రలోని లాసల్‌గాన్ హోల్‌సేల్ మార్కెట్‌లో గత నెలతో పోలిస్తే ఇప్పుడు ఉల్లి ధర సగటున 30 శాతం పెరిగింది. ఇది దేశంలోనే అతి పెద్ద ఉల్లిగడ్డల వ్యాపార మార్కెట్. బుధవారం కిలో ఉల్లి ధర రూ.35 పలికింది. ధరలు మరింత పెరుగుతాయన్న అంచనాతో చాలా మంది వ్యాపారులు తమ వద్ద ఉన్న ఉల్లి నిల్వలను బయటికి తీయడం లేదు. అక్టోబర్, నవంబర్ నెలల్లో భారీ వర్షాలు కురుస్తాయని, అప్పుడు సరఫరాలకు అంతరాయం కలిగి ధరలు బాగా పెరుగుతాయని వ్యాపారుల అంచనా.

కేంద్ర నిర్ణయం పొరబాటే : మహారాష్ట్ర డిప్యూటీ సీఎం

ఉల్లి ఎగుమతులను నిషేధించాలని గత సంవత్సరం చివరలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ క్షమాపణ చెప్పారు. ఆ నిర్ణయం పొరబాటేనని అంగీకరించారు. పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఉల్లిని అధికంగా ఉత్పత్తి చేసే మహారాష్ట్రలో కేంద్రం నిర్ణయంపై రైతులు భగ్గుమన్నారు. పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. మార్చి వరకూ నిషేధాన్ని పొడిగించిన కేంద్రం, మే ప్రారంభంలో దానిని ఎత్తివేసింది. మహారాష్ట్రలో ఉల్లిని అధికంగా పండించే ప్రాంతాల్లో లోక్‌సభ ఎన్నికల పోలింగుకు ముందు వ్యూహాత్మకంగా నిషేధం తొలగించింది.

కారణాలు ఇవే

ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగకపోవడం, మార్కెట్ పరిణామాల కారణంగా దేశంలో ఉల్లిగడ్డల రిటైల్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే రబీ సీజన్‌లో పంట విస్తీర్ణం తగ్గడం కూడా ధరల పెరుగుదలకు కారణమైంది. రబీ ఉల్లి పంటను డిసెంబర్-జనవరిలో వేసి, మార్చి తర్వాత తీసుకుంటారు. దేశంలో ఉల్లి అవసరాలను రబీ పంటే 72-75 శాతం వరకూ తీరుస్తోంది. అయితే ఈ సంవత్సరం రబీ పంట సాగు చేసిన ప్రాంతాల్లో దిగుబడి గణనీయంగా పడిపోయింది. 2023లో 1.23 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో ఉల్లిని సాగు చేయగా ఈ ఏడాది 7.56 లక్షల హెక్టార్లలో మాత్రమే సాగైంది.

తగ్గిపోయిన దిగుబడులు

రబీ సీజన్‌లో 19.1 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతుందని కేంద్రం అంచనా వేసింది. ఇది దేశీయ అవసరాలకు సరిపోతుందని భావించింది. కానీ వాస్తవ దిగుబడి అంచనాల కంటే తగ్గింది. దీంతో సరఫరాలో కొరత ఏర్పడింది. ఈ సంవత్సరం ఖరీఫ్ పంట సాగు విస్తీర్ణం కూడా చాలా తక్కువగానే ఉంది. గత సంవత్సరం 2.85 లక్షల హెక్టార్లలో ఉల్లి పంట వేయగా ఈ ఏడాది 1.54 హెక్టార్లలో మాత్రమే సాగు చేశారు. దీంతో సరఫరాలు మరింత తగ్గిపోయాయి. అయితే ఇటీవల నాసిక్, ఇతర ప్రాంతాల్లో మంచి వర్షాలు పడడంతో ఖరీఫ్ సాగు పెరుగుతుందని భావిస్తున్నారు. ఏదేమైనా దేశంలో ఉల్లి కొరత ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

మార్కెట్‌కు చేరని రబీ పంట

ధరలు పెరుగుతాయన్న అంచనాతో రైతులు, వ్యాపారులు మాత్రం రబీ ఉల్లిని మార్కెట్‌లో విడుదల చేయడం లేదు. ఫలితంగా ధరలు ఆకాశం వైపు చూస్తున్నాయి. రాబోయే ఖరీఫ్ పంటపై అనిశ్చితి నెలకొనడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోంది. ఈ సంవత్సరం చివరి నాటికి కొత్త పంట మార్కెట్‌లోకి వస్తే ధరలు స్థిరంగా ఉంటాయని లాసల్‌గాన్ మార్కెట్‌లోని వ్యాపారులు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గవర్నర్‌పేట బ్రాంచి -01451, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ - 520002

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, గవర్నర్‌పేట బ్రాంచి, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ -520002, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : శ్రీ తనుభూది కనక వెంకట దుర్గాప్రసాద్ మరియు శ్రీమతి తనుభూది లలిత** గారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 29,04,208.36/- (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల నాలుగు వేల రెండు వందల ఎనిమిది రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 01-06-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది. 22-08-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట ఇఎబి బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 29,04,208.36/- (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల నాలుగు వేల రెండు వందల ఎనిమిది రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీ తనుభూది కనక వెంకట దుర్గాప్రసాద్ మరియు తనుభూది లలిత గార్ల పేరిట ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వన్‌టౌన్, కొత్తపేట, మున్సిపల్ వార్డు నెం. 4, రెవిన్యూ వార్డు నెం. 3, బ్లాక్ నెం. 4, ఎన్‌టిఎస్ నెం. 1243, అసెస్‌మెంట్ నెం. 2324 & 2325, కొత్త అసెస్‌మెంట్ నెం. 25039, 25010, డోర్ నెం. 9-41-13 వద్ద గల నివాస ఇల్లు. **హద్దులు : తూర్పు :** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** ఇతరుల ఆస్తి, **పడమర :** ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** యెన్నేటి వరహాలరావు గారి ఆస్తి

తేది : 22-08-2024
స్థలం : విజయవాడ
సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank **శాఖా కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఏదైతే
దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	శివ నక్కా/ నాయుడుపాటి సుధారాణి / LBVJW00005134116/ LBVJW00005161094	గుంటూరు జిల్లా, తెనాలి మున్సిపల్ టౌన్ సర్వే, వార్డు నం.11, బ్లాక్ నం.7, టి.ఎస్.నం.662/9, 662/5, 662/13, డో.నం.5-25-10 వద్ద. తూర్పు : మేకల సంపంగరావు ప్లాట్ 150 అ.లు., దక్షిణం : ఈదర కోటేశ్వరరావు ప్లాట్ 119.9 అ.లు., పడమర : ఏలవర్తి నాగేశ్వరరావు ప్లాట్ 76.10 అ.లు., మరలా దక్షిణం : ఏలవర్తి నాగేశ్వరరావు ప్లాట్ 103.6 .లు., మరలా పడమర : మున్సిపల్ మార్కెట్ 32.90 అ.లు., ఉత్తరం : ఈదర శంకరరావు మరియు ఇతరుల ప్లాట్ 101.10 1/2 అ.లు., మరలా పడమర: ఈదర శంకరరావు మరియు ఇతరుల ప్లాట్ 34.2 అ.లు., మరలా ఉత్తరం : తెనాలి కనకంబరం, మేకల నాగభూషణం మేకల సామ్రాజ్యం స్థలం 118.0 అ.లు. ఈ మొత్తం స్థలం 2322 చ.గ.లు., అవిభక్త స్థలం 57 చ.గ.లు. తో అన్నీ హక్కులు. షెడ్యూల్ బి డిలైట్ హోమ్స్, ఒకటవ అంతస్తు, ఫ్లాట్ నం.205 తో ప్లింత్ ఏరియా 847 చ.అ.లు. తో 154 చ.అ.లు. కామన్ ఏరియా మరియు 100 చ.అ.లు. కార్ పార్కింగ్, తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై/లాంఛనప్రాయ స్వాధీనం 19.08.2024	26.03.2024 Rs. 32,54,894.00/-	తెనాలి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 23 అగస్టు, 2024
ప్రదేశం : తెనాలి
అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, తరపున

'తమిళగ వెట్రి కజగం' కొత్త జెండా

- ఆవిష్కరించిన తమిళనటుడు విజయ్

చెన్నై: ప్రముఖ తమిళ కథానాయకుడు విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 'తమిళగ వెట్రి కజగం ' పేరుతో ఈ ఏడాది ఆయన కొత్త పార్టీని ఏర్పాటుచేశారు. తాజాగా ఆ పార్టీకి సంబంధించి జెండాను ఆవిష్కరించారు. చెన్నైలో తన పార్టీ కార్యాలయంలో విజయ్ ఈ జెండాను ఎగురవేశారు. ఎరుపు, పసుపు రంగుల్లో ఉన్న ఈ జెండాపై మధ్యలో వాగాయి పువ్వుకు రెండు ఏనుగులు అటూ, ఇటూ ఉన్నాయి. తమిళ సంప్రదాయం ప్రకారం ఈ పువ్వును విజయానికి గుర్తుగా అభివర్ణిస్తారు.

జెండాతో పాటు పార్టీ గీతాన్ని కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తల్లిదండ్రులతో పాటు మద్దతుదారులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి విజయ్ ప్రతిజ్ఞ చేశారు. "మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన అసంఖ్యాక సైనికులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. కులం, మతం, లింగం, ప్రాంతం పేరుతో జరుగుతున్న వివక్షను మేం తొలగిస్తాం. ప్రజలకు అవగాహన కల్పించి అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం" అని విజయ్ ప్రతినబూనారు. మరో రెండేండ్లలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు కీలకంగా మారాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయ్ రాజకీయ పార్టీని ప్రారంభించారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయబోనని ముందే స్పష్టం చేసిన ఆయన.. ఇతర పార్టీలకు కూడా మద్దతు ఇవ్వలేదు. 2026లో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బరిలోకి దిగుతామన్న విజయ్.. తాజాగా పార్టీ జెండా, ఎజెండాను ఆవిష్కరించారు. అయితే, వచ్చే ఎన్నికల్లో ఆయన ఒంటరిగా పోటీ చేస్తారా? లేదా పొత్తులకు ముందుకొస్తారా? అనేది ఇంకా స్పష్టత రాలేదు.

కవితకు అస్వస్థత

- ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు
- అనంతరం తీహార్ జైలుకు తరలింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టై తీహార్ జైల్ లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి అస్వస్థతకు గురువయ్యారు. గత కొన్ని రోజులుగా గైనిక్ సమస్య, వైరల్ జ్వరంతో ఆమె బాధపడుతున్నారు. ఈ సమస్యలకు తీహార్ జైలు డాక్టర్లు చికిత్స అందిస్తున్నా గురువారం ఈ సమస్యలు కంట్రోల్ కాకపోగా, తీవ్రం అయ్యాయి. దీంతో జైలు డాక్టర్లు ఆమెను ఢిల్లీ లోని ఏయిమ్స్ కు సిఫారసు చేశారు. ఇదే విషయాన్ని కవిత భర్త అనిల్‌కు జైలు అధికారులు తెలిపారు. అనంతరం ఉదయం 11 గంటల సమయంలో కవితను తీహార్ జైలు సిబ్బంది ఏయిమ్స్ తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. ఈ వైద్య పరీక్షల నేపథ్యంలో భర్త అనిల్ కూడా ఎయిమ్స్‌కు వెళ్లారు. ఈ వైద్య పరీక్షల అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు అమెను జైలు సిబ్బంది తిహార్ జైలుకు తరలించారు. కాగా.. గత నెలలోనూ ఆమె తీవ్ర అనారోగ్యానికి గురయ్యారనే సమాచారంతో మాజీ మంత్రి కెటిఆర్ హుటాహుటిన ఢిల్లీ వచ్చారు. రెండు రోజులు ఇక్కడే ఉండి ఆమె ఆరోగ్యం పై జైలు సిబ్బంది, వైద్యులతో పర్యావేక్షించారు. అప్పుడు ఆమె దాదాపు 10 కేజీ వరకు బరువు తగ్గారనే ప్రచారం జరిగింది.

సెప్టెంబరులో జనగణన ?

- 18 మాసాల తర్వాతనే డేటా సిద్ధం
- డేటా జాప్యంతో తీవ్ర సమస్యలు
- దారిద్ర్యం, అసమానతల అంచనాలపై ప్రభావం

న్యూఢిల్లీ : సుదీర్ఘకాలంగా అలస్యమవుతూ వచ్చిన జనగణన కార్యక్రమంలో సెప్టెంబరులో ప్రారంభం కానుందని సంబంధిత ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 2021లో ఈ జనాభా లెక్కల సేకరణ జరగాల్సి వుంది. వచ్చే నెల్లో ప్రారంభం కానున్న ఈ బృహత్తర ప్రక్రియ పూర్తి కావడానికి 18మాసాలు పడుతుంది. కోవిడ్ కారణంగా తొలుత వాయిదా పడింది. అయితే ఆ తర్వాత ఈ ప్రక్రియను చేపట్టకుండా మోడీ ప్రభుత్వం జాప్యం చేస్తూ వచ్చింది. దశాబ్దానికోసారి చేపట్టే ఈ జనగణన ఇలా జాప్యం జరగడం 150ఏళ్ల చరిత్రలో ఇదే మొదటిసారి.

జనాభా లెక్కలు చేపట్టడంలో జరుగుతున్న జాప్యంపై ఆర్థికవేత్తల నుండి తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. దీని వల్ల ఇతర గణాంక సర్వేల కచ్చితత్వంపై కూడా ప్రభావం పడుతోందని వారు పేర్కొన్నారు. ఆర్థిక ప్రామాణికాలు, ద్రవ్యోల్బణ రేట్లు, ఉపాధి గణాంకాలు వంటి కీలకమైన డేటాలు ఇందులో వున్నాయి. ప్రస్తుతం, 2011లో నిర్వహించిన జనాభా లెక్కల డేటా పైనే ఈ సర్వేలు, ప్రభుత్వ కార్యక్రమాలు చాలావరకు ఆధారపడుతున్నాయి.

ఈ జనగణన ఫలితాలు 2026 మార్చిలో వెలువడే అవకాశం వుంది. దీనిపై కేంద్ర హోం శాఖ, గణాంకాల మంత్రిత్వ శాఖలు టైమ్‌లైన్‌లను రూపొందించాయి. అయితే ఇంకా ప్రధాని కార్యాలయం అధికారికంగా అనుమతినివ్వాల్సి వుందని ఆ వర్గాలు తెలిపాయి.

జనగణన ఆలస్యమవడంతో కలిగే ప్రభావాలు

ఆధునిక జనాభా లెక్కల డేటా లేకపోవడంవల్ల మరో 15 కీలకమైన ఇతర డేటా సెట్‌లు కూడా ఆలస్యమయ్యాయి. వీటిల్లో ఆరోగ్యం, జనాభా, ఆర్థిక రంగాలకు సంబంధించినవి వున్నాయి. దీనికి తోడు నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఓ) చేపట్టే సర్వేల నాణ్యత కూడా దెబ్బతింటోంది. 2021లో మోడీ ప్రభుత్వం జనగణన నిర్వహించలేకపోవడంతో, ఆధునీకరించబడిన గణాంకాలు కొరవడిన కారణంగా దాదాపు 10కోట్ల మంది ప్రజలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) కు బయటనే వుండిపోయారు. తాజా జనగణన జరగకపోవడం వల్ల 80కోట్ల జనాభా దగ్గరే మనం ఆగిపోవడం దురదృష్టకరమని ఆర్థికవేత్త రితికా ఖెరా వ్యాఖ్యానించారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం పట్టణ ప్రాంతాల్లో 50శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 75శాతం జనాభాకు పిడిఎస్ వర్తిస్తుంది. ఆ లెక్క ప్రకారం అప్పుడు ఆ సంఖ్య 80కోట్లని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. ఈనాడు జనగణన చేపడితే దాదాపు పది కోట్ల మంద్రి ప్రజలు అదనంగా పిడిఎస్ లబ్ధిదారులుగా చేరతారని ఆమె పేర్కొన్నారు.

ఆహార భద్రతే కాకుండా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) కూడా ఈ డేటా కొరత వల్ల తీవ్రంగా ప్రభావితమవుతోంది. రాష్ట్రంలో కుటుంబాలు, కార్మికుల సంఖ్య ఆధారంగా ప్రతి రాష్ట్రానికి నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించాల్సి వుంటుంది.

అలాగే ఎస్‌సి, ఎస్‌టి వర్గాల అభివృద్ధి కోసం ఉద్దేశించిన వివిధ పథకాలకు నిధులు కేటాయించడంలో, వృద్ధాప్యపు పెన్షన్లు ఇవ్వడం, పేదలకు గృహ నిర్మాణంలో కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులు పడుతున్నాయి. వీటన్నింటికీ ఆధునీకరించిన డేటా లేకపోవడమే ప్రధాన కారణంగా వుంది. సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులెవరూ దూరం కాకుండా వుండేందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వంత డేటా సెట్ కోసం నిధులను ఖర్చు పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

భారత్ వంటి దేశంలో జనాభా లెక్కలు చాలా కీలకం. దీనివల్ల జనాభా పరంగా వచ్చే మార్పులను అర్థం చేసుకోవడానికి అవకాశం వుంటుంది. లింగ నిష్పత్తి, వలసలు, కుటుంబాల ఆర్థిక స్థాయి, మేరకు పట్టణీకరణ జరిగింది, వంటి విషయాలను అంచనా వేయడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుందని మద్రాస్ డెవలప్‌మెంట్ స్టడీస్ ఇనిస్టిట్యూట్ కి చెందిన ప్రొఫెసర్ ఎం.విజయభాస్కర్ వ్యాఖ్యానించారు. దారిద్ర్యం, అసమానతలను అంచనా వేయడానికి ఏ నమూనా సర్వే చేపట్టాలన్నా కూడా ఈ జనాభా లెక్కల డేటానే కీలకమైన ప్రాతిపదికగా వుంటుందని అన్నారు.

కెనడాలో రైల్వే ఉద్యోగుల సమ్మె

ఒట్టావా : కెనడాలో గురువారం నుంచి రైల్వే ఉద్యోగుల సమ్మె ప్రారంభమయింది. కెనడా నేషనల్, ది కెనడా పసిఫిక్ కన్సాస్ సిటీ సదరన్ అనే రెండు సంస్థలకు చెందిన 9,000 మంది ఉద్యోగులు గురువారం నుంచి సమ్మెకు దిగారు. దీంతో కెనడా రైల్వేతో పాటు ఉత్తర అమెరికా ఆర్థికవ్యవస్థ పై ప్రతికూల ప్రభావం పడనుంది. అమెరికా-కెనడా మధ్య రైల్ మార్గంలో ఎగుమతి అయ్యే సరకుల్లో మూడోవంతు ఈ సంస్థలే తరలిస్తాయి. ఫలితంగా అమెరికాలోని వ్యవసాయ, ఆటోమొబైల్, గృహనిర్మాణ, ఇంధన పరిశ్రమలకు అవసరమైన ముడిసరకు సరఫరా చేయడంలో తీవ్ర అవరోధాలు ఏర్పడనున్నాయి. ఈ సమ్మెను ఆపేందుకు ఇప్పటికే కెనడా కార్మిక శాఖ మంత్రి, ఆ సంఘాలు, సంస్థల యాజమాన్యాలతో చర్చలు జరుపుతున్నారు.

అమెరికా-కెనడా పరస్పరం ఒకదానిపై మరొకటి ఆధారపడటంతో ఈ సమ్మె ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇంజిన్లు, ట్రాన్స్‌మిషన్లు, ఇతర పరికరాల సరఫరా తగ్గితే అమెరికాలోని ఆటోమొబైల్ పరిశ్రమలు కూడా తాత్కాలికంగా మూతపడే అవకాశం ఉంది. ముఖ్యంగా అమెరికా రైతులు ఎరువుల కొరతను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక కెనడా సరిహద్దుల్లో నిర్వహించే వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు క్లోరిన్ సరఫరా కూడా నిలిచిపోనుంది. రోడ్డు మార్గంలో ఈ సరకును రవాణ చేయడానికి తగినన్ని ట్రక్కులు అందుబాటులో లేవు.

అండర్సన్ ఎకనామిక్ గ్రూప్ అంచనాల ప్రకారం మూడు రోజుల్లో 300 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అంచనా వేసింది. అదే వారంపాటు ఈ ఆందోళన కొనసాగితే బిలియన్ డాలర్లు ఆర్థికనష్టం వాటిల్లనుంది. ఈ సంస్థలు సమ్మెలోకి వెళ్లనున్న నేపథ్యంలో గత వారం నుంచే ప్రమాదకరమైన కెమికల్స్ సరఫరా ఆర్డర్లను తీసుకోవడం మానేసినట్లు తెలుస్తోంది.

కెనడా నేషనల్(సిఎన్), ది కెనడా పసిఫిక్ కన్సాస్ సిటీ సదరన్ (సిపికెసి) సంస్థలు ఏకకాలంలో సమ్మెకు దిగడం ఇదే తొలిసారి. 2022లో సిపికెసి సంస్థ 60 గంటలు మూతపడింది. ఇక 2019లో సిఎన్‌సంస్థ దాదాపు తొమ్మిది రోజులపాటు సమ్మె కారణంగా పని చేయలేదు.

రైతు సమస్యల పరిష్కారానికి కమిటీ : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : హర్యానా- ఢిల్లీ సరిహద్దు శంభూ వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను వారం రోజుల్లోగా తొలగించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలుచేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు రైతుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు బహుళ కమిటీని ఏర్పాటుచేయనున్నట్లు తెలిపింది. రైతులు ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలను ఆ కమిటీకి తెలపాలని పంజాబ్, హర్యానా ప్రభుత్వాలను కోరింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయాలను వెల్లడించింది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు నిరసన తెలుపుతున్న రైతులతో ఈ నెల 12న సమావేశం నిర్వహించామని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకు తెలియజేసింది. జాతీయరహదారిపై ఏర్పాటుచేసిన బారికేడ్లను పాక్షికంగా తొలగించేందుకు అంగీకరించినట్లు వివరించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైతు ఉద్యమం సందర్భంగా 'చలో ఢిల్లీ'ని అడ్డుకునేందుకు రాష్ట్రప్రభుత్వం బారికేడ్లను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. అయితే వాటిని వారంలోగా తొలగించాలని ఇటీవల పంజాబ్-హర్యానా హైకోర్టు ఆదేశించింది.

కలిసి పనిచేసేందుకు సిద్ధం !

- పుతిన్‌తో భేటీలో చైనా ప్రధాని లీ కియాంగ్ వెల్లడి

మాస్కో : చైనా, రష్యాల మధ్య గల సమగ్ర వ్యూహాత్మక సమన్వయ భాగస్వామ్యాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు గానూ అన్ని రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకై రష్యాతో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధంగా వుందని చైనా ప్రధాని లీ కియాంగ్ చెప్పారు. చైనా, రష్యా ప్రభుత్వాధినేతల మధ్య జరుగుతున్న 29వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ బుధవారం లీ ఈ వ్యాఖ్యలు చేశారు. 1996లో ఏర్పాటు చేసినప్పటి నుండి ప్రతి ఏటా ఈ రెగ్యులర్ సమావేశాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఇరు దేశాల ప్రభుత్వాధినేతల మధ్య కుదిరిన ఏకాభిప్రాయాలను అమలు చేసేందుకు ఇదొక ముఖ్యమైన యంత్రాంగం. అలాగే ద్వైపాక్షిక సహకారానికి, ప్రజల మధ్య పరస్పర మార్పిడులను పెంపొందించడానికి కూడా ఇది కీలకమైనది.

రెగ్యులర్ సమావేశం అనంతరం క్రెమ్లిన్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో లీ భేటీ అయ్యారు. తనకు, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు మధ్య కుదిరిన కీలకమైన ఏకాభిప్రాయాల అమలు ఇప్పుడు మంచి ఫలితాలను అందిస్తోందని పుతిన్ పేర్కొన్నారు. చైనా, రష్యాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75ఏళ్లు పూర్తయిన ఈ చారిత్రక తరుణంలో ద్వైపాక్షిక సంబంధాలు, సహకారం మరింత బలోపేతం చేసుకోవడానికి కొత్త బ్లూ ప్రింట్‌ను రూపొందించినట్లు లీ చెప్పారు. ఈ ఏడాదిలో రెండుసార్లు రెండు దేశాల అధినేతలు సమావేశమై దీనిపై చర్చించారని తెలిపారు. గతేడాది ఇరు దేశాల మధ్య వాణిజ్యం 2400కోట్ల డాలర్లకు పైగా జరిగింది. దశాబ్ద కాలం క్రితం నమోదైన వాణిజ్యంతో పోలిస్తే 2.7రెట్లు పెరిగింది. ఇరు దేశాల పరస్పర ప్రయోజనాలకు, సహకారానికి ఇదొక మంచి సంకేతంగా వుంది. తాజాగా పుతిన్‌తో జరిగిన సమావేశంలో కలిసి పనిచేసేందుకు చైనా సంసిద్ధతను తెలియచేసినట్లు లీ చెప్పారు.

ఈ మేరకు బుధవారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. వాణిజ్య అవకాశాలను మరింతగా వినియోగించుకునేందుకు, అభివృద్ధి చెందడానికి కొత్త అవకాశాలను సృష్టించుకోవడానికి, ఇ కామర్స్ అభివృద్ధికి సంయుక్తంగా చర్యలు తీసుకోవడానికి రెండు పక్షాల మధ్య అంగీకారం కుదిరిందని ఆ ప్రకటన పేర్కొంది. సాంస్కృతిక, పార్యటక, విద్యా, యువజన రంగాల్లో సహకారాన్ని మరింత పెంచుకోవాలని కూడా ఇరువురు నేతలు భావించారు.

పాఠశాలల విలీనానికి వ్యతిరేకం : సిపిఎం

న్యూఢిల్లీ : ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (డిఎంసి)కు చెందిన 60 పాఠశాలలను 30 పాఠశాలలుగా విలీనం చేయాలనే నిర్ణయాన్ని సిపిఎ ఢిల్లీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆమ్ ఆద్మీ పార్టీ నేతృత్వంలోని డిఎంసి యొక్క ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం యొక్క మాటలు, చర్యల మధ్య వ్యత్యాసం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించింది. పాఠశాలలను విలీనం చేయాలని నిర్ణయం పాఠశాల విద్యను ప్రైవేట్‌కు అప్పగించాలనే ప్రజా వ్యతిరేక నిర్ణయంగా విమర్శించింది. గత 10 సంవత్సరాల్లో ఢిల్లీలో జనాభా విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం అనేక పాఠశాలలను తెరవవలసి ఉంది, కానీ దీనికి విరుద్ధంగా, సరైన మౌలిక సదుపాయాలు (గదులు, బెంచీలు, డెస్కులు మొదలైనవి) లేకపోయినా విలీనానికి సిద్ధ పడుతుందని విమర్శించింది. ఇది నేరుగా విద్య నాణ్యతపై ప్రభావం చూపిస్తుందని తెలిపింది. డిఎంసి ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థి-ఉపాధ్యాయుల నిష్పత్తి 37 నుండి 42 మధ్య ఉంది, ఇది విద్యా హక్కు కింద తప్పనిసరి అయిన 1: 30 కంటే చాలా ఎక్కువని తెలిపింది. తాజా నిర్ణయం ఈ నిష్పత్తిని మరింత పెంచుతుందని తెలిపింది. డిఎంసి పాఠశాలల్లో పేద, శ్రామిక వర్గాల పిల్లలు ఎక్కువగా చదువుతున్నారని, ఈ నిర్ణయం ఈ వర్గాల పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, మౌలిక సదుపాయాలు లేకపోవడం, తక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు వంటి అంశాలు డ్రాప్ అవుట్‌లను పెంచుతాయని సిపిఎం తెలిపింది.

శ్రీనగర్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చేందుకు రాష్ట్ర హోదా లాక్కున్నారు

- శ్రీనగర్‌లో రాహుల్ వ్యాఖ్యలు

శ్రీనగర్ : కేంద్రపాలిత ప్రాంతాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర హోదాను లాక్కున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. 2019లో కేంద్రం తీసుకున్న చర్యను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ చరిత్రలోనే తొలిసారి ఇలా జరగడమని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నేతలతో, నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాలతో సమావేశాలు జరిపేందుకు బుధవారం ఇక్కడకు రాహుల్ వచ్చారు. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ సీట్ల సద్దుబాటు ఒప్పందాలు ఖరారు చేసుకునేందుకు గానూ రెండు పార్టీలు ఈ సమావేశాలు జరుపుతున్నాయి. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో రాహుల్ మాట్లాడారు. జమ్మూ కాశ్మీర్ ప్రజల ప్రాతినిధ్యమనేది చాలా కీలకమని వ్యాఖ్యానించారు. ఇది మనకు, దేశానికి కూడా చాలా ముఖ్యమన్నారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశ చరిత్రలో అనేక కేంద్రపాలిత ప్రాంతాలు రాష్ట్రాలుగా మారాయి. కానీ వున్న రాష్ట్ర హోదాను లాక్కుని కొత్తగా కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడమనేది ఇదొక్కటేనని గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, రాహుల్ గాంధీకి జమ్మూ కాశ్మీర్‌తో రక్త బంధం వుందని ప్రస్తావించారు. దేశాన్ని, పౌరుల సంస్కృతిని, హక్కులను కాపాడాలంటే వారి ఓట్లు చాలా ముఖ్యమని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీకి నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ అంగీకారం

జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌లు సూత్రప్రాయంగా నిర్ణయించాయి. ఈ దిశగా నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి ఏర్పాటుపై ఇరు పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయని సంకేతాలు వస్తున్నాయి. ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఖరారు, భావసారూప్యత కలిగిన పార్టీలను కలుపుకుని వెళ్లడం వంటి అంశాలపైనా కసరత్తు సాగుతున్నది. ఇక జమ్మూ కాశ్మీర్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో జోష్ నెలకొంది. జమ్మూకాశ్మీర్ మాజీ మంత్రి, డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ (డీపీఏపీ) నేత తాజ్ మొహియుద్దీన్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. తాను గత 45 ఏండ్లుగా కాంగ్రెస్‌లో ఉన్నానని, కానీ కొన్ని కారణాల వల్ల బయటకు వెళ్లినా ఇప్పుడు తిరిగి పార్టీలోకి వస్తున్నానని ఆయన వెల్లడించారు.

గులాం నబీ ఆజాద్‌తో తనకు ఎలాంటి శత్రుత్వం లేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీగా తాము విజయం సాధించలేమని కుండబద్దలు కొట్టారు. ఆజాద్ సాబ్‌ను కూడా తిరిగి సొంతగూటికి (కాంగ్రెస్) తీసుకొస్తానని తెలిపారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని పార్టీ తనను ఎంతగానో గౌరవించిందని తాజ్ మొహియుద్దీన్ పేర్కొన్నారు. కాగా, జమ్మూకాశ్మీర్‌లో సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న, హర్యానాలో అక్టోబర్ 1న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని, రెండు రాష్ట్రాల్లో అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఈసీ వెల్లడించిన సంగతి తెలిసిందే. జమ్మూకాశ్మీర్‌లో మొదటి దశలో 24 సీట్లకు, రెండో దశలో 26 సీట్లకు, మూడో దశలో 40 సీట్లకు ఎన్నికలు జరుగుతాయి. ఇక్కడ చివరిసారిగా 2014 నవంబర్-డిసెంబర్‌లో ఐదు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.

షేక్ హసీనా దౌత్య పాస్‌పోర్టు రద్దు

ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆ దేశంలో తాత్కాలిక ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఆమె దౌత్య పాస్‌పోర్టును రద్దు చేసింది. హసీనా హయాంలో ఎంపిలకు జారీ చేసిన ఈ దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. షేక్‌హసీనా ఈ నెల 5 నుంచి ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్ సారథిగా నియమితులయ్యారు. ఈ ప్రభుత్వమే పాస్‌పోర్టులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ పాస్‌పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది. తాజా నిర్ణయంతో హసీనా దౌత్యపరంగా ఉన్న అన్ని వెసులుబాట్లు లేకుండాపోతాయి. ఇదిలాఉంటే.. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. బంగ్లాలో చోటుచేసుకున్న హింసాకాండకు సంబంధించి హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ విషయంలో విచారణ జరిపేందుకు హసీనాను తమ దేశానికి అప్పగించాలని తాజాగా బీఎన్‌పీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ డిమాండు చేశారు. "మన పొరుగుదేశం ఆమెకు ఆశ్రయం కల్పించడం విచారకరం. అక్కడినుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు.

యుద్ధం పరిష్కారం కాదు

- ఉక్రెయిన్ పర్యటన వేళ ప్రధాని మోడీ వ్యాఖ్యలు
- పోలెండ్‌తో సంయుక్త ప్రకటనలోనూ ప్రస్తావన

పోలెండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో నరేంద్రమోడీ

వార్సా : ఏ సమస్యకూ యుద్ధం పరిష్కారం కాదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. దేశాల మధ్య తలెత్తుతున్న వివాదాలు, ఘర్షణలను పరిష్కరించాలంటే చర్చలు, సంప్రదింపులు, దౌత్య మార్గాలనే ఆశ్రయించాల్సిన అవసరం వుందని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధం, పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య సైనిక ఉద్రిక్తతలు ఇవన్నీ ప్రతి ఒక్కరికీ తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా వున్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే ఏ సమస్యకైనా పరిష్కారమనేది కదన రంగంలో వుండదని అన్నారు. చర్చలు, దౌత్య మార్గాలకే మనం మద్దతివ్వాలని అన్నారు. పోలెండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో కలిసి చేసిన సంయుక్త ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. కీవ్‌లో శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో మోడీ భేటీ కానున్న నేపథ్యంలో ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

పోలెండ్‌కు కృతజ్ఞతలు

2022 ఫిబ్రవరిలో యుద్ధం చెలరేగిన తర్వాత ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులను స్వదేశానికి తరలించడంలో సాయపడినందుకు మోడీ పోలెండ్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. సంయుక్త ప్రకటనలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. పోలెండ్‌తో వాణిజ్య, వ్యూహాత్మక సంబంధాలను పెంచుకుంటామని పేర్కొన్నారు. మన సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్టుల్లో పోలిష్ సంస్థల భాగస్వామ్యం వుండాలని కోరారు.

దేశానికి బిజెపి ముప్పు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న రేవంత్

దేశానికి బిజెపి పెను ముప్పుగా మారిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ప్రమాదం నుంచి దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని చెప్పారు. దేశాన్ని దోచుకుంటున్న బిజెపిని కెసిఆర్ ఎందుకు ప్రశ్నించడం లేదనీ, ఈ దోపిడీపై ట్విట్టర్ టిల్లు కెటిఆర్ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. సెబీ చైర్మన్ రాజీనామా చేయాలనీ, అదానీ వ్యవహారంపై జెపిసి వేయాలని డిమాండ్ చేస్తూ ఎఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం హైదరాబాద్ ఇడి కార్యాలయం వద్ద పిసిసి నాయకులు నిరసన తెలిపారు. తొలుత గన్‌పార్క్ నుంచి ఇడి కార్యాలయానికి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అదానీ వ్యవహారంపై విచారణ జరిపించాలంటూ పిసిసి అధ్యక్షులు, సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, జాతీయ నేత సల్మాన్ ఖుర్షీద్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ తదితరులు ఇడి ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. అదానీకి లబ్ధి చేకూర్చేందుకు అడ్డదారులు తొక్కిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) చైర్మన్ మహాకుంభకోణంలో ఇరుక్కున్నారని చెప్పారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు బిజెపి సర్కారు ఎందుకు జంకుతుందని ప్రశ్నించారు. ఆ కుంభకోణంపై సమాధానం చెప్పకుండా లోక్‌సభ నుంచి మోడీ పారిపోయారని ఎద్దేవా చేశారు. తక్షణమే సెబీ చైర్ పర్సన్ రాజీనామా చేయాలనీ, లేదంటే కేంద్ర ప్రభుత్వమే ఆమెను తొలగించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు 16 మంది ప్రధానులు చేసిన అప్పు రూ.55 వేల కోట్లు అయితే, పదేండ్లలో ప్రధాని మోడీ చేసిన అప్పు రూ. లక్షా 15వేల కోట్లు అని గుర్తు చేశారు. 16 మంది ప్రధానులు చేసిన అప్పు కంటే మోడీ రెండింతలు ఎక్కువగా అప్పులు చేశారని ఆరోపించారు.

మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించాలి

- దీనిపై అన్ని ప్రభుత్వాలు, పార్టీలు, పౌరులు మేధోమథనం చేయాలి
- 'బద్లాపూర్ ఘటన'పై రాహుల్ గాంధీ

ముంబయి : మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో చోటు చేసుకున్న ఘటనపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు ఒక సమాజంగా మనం ఎటు వెళ్తున్నామో ఆలోచించేలా చేస్తున్నాయన్నారు. మహిళలకు ఒక భద్రత వాతావారణాన్ని కల్పింటం కోసం ఏ చర్యలు తీసుకోవాలన్నదానిపై అన్ని ప్రభుత్వాలు, పార్టీలు మేధోమథనం చేయాల్సినవసరం ఉన్నదన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "పశ్చిమబెంగాల్, యూపీ, బీహార్‌ల తర్వాత, మహారాష్ట్రలో బాలికలపై నేరాలు.. ఒక సమాజంగా మనం ఎటువైపు వెళ్తున్నామని ఆలోచింప చేసేలా ఉన్నాయి. బద్లాపూర్‌లో అమాయకపు బాలికలపై నేరం జరిగిన తర్వాత, ప్రజలు వీధుల్లోకి వచ్చి న్యాయం కోసం డిమాండ్ చేసే వరకూ అటువైపు ఒక్క అడుగూ పడలేదు. ఇప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయటానికి కూడా మనం ఆందోళన చేయాలా? కనీసం పోలీసు స్టేషన్‌కు వెళ్లటం కూడా బాధితులకు ఎందుకు కష్టమవుతున్నది" అని రాహుల్ ప్రశ్నించారు. న్యాయం కల్పించటానికి బదులు నేరాన్ని కప్పిపుచ్చే ప్రయత్నాలే ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో మహిళలు, బలహీన వర్గాలకు చెందినవారే ఎక్కువ బాధితులుగా ఉన్నారని పేర్కొన్నారు. "ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవటం బాధితులను నిరుత్సాహపర్చటమేగాక, నేరస్తులను ప్రోత్సహిస్తుంది. న్యాయం పొందటం ప్రతి పౌరుడి హక్కు" అని ఆయన వివరించారు.

బద్లాపూర్ ఘటన మహారాష్ట్రను తీవ్రంగా కుదిపేస్తున్నది. ఈ ఏడాదే ఎన్నికలు జరగనున్న ఆ రాష్ట్రంలో ఈ ఘటన రాజకీయంగానూ తీవ్ర చర్చకు దారి తీస్తున్నది. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి ఇది తీవ్ర ఇబ్బందికరంగా మారింది. కాగా, ఈ ఘటనపై కాంగ్రెస్, ఎన్సీపీ(శరద్‌పవార్), శివసేన(యూబీటీ)ల మహావికాస్ అఘాడీ(ఎంవీఏ) కూటమి 24న బంద్‌కు పిలుపునిచ్చింది.

మీకోసం

ఎండు కొబ్బరి సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్లు చల్లి కాసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి.

జీవన సౌరభం

లక్ష్యం అవకాశం కాదు.. ఎదురు చూడాల్సింది కాదు.. ఎన్నుకోవాల్సింది.

వానా వానా వల్లప్ప

వానా వానా వల్లప్ప
వానల్లో ఆడుదాం రావప్ప
కాగితపు పడవలు చేద్దామప్ప
ఇసుకలో పిట్ట గూళ్ళే రామప్ప

వానల్లో ఆడేది బాల్యమప్ప
వారించేది ఆడిన పెద్దలప్ప
ఆట పాటలే ఆరోగ్యమప్ప
బాల్యమే భవితకు భాగ్యమప్ప

సముద్ర అలల చిలుకప్ప
నింగికి ఎగిసిన మేఘమప్ప
గాలి మబ్బుల కలిమప్ప
కురిసే చినుకుల వానప్ప

ఎండకు వానకు చెలిమప్ప
గాలికి వాన చెల్లప్ప
వాన కురిస్తే నీళ్లప్ప
ఎండలు కొడితే కరువప్ప

వానకు ఎండకు గొడుగప్ప
ఉరుముల మెరుపుల పిడుగుప్ప
ఎండల్లో వాన విల్లప్ప
నింగికి నేలకు నిచ్చెనప్ప!

- పి.బక్కారెడ్డి
97053 15250

చుక్కలు కలపండి



పిల్లలూ, ఇక్కడ అంకెలు, సంఖ్యల దగ్గర చుక్కలను ఒకదాని తర్వాత ఒకటి కలపండి. ఏ బొమ్మ వచ్చిందో చూడండి.

నేను గీసిన బొమ్మ

టి.వీక్షిత్,
2వ తరగతి,
సత్వాది స్కూల్,
తిరుపతి.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ప్రకృతి ఒడిలో పాఠాలు ...

కొండల్లో, కోనల్లో, వాగుల్లో, వంకల్లో పిల్లలు ఎక్కడ ఉన్నా వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అయితే అది చాలామంది అర్థం చేసుకోలేని పెద్ద విషయం. ఎక్కడో ఎవరో ఒకరే పిల్లల పట్ల తమ వంతు బాధ్యత నెరవేరుస్తుంటారు. చేయగలిగినంత సాయం చేస్తుంటారు. అలాంటివారిలో ఒకరు పశ్చిమ బెంగాల్‌కి చెందిన అంగ్సుమాన్ టాకూర్. పాఠ్య పుస్తకాల్లో చదువు కంటే ప్రకృతితో అనుసంధానించబడిన విద్యకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం టాకూర్‌కి అలవాటు. ఆ ఆసక్తితోనే ఇప్పుడు విద్యనభ్యసించలేని బడిఈడు పిల్లలకు ప్రకృతిలో చదువు చెబుతున్నాడు. ఐదుగురితో మొదలైన ఈ పాఠశాలలో ప్రస్తుతం వందమందికి పైగా పిల్లలు చదువుతున్నారు.

వారంతా గిరిజన బిడ్డలు. స్కూలుకు వెళ్లడమంటే వాళ్లకి మధ్యాహ్నం భోజనం ఉచితంగా పెట్టే అడ్డా మాత్రమే. నాలుగ్గోడల మధ్య బలవంతంగా కూర్చోవడం, భోజనం పెట్టగానే ఇంటికి పరుగెత్తడం ఆ పిల్లలకు రివాజు. అలాంటి పిల్లలకు చదువుపై ఆసక్తి కలిగించి, ఉన్నత విద్య నభ్యసించే ఉత్సాహం కూడా పెంచుతున్నాడు అంగ్సుమాన్.

పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్‌లో వాగ్దావ్రా అటవీ ప్రాంతంలో కొన్ని ఆదివాసీలు కుటుంబాలు ఉన్నాయి. కోవిడ్‌కి ముందు వరకు ఆ ప్రాంతం పిల్లలు స్కూలుకు వెళ్లేవారు. లాక్‌డౌన్‌లో స్కూళ్లు మూతబడి ఆన్‌లైన్ క్లాసులు వచ్చినప్పుడు ఈ పిల్లలకు ఆ సౌకర్యాలు అందలేదు. ఫలితంగా బడిఈడు పిల్లలంతా అమ్మానాన్నతో కట్టెలు కొట్టడానికి, ఆకులు ఏరుకోవడానికి అడవికి వెళ్లడం ప్రారంభించారు. అప్పుడు అక్కడ ఒక బృహత్తర కార్యక్రమంలో భాగంగా అంగ్సుమాన్ విరివిగా చెట్లు నాటుతూ, వాటి సంరక్షణలో తీరిక లేకుండా గడుపుతున్నాడు. ప్రతి రోజూ తల్లిదండ్రులతో పిల్లలు రావడం, ఆకులు, అలములు ఏరుకోవడం గమనించేవాడు. కొన్ని రోజులకు పచ్చగా ఉన్న వైపు పిల్లలు ఎక్కువగా రావడం మొదలుపెట్టారు. రకరకాల రంగుల్లో ఉన్న మొక్కలు పిల్లలను బాగా ఆకర్షిస్తున్నాయని అంగ్సుమాన్ చాలా త్వరగానే గ్రహించాడు. అప్పటివరకు చెట్ల పెంపకాన్ని మాత్రమే విధిగా చేపట్టిన అతను, ఆ రోజు నుండి అక్కడికి వచ్చే పిల్లలకు ఉపాధ్యాయుడిగా మారిపోవాలని నిశ్చయించుకున్నాడు.

ఆ పిల్లలంతా స్కూలు డ్రాపౌట్స్ అని తెలుసుకున్న అంగ్సుమాన్, వాళ్ళు తిరిగి స్కూలుకు వెళ్లే వాతావరణం ప్రకృతిలోనే సృష్టించాలనుకున్నాడు. ముందుగా ఆ పిల్లలకు మధ్యాహ్న భోజనం కల్పించాలని సంకల్పించాడు. తరువాతే స్కూలు నిర్మాణం చేపట్టాలనుకున్నాడు. అలా ముందు ఐదుగురు విద్యార్థులతో స్కూలు మొదలుపెట్టాడు.

తాను భద్రపరుచుకున్న సొమ్ముతో పాటు స్నేహితుల నుండి కొంత సొమ్మును సేకరించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. 'అనిర్వణ గచ్చర్ ఇస్కుల్' పేరుతో 2021 నుండి రకరకాల చెట్ల కింద పిల్లలకు చదువుచెప్పడం ప్రారంభించాడు. 'అనిర్వణ అంటే ఆరిపోనిది అని, గచ్ అంటే చెట్టు అని అర్థం.

బెంగాలీ లిటరేచర్ ప్రొఫెసర్‌గా ఉన్నత కొలువులో ఉన్న అంగ్సుమాన్ ప్రకృతి ప్రేమికుడు. '2019లో ఒకసారి సోషల్‌మీడియాలో ఒక పోస్టు చూశాను. చెట్లను సంరక్షించే పనిలో చేయి చేయి కలుపుదాం అని దాని సారాంశం. అందులో భాగంగా నేను మొక్కలు నాటడం ప్రారంభించాను. కానీ అక్కడ ఈ పిల్లలు నన్ను బాగా కదిలించారు. స్వతహాగా ఉపాధ్యాయుడినైన నాకు చదువు లేకుండా పిల్లలు అడవుల వెంట తిరగడం జీర్ణించుకోలేకపోయాను. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు చదువు విలువ అర్థం చేసుకోలేరు. కాబట్టి ఆ పిల్లల చదువు బాధ్యత నామీద వేసుకున్నాను' అని తన స్కూలు ప్రయాణం గురించి అంగ్సుమాన్ చెబుతున్నారు.

ఇప్పుడు ఆ పిల్లలంతా వేపచెట్లు, మామిడిచెట్ల నీడలో, నీటికుంటల పక్కన ఎంతో శ్రద్ధగా విద్యనభ్యసిస్తున్నారు. మధ్యమధ్యలో పక్షులతో గొంతు కలిపి రాగాలు తీస్తుంటారు. చెట్ల ఆకులు, బెరడ్లు పోగేసి వాటితో రకరకాల బొమ్మలు గీస్తుంటారు. చెరువులోని బంకమట్టితో అందమైన బొమ్మలు చేస్తుంటారు. ప్రకృతితో మమేకమై చదువుతున్న ఆ పిల్లలను చూస్తూ అంగ్సుమాన్ తెగ సంబరపడిపోతున్నారు.

బంగాళాదుంపతో చర్మ సంరక్షణ

బంగాళాదుంప ... ఆహారంగానే కాక, అనేక చర్మ సమస్యలను నివారిస్తుంది. అద్భుతమైన హెర్బల్ బ్యూటీగా పనిచేస్తుంది. కేశ సంరక్షణలోనూ మంచి ఫలితాలనిస్తుంది.

- బంగాళాదుంపను గుండ్రంగా, పలుచగా చక్రాల్లా కోసి, కాసేపు ఫ్రిజ్‌లో పెట్టాలి. తర్వాత వాటిని కళ్లపై పెట్టుకుంటే క్రమంగా నల్లని వలయాలు పోతాయి. కంటిచుట్టూ వాపున్నా తగ్గిపోతుంది. చర్మం సున్నితంగా మారుతుంది.
- ఆలుగడ్డ రసంలో తేనె కలిపి ముఖానికి పట్టించాలి. 20 నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తుంటే ముఖంపై నల్లమచ్చలు క్రమంగా తగ్గిపోతాయి.
- బంగాళా దుంపలను మిక్సీ పట్టి రసం తీయాలి. ఈ రసంలో శనగపిండి, పెరుగు కలిపి ముఖానికి రాయాలి. పావుగంట తర్వాత శుభ్రం చేసుకుంటే మృతకణాలు తొలిగిపోయి, చర్మం మృదువుగా, తేమగా ఉంటుంది.
- బంగాళాదుంపలను పేస్ట్ చేసి, తేనె కలిపి ముఖానికి రాసుకోవాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. వారానికి రెండుసార్లు ఇలా చేస్తే ముఖంపై ముడతలు పోయి చక్కని ఛాయ వస్తుంది.
- బంగాళా దుంప రసంలో టిష్యూ పేపర్ లేదా కాటన్ ముంచి ముఖం మీద మాస్కులా వేసుకోవాలి. అరగంట తర్వాత చన్నీళ్లతో కడిగేస్తే మొటిమలు తొలగిపోతాయి.
- బంగాళా దుంప రసం మంచి టోనర్‌గానూ పనిచేస్తుంది. దీన్ని నేరుగా ముఖానికి రాసి అరగంట తర్వాత కడిగేస్తే చర్మం శుభ్రపడుతుంది.
- ఆలుగడ్డను ఉడికించి తొక్కతీసి పేస్ట్ చేయాలి. అందులో కొద్దిగా పసుపు, నిమ్మరసం కలిపి ముఖానికి రాసుకొని, పావుగంట తర్వాత కడిగేయాలి. ఇలా చేయడం వల్ల మొటిమలు, మచ్చలు తగ్గుతాయి.
- ఆలుగడ్డ రసంలో కొంచెం కలబంద రసాన్ని కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడు నుంచి జుట్టు చివర్ల వరకూ పట్టించాలి. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది.
- బంగాళా దుంపలను ఉడికించిన నీటిని పారబోయకుండా జుట్టుకు పట్టించి, అరగంట తర్వాత తలస్నానం చేస్తే వెంట్రుకలు పట్టులా మెరుస్తాయి.

'విశ్వంభర'ఫస్ట్‌లుక్ విడుదల

చిరంజీవి హీరోగా వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర'. చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని మేకర్స్ తాజా పోస్టర్‌ను విడుదల చేశారు. త్రిశూలంతో చిరంజీవి కనిపించారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విశ్వంభర నుంచి టీజర్ వస్తుందని అభిమానులు ఆశించారు. కానీ పోస్టర్ ద్వారా లుక్‌ను రివీల్‌చేశారు. 'చీకటి, చెడు ఈ ప్రపంచాన్ని ఆక్రమించిన సమయంలో ఒక అద్భుతమైన తార పోరాడేందుకు ప్రకాశిస్తుంది' అని పోస్టర్ ద్వారా చిత్ర యూనిట్ తెలిపింది. త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ ఇతర లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణ తాజాగా పూర్తయ్యిందని సమాచారం. 'చిరంజీవి చరిష్మాటిక్ ప్రెజెన్స్‌తో 'విశ్వంభర' మునుపెన్నడూ లేని ఎక్స్‌పీరియన్స్‌ను ప్రేక్షకులకు అందించటానికి సిద్ధమవుతోంది. క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ విజువల్ వండర్‌గా ఉండబోతోంది' అని చిత్రయూనిట్ పేర్కొంది. యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ చిత్రం జనవరి 10న విడుదల కానుంది.

సెప్టెంబరు 2న 'ఓజీ' ట్రైలర్

పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఓజీ' సినిమా ట్రైలర్‌ను పవన్ కల్యాణ్ జన్మదినమైన సెప్టెంబర్ 2న విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత డీవీవీ దానయ్య ప్రకటించారు. ఇప్పటికే 60 శాతం చిత్రీకరణ పూర్తయిన ఈ చిత్ర తరువాత షెడ్యూల్‌ని వచ్చే నెలలో పున్ణప్రారంభిస్తారని, పవన్‌కల్యాణ్, ప్రియాంక మోహన్‌పై కీలక సన్నివేశాలను చిత్రీకరించబోతున్నారని సమాచారం. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, అర్జున్‌దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్‌రాజ్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు.

కెరీర్ ప్రారంభంలో నన్నూ ఇబ్బంది పెట్టారు

మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ నివేదికపై నటి మంచు లక్ష్మి స్పందించారు. 'ఈ సమాజంలో మహిళలకు సరైన చోటులేదు. ఇప్పటికైనా మార్పు రావాలని కోరుకుంటున్నా. హేమ కమిటీ రిపోర్ట్ గురించి నాకు పూర్తిగా తెలియదు. సమాజంలో మహిళలకు సమానత్వం ఉండాలి. అన్యాయం జరిగిన వెంటనే బయటకు వచ్చి మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇండస్ట్రీలో లైంగిక వేధింపులు పెరుగుతుండటం బాధాకరం. నువ్వు ఎవరితోనూ చెప్పలేవని, అంత ధైర్యం నీకు లేదని భావించిన కొంతమంది వ్యక్తులు నిన్ను ఇబ్బందులకు గురిచేయటానికి ప్రయత్నిస్తారు. అలాంటి వారికి నో చెప్పటం నేర్చుకోవాలి. కెరీర్ మొదలు పెట్టిన సమయంలో నన్నూ కొందరు ఇబ్బందిపెట్టారు. వారితో నేను చాలా దురుసుగా ప్రవర్తించేదాన్ని. ఆ విధంగా నా ఉద్యోగాన్ని పోగొట్టుకున్నా' అని మంచు లక్ష్మి వెల్లడించారు.

ఉత్తమ ఆటగాళ్లుగా రోహిత్, కోహ్లి

- ద్రావిడ్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు
- 2023 సియేట్ క్రికెట్ అవార్డుల ప్రదానోత్సవం

ముంబయి: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, మహ్మద్ షమీలకు అవార్డులు వరించాయి. 26వ సియేట్ క్రికెట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ముంబయిలో బుధవారం అట్టహాసంగా జరిగింది. 2023 ఏడాదికి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వరించగా.. కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు, విరాట్ కోహ్లికి ఉత్తమ వన్డే బ్యాటర్ ఆఫ్ ది ఇయర్, పేసర్ మహ్మద్ షమీకి 2023 ఏడాదికి ఉత్తమ వన్డే బౌలర్‌గా అవార్డులు దక్కాయి. 2023లో రోహిత్ శర్మ 1,800 అంతర్జాతీయ పరుగులు కొట్టాడు. అందులో వన్డేల్లో 52.59 సగటుతో 1,255పరుగులు చేయగా.. ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో 597 పరుగులు కొట్టిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రోహిత్ శర్మ మాట్లాడుతూ.. భారతజట్టు టి20 ప్రపంచకప్ గెలుచుకోవడంలో ఆ ముగ్గురి పాత్ర కీలకమని పేర్కొన్నాడు. కోచ్ రాహుల్ ద్రవిడ్, సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్‌తోపాటు బోర్డు కార్యదర్శి జై షా ముగ్గురు మూడు పిల్లర్ల వల్లే సాధ్యమైందని పేర్కొన్నాడు. ఈ ముగ్గురి వల్లనే ఐసిసి ట్రోఫీ కల సాకారమైందన్నాడు. టోర్నమెంట్ మొత్తం ఫలితాల గురించి పెద్దగా ఆలోచించలేదని, ఎవరి పాత్ర వారు సమర్థవంతంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించుకున్నామన్నారు. ఇందుకు జై షా, ద్రవిడ్, అగార్కర్ నుంచి తనకు పూర్తి సహకారం లభించిందన్నాడు. దీనికి తోడు ప్లేయర్లందరూ సమిష్టిగా రాణించడం కలిసివచ్చింది. దీంతో దశాబ్ద కాలంగా అందని ద్రాక్షలా ఉన్న ఐసిసి ట్రోఫీని చేజిక్కించుకోవడం జరిగిందని గుర్తుచేసుకున్నాడు. అలాగే ప్రపంచకప్ గెలిచిన తర్వాత ప్రతీ సందర్భాన్ని ఆస్వాదించాలనుకున్నాం. అందుకు తగ్గట్లు దేశం మొత్తం సంబరాల్లో భాగం కావడం జీవితంలో మరిచిపోలేనిది. అది మాటల్లో వర్ణించ లేమన్నాడు. రానున్న రోజుల్లో కీలకమైన సిరీస్‌ల్లో ఆడాల్సి ఉంది' అని అన్నాడు.

వన్డే బ్యాటర్ ఆఫ్ ది ఇయర్‌గా విరాట్..

'వన్డే బ్యాటర్ ఆఫ్ ది ఇయర్' టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లికి లభించింది. 2023లో విరాట్ కోహ్లి అద్భుత ఫామ్‌తో బ్యాట్‌నుంచి పరుగుల వరద పారింది. ఈ క్రమంలో ఆ ఏడాది ఆరు సెంచరీలతో సహా 1,377పరుగులు చేసాడు. 2023 ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో కోహ్లి ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా 11 మ్యాచుల్లో 95.62సగటుతో 765పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో అత్యధిక సెంచరీలు కొట్టిన సచిన్ టెండూల్కర్(6సెంచరీ) రికార్డును సమం చేశాడు.

ద్రావిడ్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు..

టీమిండియా మాజీ కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు ప్రతిష్టాత్మక లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. అమెరికా- వెస్టిండీస్ వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్‌లో భారతజట్టు ట్రోఫీని కైవసం చేసుకోవడంలో ద్రావిడ్ కీలకపాత్ర పోషించాడు. కోచ్‌గా భారత క్రికెట్‌జట్టుకు గణనీయమైన సేవలు చేసినందుకు ద్రావిడ్‌కు ప్రశంసలు దక్కాయి.

ఉత్తమ బౌలర్‌గా షమీ...

టీమిండియా పేసర్ మహ్మద్ షమీకి 2023 ఏడాదికి అత్యుత్తమ వన్డే బౌలర్‌గా అవార్డు అందుకున్నాడు. 2023 ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో మహ్మద్ షమీ అద్భుత ప్రదర్శనతో అదరగొట్టాడు. ఆ టోర్నమెంట్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరడంలో షమీ కీలకపాత్ర పోషించాడు. కేవలం 7మ్యాచుల్లో 24వికెట్లు పడగొట్టాడు. దీంతో ఆ టోర్నమెంట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా షమీ నిలిచాడు.

అవార్డులు అందుకున్న ఇతర క్రికెటర్లు..

టెస్ట్ బ్యాటర్ ఆఫ్ ది ఇయర్	: యశస్వి జైస్వాల్
టెస్ట్ బౌలర్ ఆఫ్ ది ఇయర్	: రవిచంద్రన్ అశ్విన్
టి20 బ్యాటర్ ఆఫ్ ది ఇయర్	: ఫిల్ సాల్ట్
స్టార్ స్పోర్ట్స్ టి20 లీడర్ షిప్	:శ్రేయస్ అయ్యర్(కెకెఆర్)
స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ ఎక్సలెన్స్	: జై షా
అత్యధిక టి20లకు మహిళా కెప్టెన్	: హర్మన్ ప్రీత్ కౌర్
భారత ఉత్తమ మహిళా బౌలర్ ఆఫ్ ది ఇయర్	: దీప్తి శర్మ
వేగంగా డబుల్ సెంచరీ కొట్టిన మహిళా క్రికెటర్	: షెఫాలీ వర్మ

నేడు 'మారుతినగర్ సుబ్రహ్మణ్యం' విడుదల

రావు రమేష్ లీడ్‌రోల్‌లో నటిస్తున్న చిత్రం 'మారుతినగర్ సుబ్రహ్మణ్యం'. దర్శకుడు సుకుమార్ సతీమణి తబిత సమర్పణలో లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థల ద్వారా బుజ్జిరాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ నటిస్తున్నారు. అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి మరో జంటగా, హర్షవర్ధన్ కీలక పాత్రలో నటించారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా హీరో అల్లు అర్జున్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్, పిబిఆర్ సినిమాస్ ప్రసాద్, లోకమాత్రే సినిమాటిక్స్ మోహన్ కార్యతోపాటుగా పలువురు సినీ ప్రముఖులు, చిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు. శుక్రవారం ఈ సినిమా విడుదల కానుంది.

'ఎంత పనిచేశావ్ చంటి' పోస్టర్ ఆవిష్కరణ

పిజెకె మూవీ క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నం.1గా తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'ఎంత పనిచేశావ్ చంటి'. ఉదయ్‌కుమార్ దర్శకత్వంలో లడ్డే బ్రదర్స్ ఈ చిత్రాన్ని నిర్మించారు. జబర్దస్త్ అప్పారావు, భాస్కరాచారి, అమ్మరాజా, నవ్వుల దామోదర్, ఎంటి రాజు తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తిచేసుకుని త్వరలోనే విడుదలకు సిద్ధం కానుంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని నిర్మాతల మండల హాలులో జరిగింది. దర్శకుడు త్రినాథరావు నక్కిన ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీనివాస్ ఉలిశెట్టి, హీరోయిన్లు దియారాజ్, నీహారిక శాంతిప్రియ, నిర్మాతలు లడ్డే బ్రదర్స్, డిఒపి సంతోష్, నటుడు త్రినాథరావు, కోడైరెక్టర్ బత్తిన సూర్యనారాయణ పాల్గొన్నారు. స్టిల్స్ రామకృష్ణ, లోకేష్, రామకృష్ణ, మేకప్ చీఫ్ ఎండి మల్లిక, పాటలు తుంబలి శివాజీ, సంగీతం పవన్, సిద్ధార్థ్, కొరియోగ్రాఫర్ మురళీకృష్ణ- నీహారిక, ఎడిటర్ బి.శ్యామ్‌కుమార్, సినిమాటోగ్రాఫర్ సంతోష్ డి.జెడ్ తదితరులు వ్యవహరిస్తున్నారు.

2025లో ఇంగ్లండ్‌కు టీమిండియా పర్యటన

ఇరుజట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్..

ముంబయి: భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య 2025లో ఐదు టెస్టుల సిరీస్ షెడ్యూల్‌ను బిసిసిఐ, ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డులు గురువారం అధికారికంగా ఈ ప్రకటనను వెల్లడించాయి. ఈ పర్యటన వచ్చే ఏడాది జూన్‌లో ఉండనున్నట్లు తెలిపాయి. 2021లో చివరిసారిగా జరిగిన ఐదు టెస్టుల సిరీస్ 2-2తో డ్రా అయ్యింది. ఆ సమయంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) నాలుగో సైకిల్ ప్రారంభమవుతుంది. అదే సందర్భంలో భారత మహిళల జట్టు కూడా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. మూడు వన్డేలు, ఐదు టి20లను ఆడనుంది.

షెడ్యూల్...

తొలి టెస్ట్	: జూన్ 20-24(లీడ్స్)
రెండో టెస్ట్	: జులై 2-6(బర్మింగ్‌హామ్)
మూడో టెస్ట్	: జులై 10-14(లండన్)
నాలుగో టెస్ట్	: జులై 23-27(మాంచెస్టర్)
ఐదో టెస్ట్	: జులై 31-ఆగస్ట్ 4(లండన్)

షకీల్, రిజ్వాన్ శతకాలు

పాకిస్తాన్ 448/6డిక్లేర్డ్

రావల్పిండి: బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో పాకిస్తాన్ జట్టు పట్టు బిగించింది. మిడిలార్డర్ బ్యాటర్లు షౌద్ షకీల్(141), వికెట్ కీపర్ రిజ్వాన్(171నాటౌట్) భారీ సెంచరీలతో చెలరేగారు. దీంతో రెండోరోజు పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 113 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 448పరుగులు చేసి డిక్లేర్డ్ చేసింది.

తొలిరోజు 16పరుగులకే 3వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ పాకిస్తాన్‌ను ఆయుబ్, షకీల్ కలిసి ఆదుకున్న సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ బౌలర్లు షోరిఫుల్ ఇస్లామ్, హసన్ మహ్మద్‌కు రెండేసి, మిరాజ్, షకీబ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్లేమీ నష్టపోకుండా 27పరుగులు చేసింది. షాద్మాన్ ఇస్లామ్(12), జాకిర్ హసన్(11) క్రీజ్‌లో ఉన్నారు.

శ్రీలంక 236ఆలౌట్

ఇంగ్లండ్‌తో తొలిటెస్ట్

మాంచెస్టర్: ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన శ్రీలంక జట్టు తొలిటెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 236పరుగులకే ఆలౌటైంది. రత్నాయకే(72), ధనుంజయ(74) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లు వోక్స్, బషీర్ మూడేసి వికెట్లతో, అట్కిన్సన్ రెండు వికెట్లు పడగొట్టారు. ఓవర్‌నైట్ స్కోర్ 8వికెట్ల నష్టానికి 178పరుగులతో గురువారం తొలిరోజు ఆటను కొనసాగించిన శ్రీలంక మరో 58 పరుగులు జతచేసి చివరి రెండు వికెట్లు కోల్పోయింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టు 47ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 208పరుగులు చేసింది. రూట్(42)కి తోడు బ్రూక్(56) అర్ధసెంచరీతో మెరిసాడు. ఆ సమయానికి వికెట్ కీపర్ స్మిత్(46), వోక్స్(7) క్రీజ్‌లో ఉన్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68